ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం 12.04.2025 | సంపుటి : 11 సంచిక : 263 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ
Simultaneously Published from Hyderabad & Karimnagar
ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

## ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో
# విస్తరించాలి
### ఇందుకు అనుగుణంగా డీపీఆర్ సిద్ధం చేయాలి



**భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా ఆర్ఆర్ఆర్ సమీపంలో డ్రైపోర్ట్ నిర్మాణానికి రూపకల్పన**
**హైదరాబాద్ - మంచిర్యాల కొత్త జాతీయ రహదారికి సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలి**
**ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు రేడియల్‌రోడ్లు, ఆర్ఆర్ఆర్ నుంచి రాష్ట్ర సరిహద్దుల వరకు రోడ్ల విస్తరణపైనా ప్రత్యేక దృష్టి .. ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం**

హైదరాబాద్(జనంసాక్షి): రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇప్పటికే దీనిపై గతంలో ఇచ్చిన సూచనల ఆధారంగా త్వరగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అలాగే ఆర్ఆర్ఆర్ సమీపంలోనే భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా డ్రైపోర్ట్ నిర్మాణానికి రూపకల్పన చేయాలని సూచించారు. ఆర్ఆర్ఆర్, జాతీయ రహదారులపై సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రత్యేకించి రీజనల్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారులపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఇటీవల రాష్ట్ర పునర్విభజన అంశాలపై ఢిల్లీలో జరిగిన తెలంగాణ, ఏపీ అధికారుల సమావేశంలో హైదరాబాద్ - విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి అవసరమైన డీపీఆర్ తయారీకి సూత్రప్రాయ ఆమోదం తెలపాలని కేంద్ర హోం శాఖ

మిగతా 2లో..

---

ఐమాక్స్ సమీపంలో పూలే విగ్రహం
## ఏర్పాటుపై ఆలోచన
### స్థలాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం ఉన్న సచివాయ సమీపంలో పూలే విగ్రహం ఏర్పాటుపై ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ మేరకు నెక్లెస్ రోడ్ ఐమాక్స్ సమీపంలో జ్యోతిరావు పూలే

మిగతా 2లో..



---

## మూసీ రివర్ ఫ్రంట్ పనుల్లో వేగం పెంచండి

- బాపూఘాట్‌లో గాంధీ సరోవర్ నిర్మాణం
- మీరాలం ట్యాంక్‌పై బ్రిడ్జి నిర్మాణ పనులు
- అధికారులతో సమీక్షించిన ముఖ్యమంత్రి రేవంత్

హైదరాబాద్(జనంసాక్షి): మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాపూఘాట్లో నిర్మించ తలపెట్టిన గాంధీ సరోవర్‌తో పాటు మిర్ అలం ట్యాంక్ పై నిర్మించనున్న బ్రిడ్జి నమూనాలను సీఎం పరిశీలించారు. మిర్ అలం ట్యాంక్‌పై బ్రిడ్జి నిర్మాణ పనులకు

మిగతా 2లో..

---

## బనకచర్లపై ఏపీ ముందుకెళ్లకుండా
# కట్టడి చేయండి

జీఆర్ఎంబీకి తెలంగాణ నీటిపారుదల ఈఎన్సీ లేఖ

హైదరాబాద్(జనంసాక్షి): గోదావరి–బనకచర్లపై ఏపీ ముందుకెళ్లకుండా చూడాలని గోదావరి నదీ యాజమాన్య బోర్డుకు తెలంగాణ నీటిపారుదలశాఖ ఈఎన్సీ కార్యాలయం లేఖ రాసింది. పోలవరం ప్రాజెక్టు, తాడిపూడి ఎత్తిపోతలపై ఎలాంటి టెండర్లు చేపట్టకుండా చూడాలని కోరింది. "ఈ నెల 7న జరిగిన సమావేశంలోనూ ఇదే అంశాన్ని ప్రస్తావించాం. గోదావరి–బనకచర్ల ప్రతిపాదన ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని జీఆర్ఎంబీ ఛైర్మన్, ఏపీ సభ్యులు సమాధానం ఇచ్చారు. కానీ, మరుసటి రోజే ఏపీ జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. ఆలస్యం చేయకుండా తక్షణమే ఏపీని నిలువరించాలి"అని లేఖలో నీటిపారుదలశాఖ పేర్కొంది.

---

## విద్యాహక్కు చట్టం అమలు పురోగతిపై
# అఫిడవిట్ దాఖలు చేయండి



### ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం
### విచారణ ఈ నెల 21కి వాయిదా

హైదరాబాద్(జనంసాక్షి): విద్యాహక్కు చట్టం అమలుపై దాఖలైన పిల్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. రాష్ట్రంలోని ప్రైవేటు- పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం అమలు చేయాలని సామాజిక కార్యకర్త తాండవ యోగేశ్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆర్‌టీఈ వచ్చి 16 ఏళ్లు గడుస్తున్నా విద్యార్థులకు అందుబాటులోకి రాలేదని తెలిపారు. దేశంలోని చాలా రాష్ట్రాల్లో ఇప్పటికే విద్యాహక్కు చట్టం అమలులో ఉందని గుర్తుచేశారు. దీని ప్రకారం పేద విద్యార్థులకు ప్రైవేటు- పాఠశాలల్లో 25 శాతం సీట్లు ఉచితంగా ఇవ్వాలని పిటిషనర్ కోరారు. మరోవైపు గతేడాది అక్టోబర్‌లో విద్యాహక్కు చట్టంపై హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం నివేదిక ఇచ్చింది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి దీన్ని అమల్లోకి తెస్తామని

మిగతా 2లో..

---

## పద్మ అవార్డుల ఎంపిక ప్రక్రియ

- ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం
- జూలై 31 వరకు సమర్పించాలి
- కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ ప్రకటన

2లో

గంధమల్ల రిజర్వాయర్
## సామర్థ్యం తగ్గింపు

4.28 నుంచి 1.41 టీఎంసీలకు తగ్గిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

2లో

అత్యాచార నిందితుడికి
## 25 ఏళ్ల జైలు

సంచలన తీర్పు వెలువరించిన నాంపల్లి ఫోక్సో కోర్టు

---

## హెచ్‌సీయూ భూములపై భాజపా ఎంపీతో కలిసి సీఎం కుట్ర

**కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు**
**ఆర్థిక నేరానికి తెరలేపిన రేవంత్ ప్రభుత్వం**
**400 ఎకరాలు పక్కాగా అటవీ భూములే**
**దానిపై రుణాలు ఎలా తెచ్చారో చెప్పాలి**
**దీనిపై సిబిఐ విచారణ జరగాల్సిందే**
**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం, విధ్వంసం, దృష్టి మళ్లించడం అనే 3డీ మంత్రంతో పాలన చేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం ఆర్థిక నేరానికి తెరలేపిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు జరుగుతున్నాయని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో జరిగిన పర్యావరణ విధ్వంసాన్ని చూసి దేశం మొత్తం విస్తుపోయిందన్నారు. ఆ 400 ఎకరాలు అటవీ భూమేనని, సుప్రీంకోర్టు తీర్పుల ఆధారంగా ఆ విషయాన్ని చెబుతున్నానని స్పష్టం చేశారు. హెచ్‌సీయూ భూముల వెనుక 10 వేల కోట్ల ఆర్థిక

మిగతా 2లో..

---

ప్రజా సంక్షేమానికి ఇందిరమ్మ ప్రభుత్వం
# అంకితం

**ప్రగతి భవన్‌ను జ్యోతి రావు పూలే భవనంగా మార్చాం**
**అంబేడ్కర్ జయంతి రోజున భూభారతి ప్రజలకు అంకితం**
**రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**



రాజన్నసిరిసిల్ల(జనంసాక్షి): ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితమై పనిచేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి మాట్లాడుతూ ప్రగతి భవన్‌ను జ్యోతి రావు పూలే భవనంగా మార్చిన ఘనత కూడా ఈ ప్రభుత్వానిదేనని అన్నారు. ఇది ప్రజలకు గౌరవం ఇచ్చే ముఖ్యమైన చిహ్నంగా నిలుస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధరణిలో చోటుచేసుకున్న అవకతవకలన్నీ సరి చేయడం కోసం కొత్త భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని తెలిపారు. ఈ చట్టాన్ని తీసుకురావడమే కాకుండా, మూడు నెలలు కూడా పూర్తవకముందే దానికి సంబంధించిన విధానాలు రూపొందించడంలో ప్రభుత్వం చూపిన వేగాన్ని మంత్రి వివరించారు. అంబేద్కర్ జయంతి రోజున శిల్పారామంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా భూభారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేయనున్నట్లు వెల్లడించారు. పేదవారు సంపాదించిన భూమిపై సంపూర్ణ హక్కులు కల్పించేలా ఈ చట్టాన్ని రూపొందించామని, ఇది చరిత్రలో నిలిచిపోతుందని ఆయన చెప్పారు. గత పదేళ్లలో అనేక భూసంబంధిత ఇబ్బందులు

మిగతా 2లో..

---

సాక్షి ఎడిటర్‌పై అక్రమ కేసులు
# ఆక్షేపణీయం

### పత్రికా స్వేచ్ఛను కాపాడేందుకు తగు చర్యలు చేపట్టాలి
### ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ కు విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 11 (జనంసాక్షి) : సాక్షి ఎడిటర్, ఇతర సిబ్బందిపై పల్నాడు మండలం నాగార్జునసాగర్ పోలీసులు అక్రమ కేసులు బనాయించడాన్ని ఆ పత్రికా యాజమాన్యం తీవ్రంగా ఖండించింది. ఇది పత్రికా స్వాతంత్ర్యాన్ని హరించడమేనని, తప్పుడు కేసులు నమోదు చేసి పాత్రికేయులను భయాందోళనలకు గురిచేయడం నాలుగో స్తంభమైన మీడియాకు తీవ్ర భంగమని పేర్కొంది. ఈ మేరకు పోలీసులపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ కు విజ్ఞప్తి చేసింది. ఏప్రిల్ 5న సాక్షి పత్రిక ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిషన్లలో ఓ హత్యకు సంబంధించి రెండు భిన్నమైన వార్తలు ప్రచురితమయ్యాయని టిడిపి నేత ఫిర్యాదు చేశాడు. దీంతో 'సాక్షి' ఎడిటర్ ఆర్. ధనంజయ రెడ్డి, ఆరుగురు ఇతరులపై ఏప్రిల్ 9న కేసులు నమోదయ్యాయి. బీఎన్ఎస్ 196(1), 352, 353(2), 61(1) ఆర్/డబ్ల్యూ 3(5) వంటి సెక్షన్లు చేర్చారు. ఈ నేపథ్యంలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు

మిగతా 2లో..

---



## 2036లో భారత్‌లో ఒలింపిక్స్

**అనుమతి కోసం ప్రయత్నిస్తున్నాం**
**అభివృద్ధి,వారసత్వం లక్ష్యంగా పయనం**
**విపక్షాలది కుటుంబ రాజకీయం**
**వారణాసిలో పర్యటనలో మోదీ**

వారణాసి(జనంసాక్షి): భారత్ అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో ముందుకువెళ్తోందని ప్రధాని మోదీ అన్నారు. 2036లో నిర్వహించనున్న ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వాలని అనుకుంటుందని.. అందుకు అనుమతి

మిగతా 2లో..

---



## తెలంగాణను దోచుకున్న కేసీఆర్

**బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వం వేల ఎకరాలను తన వారికి కట్టబెట్టింది**
**ఫార్ములా రేస్ కేసులో కేటీఆర్ అరెస్టు తప్పదు**
**ఆయన కుటుంబ దోపిడీపై సిబిఐ విచారణ జరపాలి : పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

హైదరాబాద్(జనంసాక్షి): ఫార్ములా ఈ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏదో ఒక రోజు అరెస్ట్ కాక తప్పదని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ దోపిడీని భరించ లేకనే

మిగతా 2లో..

---



## ట్రంప్ సుంకాల పెంపుపై
# బేఖాతరు

### అమెరికాపై ప్రతీకార టారీఫ్‌లు
### 125 శాతానికి పెంచిన చైనా..

బీజింగ్(జనంసాక్షి): అమెరికా, చైనాల మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులను డ్రాగన్ ఏమాత్రం ఖాతరు చేయడం లేదు.చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లను యూఎస్ 145 శాతానికి పెంచితే.. డ్రాగన్ నుంచి అదే రియాక్షన్ వచ్చింది. అమెరికా ఉత్పత్తులపై సుంకాలను చైనా 125 శాతానికి పెంచింది. చైనాపై విధించిన సుంకాలను మొత్తంగా లెక్కిస్తే 145 శాతంగా ఉంటాయని గురువారం శ్వేతసౌధం కార్యనిర్వాహక ఉత్తర్వు వెల్లడించింది. ఈ నేపథ్యంలో తాము విధించిన 84 శాతం సుంకాలను 125 శాతానికి పెంచుతూ తాజాగా చైనా ప్రకటించింది. శనివారం నుంచి ఇవి అమల్లోకి వస్తాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీనిని ఒక నంబర్ గేమ్‌గా అభివర్ణించిన మంత్రిత్వ శాఖ.. ఆర్థికంగా ఎలాంటి ప్రభావం ఉండదని వ్యాఖ్యానించింది. ఈ తతంగమంతా ఆచరణాత్మక ప్రాముఖ్యత లేనిదని, దీర్ఘకాలంలో రెండు దేశాలపైనా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని చెప్పింది. చైనా వస్తువులపై విధించిన పరస్పర సుంకాలను తొలగించే దిశగా అమెరికా నిర్ణయం తీసుకోవాలని కోరింది. ఇకనుంచి యూఎస్ వేసే టారిఫ్‌లను తాము పట్టించుకోబోమని స్పష్టం చేసింది. వాషింగ్టన్ సుంకాలపై బీజింగ్ ప్రపంచ వాణిజ్య సంస్థలో దావా వేయనున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. అమెరికా విధించిన సుంకాలపై చైనా ప్రజల్లో ఆందోళనలు నెలకొన్నాయి. అమెరికాకు తమ ఉత్పత్తులను ఎగుమతి

మిగతా 2లో..

## ఇది ఏకపక్ష బెదిరింపు

**ట్రంప్ పన్నులపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కౌంటర్**

బీజింగ్(జనంసాక్షి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 145 శాతం సుంకాలను ఏకపక్ష బెదిరింపు అని చైనా అధ్యక్షుడు

మిగతా 2లో..

---

## హతవిధీ..!

**ట్రంప్ సుంకాల ఎఫెక్ట్‌తో పొరుగు దేశాలతో మిత్రత్వం కోసం చైనా వెంపర్లాట..!**

బీజింగ్(జనంసాక్షి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏకంగా 145 శాతం సుంకాలు విధించడంతో.. చైనా ఉక్కిరిబిక్కిరి అవుతోంది. దీంతో పొరుగు దేశాలతో జట్టు కట్టేందుకు సిద్ధమవుతోంది.ఈ క్రమంలోనే ఆ దేశాధినేత జిన్‌పింగ్ ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించుకునేందుకు పర్యటనలు జరపాలని నిర్ణయించుకున్నారు. ఏప్రిల్ 14 నుంచి 18 వరకు వియత్నాం, మలేసియా, కంబోడియా దేశాల్లో పర్యటించాలని నిర్ణయించినట్లు చైనా విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ మూడు దేశాలకు

మిగతా 2లో..

---

## ఈడీకి ప్రాథమిక హక్కులుంటే.. ప్రజలకు ఉండవా?



### వారి హక్కుల గురించి కూడా ఆలోచించాలి: సుప్రీం

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ప్రాథమిక హక్కులుంటే.. ప్రజల ప్రాథమిక హక్కుల గురించి కూడా ఆలోచించాలని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. నాగరిక్ అపుర్తి నిగమ్ (ఎన్ఏఎన్) స్కామ్ దర్యాప్తును ఛత్తీస్‌గఢ్ నుంచి ఢిల్లీకి బదిలీ చేయాలని ఈడీ దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసం

మిగతా 2లో..

---

## 'పొత్తు' పొడిచింది



**తమిళనాట అన్నాడీఎంకే - భాజపా మళ్లీ దోస్తీ..**
**రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కలిసిపోటీ చేస్తాం**
**కేంద్రహోంమంత్రి అమిత్ షా ప్రకటన**

చెన్నై(జనంసాక్షి): తమిళనాడులో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. అన్నాడీఎంకే, భాజపా మధ్య మరోసారి పొత్తు కుదిరింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది జరగనున్న నేపథ్యంలో ఈ రెండు పార్టీల పొత్తుపై అమిత్ షా ప్రకటన చేశారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకేతో కలిసి పోటీ చేస్తామని వెల్లడించారు. తమిళనాడు పర్యటనలో ఉన్న అమిత్ షా.. అన్నాడీఎంకే

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
12.04.2025

## సాక్షి ఎడిటర్‌పై అక్రమ కేసులు ఆక్షేపణీయం

చేసిన సాక్షి యాజమాన్యం.. పోలీసుల చర్యను తీవ్రంగా ఆక్షేపించింది. ఏపీ సర్కారు, పోలీసులు ఉద్దేశపూర్వకంగా, మీడియా ప్రతినిధులను బెదిరించేందుకు ఈ చర్యకు ఒడిగట్టారని ఆరోపించింది. ఈ ఘటనపై ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్పందించి, పత్రిక స్వాతంత్రాన్ని కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని సాక్షి బృందం కోరుతోంది.

## గంధమల్ల రిజర్వాయర్ సామర్థ్యం తగ్గింపు

**హైదరాబాద్(జనంసాక్షి)**గంధమల్ల రిజర్వాయర్ సామర్థం తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటి వరకు 4.28 టీ-ఎంసీల సామర్థం ఉన్న గంధమల్ల రిజర్వాయర్ నీటి సామర్థ్యాన్ని 1.41 టీ-ఎంసీలకు తగ్గిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లాకు నీరు అందించే లక్ష్యంతో గంధమల్ల రిజర్వాయర్ ను గత ప్రభుత్వం ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం గంధమల్ల రిజర్వాయర్ సామర్థం 1.41 టీ-ఎంసీలుగా నిర్ధారిస్తూ దాని నిర్మాణ పనులకు రూ. 575.55 కోట్ల అనుమతులను ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే భూసేకరణ విషయంలో రైతుల నుంచి వ్యతిరేకత రావడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## 'పొత్తు' పొడిచింది

చీఫ్, మాజీ సీఎం పళనిస్వామి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైతో కలిసి చెన్నైలో మీడియా సమావేశంలో మాట్లాడారు. పళనిస్వామి సారథ్యంలోనే ఎన్నికలకు వెళ్తామని ప్రకటించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు జట్టుకట్టిన విషయం తెలిసిందే. ఆ ఎన్నికల్లో భాజపా నాలుగు స్థానాలు గెలుచుకుంది. అయితే, 2023 సెప్టెంబర్‌లో భాజపా సారథ్యంలోని ఎన్డీయే నుంచి అన్నాడీఎంకే వైదొలగింది. అప్పటి రాజకీయ పరిణామాల నేపథ్యంలో పలు అంశాలపై ఇరు పార్టీల నేతల మధ్య విభేదాలు తారాస్థాయికి కొనసాగడంతో ఎన్డీయే, భాజపాతో సంబంధాలను అన్నాడీఎంకే తెంచుకుంది. తాజాగా వచ్చే ఎన్నికల్లో ఇరు పార్టీలూ కలిసిపోటీ చేసేందుకు సిద్ధమయ్యాయి. అవసరమైతే.. కనీస ఉమ్మడి కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తామని అమిత్ షా తెలిపారు. 1998లో నాటి సీఎం జయలలిత నేతృత్వంలో భాజపా, అన్నాడీఎంకే కూటమిగా ఏర్పాటైనప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో భారీ విజయం సాధించామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ పొత్తు కోసం అన్నాడీఎంకే ఎలాంటి షరతులు, డిమాండ్లు పెట్టలేదని అమిత్ షా తెలిపారు. ఆ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో తమ పార్టీ జోక్యం చేసుకోబోదన్నారు. ఈ పొత్తు ఎన్‌డీఏకు, అన్నాడీఎంకేకు మేలు చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సీట్ల కేటాయింపు, తదితర అంశాలను తర్వాత నిర్ణయిస్తామన్నారు. తమిళనాడులో డీఎంకే అసలైన సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే సనాతన ధర్మం, త్రిభాషా విధానం వంటి అంశాలను తెరపైకి తీసుకొస్తోందని అమిత్ షా విమర్శించారు.

## తెలంగాణను దోచుకున్న కేసీఆర్

కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు గెలిపించారన్నారు. గత పదేండ్లలో జరిగిన భూ దోపిడీపై విచారణ జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తానని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబంపై సీబీఐతో విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ అంశానికి కేటీఆర్ అరెస్టుకు లింక్ పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ మాట్లాడే మాటలకు చిన్న పిల్లలు సైతం నవ్వుకుంటున్నారన్నారు. పదేండ్లలో భూ దోపిడి చర్చకు సిద్ధమా?.. దమ్ము ధైర్యముంటే చర్చకు రండంటూ కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా సవాల్ విసిరారు. కరప్షన్‌కి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ కుటుంబమని ఆయన అభివర్ణించారు. లిక్కర్ స్కాం చేసింది కూడా కేసీఆర్ కుటుంబమేనని ఆయన గుర్తు చేశారు. అడ్డమైన వాళ్లు వచ్చి మాట్లాడుతున్నారని.. ఈ మాటలను నమ్మకండంటూ తెలంగాణ ప్రజలకు పీసీసీ చీఫ్ సూచించారు. కేటీఆర్ ఇంతగా దిగజారుతాడా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. చాలా తక్కువ సమయంలో అత్యంత ఎక్కువ ధనం దోపిడి చేసింది కేసీఆర్ కుటుంబమేనని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. బిల్లీ రావుతో కేటీఆర్ ఒప్పందం చేసుకున్నాడని పేర్కొన్నారు. కేటీఆర్ గుంటూరులో ఏం చదువు నేర్చుకున్నాడో అర్థం కావడం లేదన్నారు. సగం సగం తెలుసుకొని రాజకీయ లబ్ది కోసం కేటీఆర్ మాట్లాడుతారంటూ ఎద్దేవా చేశారు. బీసీ కుల గణన వల్ల బీఆర్ఎస్ పార్టీలో వణుకు పుట్టిందన్నారు. బీఆర్ఎస్ పదేండ్లలో ఎన్నివేల ఎకరాలను కొల్లగొట్టారో తెలియదా? అంటూ ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. రైతులు బాగు పడుతుంటే కేటీఆర్‌కి కడుపు నొప్పి వస్తోందని ఎద్దేవా చేశారు. ఏఐ టెక్నాలజీతో వీడియోలు చేయించి తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి పంపారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. తెలంగాణకి ఉద్యోగాలు రాకూడదా? అంటూ బీఆర్ఎస్ నేతలు సూటిగా ప్రశ్నించారు.

## 2036లో భారత్‌లో ఒలింపిక్స్

తీసుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. తన సొంత నియోజకవర్గమైన కాశీ ఎప్పటికీ తనదేనని.. తాను కాశీకి చెందినవాడినని మోదీ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తన సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అలాగే ప్రధాని నరేంద్ర మోదీ మరోమారు ప్రతిపక్షాలపై విరుచుకు పడ్డారు. ప్రతిపక్ష పార్టీలు అధికార కాంక్షతో కుటుంబ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారిస్తున్నాయని విమర్శించారు. కానీ తమ పార్టీ ఎటువంటి పదవీ కాంక్ష లేకుండా సమ్మిళిత అభివృద్ధి ఇతివృత్తంగా ముందుకుసాగుతోందని అన్నారు. ఎన్డీఏ కూటమి నేతలంతా ప్రతి ఒక్క పౌరుడి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఫులే దంపతులను ఆదర్శంగా తీసుకొని తాము మహిళల విద్య, అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. వారణాసిలో రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని అక్కడి వారినుద్దేశించి ప్రసంగించారు. ప్రతిపక్షాలు 'పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్' అనే విధానాన్ని అనుసరిస్తాయని ప్రధాని పేర్కొన్నారు. కానీ దానికి విరుద్ధంగా తామెప్పుడూ 'సబ్‌కా సాథ్..సబ్‌కా వికాస్' నినాదంతో ముందుకువెళ్తామన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన ప్రాజెక్టుల్లో కూడా గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేశామని అన్నారు. వాటిలో 130 తాగునీటి ప్రాజెక్టులు, నాలుగు గ్రామీణ రోడ్లు, 100 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయని ప్రధాని తెలిపారు. గతంలో పూర్వాంచల్‌లో ఆరోగ్య సౌకర్యాలు తక్కువగా ఉండేవని, కానీ నేడు కాశీ పూర్వాంచల్‌కు ఆరోగ్య రాజధానిగా మారుతోందని ప్రధాని అన్నారు. 70 ఏళ్లు దాటిన ముగ్గురు లబ్ధిదారులకు ఆయుష్మాన్ కార్డులను అందజేశారు. ఇదిలావుంటే వారణాసిలో చోటుచేసుకున్న దారుణ సామూహిక అత్యాచార ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. 6 రోజుల్లో 23 మంది వ్యక్తులు.. 19 ఏళ్ల యువతిపై అత్యాచారానికి పాల్పడిన అమానవీయ ఘటన ఇటీవల వెలుగుచూసిన సంగతి తెలిసిందే. ఇది ప్రధాని మోదీ దృష్టికి చేరడంతో ఆయన ఆరా తీశారు. శుక్రవారం వారణాసి కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మోదీ వారణాసిలో పర్యటించిన సందర్భంగా ఇటీవల జరిగిన అత్యాచార ఘటన గురించి జిల్లా మేజిస్ట్రేట్, పోలీస్ కమిషనర్, డివిజనల్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. మార్చి 29వ తేదీన బాధిత యువతి కొంతమంది స్నేహితులతో కలిసి బయటకు వెళ్లింది. ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో సామూహిక అత్యాచారం గురించి వెలుగులోకి వచ్చింది.



# ఫ్యూచర్‌సిటీ వరకు మెట్రోరైలు విస్తరించాలి

కార్యదర్శి ఆదేశించిన నేపథ్యంలో ఆ పనులపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ మెట్రో విస్తరణపైనా సమీక్షించిన సీఎం.. ఫ్యూచర్ సిటీ- వరకు మెట్రోను విస్తరించాలని నిర్ణయం తీసుకున్నట్లు- చెప్పారు. ఇందుకోసం ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. మెట్రో రెండో దశ ప్రతిపాదనలు, కేంద్రం అనుమతులపైనా సమీక్షించిన సీఎం.. ఇందుకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలన్నారు. రీజినల్ రింగు రోడ్డు ఉత్తర భాగానికి సంబంధించిన భూ సేకరణ పూర్తి చేయాలని, దక్షిణ భాగం డీపీఆర్ కన్సల్టెన్సీ నివేదికను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరాన్ని ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌తో అనుసంధానించేలా జాతీయ రహదారికి ప్రతిపాదనలు తయారు చేసి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు పంపించాలని ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు కొత్త జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. పలు చోట్ల పంటలు ఉన్నాయని, పంట నష్టపరిహారం చెల్లించేందుకు ఎన్‌హెచ్‌ఏఐ అంగీకరించడం లేదని అధికారులు వివరించారు. పంట కాలం దాదాపు పూర్తవుతున్నందున ఆ వెంటనే రైతులతో మాట్లాడి భూ సేకరణ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. భూ సేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే ఆయా జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేకంగా మాట్లాడాలని, సాంకేతిక, న్యాయ సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి సూచించారు. ఔటర్ రింగు రోడ్డు నుంచి రీజినల్ రింగు రోడ్డు వరకు రేడియల్ రోడ్లు, ఆర్ఆర్ఆర్ నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు ఉన్న రహదారుల విస్తరణపైనా ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

## ఐమాక్స్ సమీపంలో పూలే విగ్రహం ఏర్పాటుపై ఆలోచన

విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. సీఎంతో పాటు- స్థల పరిశీలనలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, బీసీ సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్ గౌడ్, తదితరులు ఉన్నారు. ఇక్కడ ఉన్న స్థలంలో విగ్రహ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సిఎం సూచించారు. స్థలం సర్వే చేసి పూర్తి స్థాయి ప్రణాళికలతో నివేదికను అందించాలని అధికారులను సిఎం ఆదేశించారు. అలాగే భవిష్యత్ లో ట్రాఫిక్ తదితర సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుని డిజైనింగ్ చేయాలని అధికారులకు సూచించారు.

## పద్మ అవార్డుల ఎంపిక ప్రక్రియ

**న్యూఢిల్లీ(జనంసాక్షి)**వచ్చే సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ప్రకటించనున్న 'పద్మ అవార్డులు 2026' కోసం నామినేషన్లు, సిఫార్సుల ప్రక్రియను కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ ప్రారంభించింది. పద్మ పురస్కారాల కోసం నామినేషన్లు, సిఫార్సులకు ఆఖరి తేదీ జూలై 31 అని, వాటిని రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ పై ఆన్‌లైన్‌లో స్వీకరిస్తారని శుక్రవారం విడుదలైన ఒక అధికార ప్రకటన తెలియజేసింది. పద్మ అవార్డులు పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ దేశంలోని అత్యున్నత పౌర పురస్కారాలు. ఏటా రిపబ్లిక్ డే ముందు రోజు ప్రకటిస్తుంటారు. అన్ని రంగాలు, కళలు, సాహిత్యం, విద్య, క్రీడలు, వైద్యం, సాంఘిక సేవ, సైన్స్, ఇంజనీరింగ్, పబ్లిక్ అఫైర్స్, సివిల్ సర్వీస్, వర్తక, పరిశ్రమ మొదలైన విభాగాలలో విశిష్ట, అసాధారణ విజయాలకు, సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ఇస్తుంటారు. కులం, జాతి, వృత్తి, హోదా లేదా లింగ వివక్ష లేకుండా ప్రజలు అందరూ ఈ అవార్డులకు అర్హులు. అయితే, డాక్టర్లు, సైంటిస్టులు మినహా పిఎస్‌యులలో పని చేస్తున్నవారితో సహా ప్రభుత్వ ఉద్యోగులు పద్మ అవార్డులకు అనర్హులు. పద్మ అవార్డులను 'ప్రజల అవార్డులు'గా మార్చేందుకు ప్రభుత్వం నిబద్ధమై ఉందని అధికార ప్రకటన తెలిపింది. అందువల్ల స్వీయ నామినేషన్ సహా నామినేషన్లు, సిఫార్సులు చేయవలసిందిగా పౌరులు అందరికీ విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆ ప్రకటన పేర్కొన్నది. మహిళలు, సమాజంలోని బలహీన వర్గాలు. ఎస్‌సిలు, ఎస్‌టిలు, దివ్యాంగులు, సమాజానికి నిస్వార్థ సేవ చేస్తున్నవారిలో గుర్తింపునకు నిజంగా అర్హులైన, ఘనత సాధించిన ప్రతిభావంతులను గుర్తించేందుకు పటిష్ఠ కృషి జరుగుతుందని ప్రకటన సూచించింది. నామినేషన్లు, సిఫార్సులను, గరిష్ఠంగా 800 పదాలతో వివరణాత్మక పత్రంతో సహా పైన పేర్కొన్న పోర్టల్‌లో అందుబాటు-లో ఉన్న ఫార్మాట్‌లో సంబంధిత వివరాలు అన్నీ పొందుపరచవలసి ఉంటు-ంది.

# మూసీ రివర్ ఫ్రంట్ పనుల్లో వేగం పెంచండి

జూన్‌లో టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈలోగా అందుకు అవసరమైన సర్వేలు, నివేదికలు, ప్రతిపాదనలు, డిజైన్లతో డీపీఆర్ను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మూసీ పునరుజ్జీవనంపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్తో పాటు- మూసీ రివర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మీర్ అలం ట్యాంక్ పై నిర్మించే బ్రిడ్జికి సంబంధించి కన్సెల్టెన్సీలు తయారు చేసిన నమూనా డిజైన్లను అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రదర్శించారు. రెండున్నర కిలోమీటర్ల పొడవైన ఈ బ్రిడ్జిని అద్భుతంగా నిర్మించాలని, అదే సమయంలో సందర్శకులు, ప్రయాణికుల రక్షణకు అత్యంత ప్రాధాన్యముండే డిజైన్లను ఎంచుకోవాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. ఈ బ్రిడ్జితో పాటు మీర్ ఆలం ట్యాంక్‌లో వివిధ చోట్ల ఐలాండ్లా ఉన్న మూడు ప్రాంతాలను పర్యాటకులను ఆకట్టుకునేలా అందంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. సింగపూర్ లోని గార్డెన్స్ బై ది బే ను తలపించేలా బర్డ్స్ పారడైజ్, వాటర్ ఫాల్స్ లాంటివి ఉండేలా ఈ మూడు ఐలాండ్లను అత్యంత సుందరంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వెడ్డింగ్ డెస్టినేషన్ కు వీలుగా ఉండే కన్వెన్షన్ సెంటర్లతో పాటు- అడ్వంచర్ పార్క్, థీమ్ పార్క్, అంఫీ థియేటర్ను ఏర్పాటు- చేసేందుకు వీలుగా డిజైన్లు ఉండాలన్నారు. బోటింగ్ తో పాటు- పర్యాటకులు విడిది చేసేలా రిసార్ట్, హోటల్స్ అందుబాటు-లో ఉండాలని సూచించారు. ట్యాంక్ లో నీటిని శుద్ధి చేయటంతో పాటు- ఐలాండ్ ను అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని ప్రతిపాదనలతో డీపీఆర్ సిద్ధం చేయాలని చెప్పారు. పీపీపీ మోడల్లో ఈ ఐలాండ్ జోన్ను అభివృద్ధి చేసేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. మీర్ అలం ట్యాంక్లో నీటి లభ్యతను, వరద వచ్చినప్పుడు ఉండే నీటి ప్రవాహ తీవ్రతను ముందుగానే అంచనా వేసుకొని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందు చూపుతో డిజైన్లు చేసుకోవాలని సీఎం ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన హైడ్రాలజీ తో పాటు- పర్యావరణానికి సంబంధించి నిపుణులు, లేదా ఆ రంగంలో పేరొందిన సంస్థలతో సర్వే చేయించాలని, ఆ నివేదికల ఆధారంగా అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మీర్ అలం బ్రిడ్జితో పాటు- ఈ ఐలాండ్ జోన్ను పక్కనే ఉన్న జూ పార్కుకు అనుసంధానం చేయాలని సూచించారు. ఇక్కడి డెవెలప్మెంట్ ప్లాన్‌ను దృష్టిలో పెట్టు-కొని జూ పార్కును అప్ గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జూ అధికారులతో సంప్రదింపులు జరిపి, నిబంధనల ప్రకారం అప్ గ్రేడ్ చేసేందుకు ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించాలని పర్యాటకు లను మరింత ఆకట్టు-కునేలా అభివృద్ధి ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పారు.

## అత్యాచార నిందితుడికి 25 ఏళ్ల జైలు

**- నాంపల్లి ఫోక్సో కోర్టు సంచలన తీర్పు**

**హైదరాబాద్ (జనంసాక్షి)**:నాంపల్లి లోని పోక్సో కోర్టు శుక్రవారం సంచలన తీర్పుని వెలువరించింది. 2023లో రాజ్‌భవన్ మక్త ప్రాంతంలో మైనర్ బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన నిందితుడు శ్రీనివాస్‌కు కోర్టు 25 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. ఈ కేసు తీర్పు ప్రకటనతో బాధిత కుటుంబానికి న్యాయం లభించిందన్న భావన నెలకొంది. 2023లో శ్రీనివాస్ అనే వ్యక్తి మైనర్ బాలికను సెల్‌ఫోన్ ఇస్తానని మాయ మాటలతో మభ్యపెట్టి తన ఇంటికి తీసుకెళ్లాడు. అనంతరం బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. బాలిక ప్రాణాలతో బయటపడిన తర్వాత, తల్లిదండ్రులు వెంటనే నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు. కేసు విచారణ సమయంలో కోర్టుకు అందిన ఆధారాలు, బాలిక ధైర్యంగా ఇచ్చిన వాంగ్మూలం, వైద్య నివేదికలు అన్ని నిందితుడిపై అభియోగాలను నిరూపించాయి. పోక్సో చట్టం కింద ఈ కేసును విచారించిన నాంపల్లి ప్రత్యేక కోర్టు, నేరం నిరూపితమైందని తేల్చి, శ్రీనివాస్‌కు 25 ఏళ్ల జైలు శిక్ష విధించింది. అంతేకాకుండా, నిందితుడిపై జరిమానా కూడా విధించింది. ఈ తీర్పుతో మైనర్ బాలికలపై హింసను తట్టు-కోలేని స్థితిలో ఉన్న కుటుంబాలకు ఒక ధైర్యం లభించినట్లయిందని అనేకమంది న్యాయవాదులు అభిప్రాయపడ్డారు.

## హెచ్‌సీయూ భూములపై భాజపా ఎంపీతో కలిసి సీఎం కుట్ర

కుంభకోణం ఉందన్నారు. కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఆరోపించారు. మహాత్మా జ్యోతిబా ఫూలే జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసే భారీ ఆర్థిక నేరానికి పాల్పడ్డారని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఒక బీజేపీ ఎంపీ సహకారంతో ఈ స్కామ్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో ట్రస్ట్ ఎడ్వైజర్స్ ఇన్వెస్ట్మెంట్ అనే కంపెనీ రేవంత్ రెడ్డికి బ్రోకరిజం చేసిందన్నారు. అందుకు గాను .. సదరు కంపెనీకి రూ.170 కోట్లు లంచం ఇచ్చారన్నారు. సుప్రీంకోర్టు తీర్పులు, ఆర్బీఐ గైడ్‌లైన్సులను తుంగలో తొక్కారని చెప్పారు. అటవీ భూమిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాకట్టు పెట్టిందన్నారు. అటవీ భూమిని తాకట్టు పెట్టడం, అమ్మే అధికారం ప్రభుత్వానికి కూడా లేదన్నారు. వాల్టా, ఫారెస్టు చట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘించింది. బీజేపీ ఎంపీ సారథ్యంలోనే బ్రోకరేట్ కంపెనీ తీసుకొచ్చారు. ఆ ఎంపీకి రేవంత్ అనుమతి లబ్ధి చేకూరుస్తున్నారు. త్వరలోనే ఆ బీజేపీ ఎంపీ ఎవరో చెబుతానన్నారు. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు లేఖ రాస్తున్నట్లు వెల్లడించారు. కేంద్రం, ఆర్బీఐ, సీబీఐ, సెబీ, ఎస్ఎఫ్ఐవో దర్యాప్తు చేయాలని కోరుతున్నాం. 400 ఎకరాలకు టీ-జీఐఐసీకి యజమాని కాదు. తమది కాని భూమిని టీ-జీఐఐసీ తాకట్టు- పెట్టిందని అన్నారు

# ప్రజా సంక్షేమానికే ఇందిరమ్మ ప్రభుత్వం అంకితం



ఎదుర్కొన్న ప్రజల అవసరాల్ని దృష్టిలో పెట్టుకొని ఈ చట్టం రూపొందించబడిందని పేర్కొన్నారు. ఒక్క గజం భూమికి కూడా భద్రత కల్పించేలా భూభారతిలో ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో 8.19 లక్షల కోట్లు- అప్పు చేసి, నాయకులు ఫామ్ హౌస్‌లలో విశ్రాంతి తీసుకున్నారని విమర్శించారు. మరోవైపు, కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ఆర్థిక ఒత్తిళ్ల మధ్య ఉన్నప్పటికీ, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని కొనియాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా మంత్రి స్పందించారు. గత ప్రభుత్వంలోనే ప్రాజెక్టు వాస్తవానికి కూలిపోయిందని తెలిపారు. కానీ అయినా శెగశశ రైతులు వర్షాకాలంలో దేశంలో ఎక్కడా లేని విధంగా అధికంగా ధాన్యం ఉత్పత్తి చేయగలిగారని గర్వంగా వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కారణంగా కొన్ని హామీల అమలు ఆలస్యం అవుతున్నా, ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ ప్రతి హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. కేంద్రం, ప్రతిపక్షాల కుట్రలన్నీ కూడా నిజాయితీతో ఎదుర్కొంటూ, ప్రభుత్వం పేదలకు న్యాయం చేస్తుందని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో సాగులో ఉన్న సీతారామ కాలువ పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. పోడు భూముల సమస్యను కూడా ఈ ప్రభుత్వం లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పులుసు బొంత ప్రాజెక్ట్‌కి ముఖ్యమంత్రి రేవంత్ మంత్రి కుమార్ రెడ్డి త్వరలో శంకుస్థాపన చేయనున్నారని వెల్లడించారు.

## ఈడీకి ప్రాథమిక హక్కులుంటే.. ప్రజలకు ఉండవా?

ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 అనేది వ్యక్తుల ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లిన సమయంలో కోర్టులను ఆశ్రయించి వాటిని పునరుద్ధరించుకోవడానికి అవకాశం కల్పిస్తుందని బెంచ్ పేర్కొంది. రాజ్యాంగం ద్వారా పరిష్కారాలు పొందే హక్కును కల్పిస్తుందని గుర్తు చేసింది. బెంచ్ ఈ వ్యాఖ్యలు చేసిన తర్వాత సోలిసిటర్ జనరల్ ఎస్.వి.రాజు స్పందిస్తూ.. పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు అనుమతి కోరారు. అదే సమయంలో మాట్లాడుతూ "ఈడీకి కూడా ప్రాథమిక హక్కులు ఉంటాయి" అని వ్యాఖ్యానించారు. దీనికి బెంచ్ స్పందిస్తూ "ఈడీకి ప్రాథమిక హక్కులు ఉంటే.. అది ప్రజల ప్రాథమిక హక్కుల గురించి కూడా ఆలోచించాలి" అని చురకలు అంటించి.. పిటిషన్ ఉపసంహరణకు అనుమతించింది. ఈ కేసులో నిందితుడైన మాజీ ఐఏఎస్ అధికారికి గతేడాది మంజూరైన ముందస్తు బెయిల్ దుర్వినియోగమైందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆరోపించింది. దీనికి తోడు ఆ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన కొన్ని ఏజెన్సీలు ఓ హైకోర్టు జడ్జితో టచ్‌లో ఉంటున్నాయని పేర్కొంది. దీంతో మనీలాండరింగ్ కేసులోని కొందరు నిందితులకు న్యాయపరంగా ఉపశమనం కల్పిస్తున్నాయని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. అప్పట్లో ఈ ఆరోపణలు సంచలనం సృష్టించాయి. ఈ కేసులో అత్యున్నత స్థాయి వ్యక్తులకు కేటాయించిన ముందస్తు బెయిళ్లను కూడా రద్దు చేయాలని ఈడీ కోరుతోంది. దీంతోపాటు కేసును ఢిల్లీకి బదిలీ చేయాలని పిటిషన్ దాఖలు చేసింది. ఛత్తీస్‌గఢ్‌లో ప్రజాపంపిణీ వ్యవస్థ కార్యక్రమాలను పర్యవేక్షించే నాగరిక్ అపూర్తి నిగమ్ కార్యాలయాలపై 2015లో రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ దాడులు చేసి.. రూ. 3.6 కోట్ల నగదు స్వాధీనం చేసుకొంది. బియ్యం నమూనాలు చాలా నాసిరకంగా ఉన్నట్లు గుర్తించింది. అవి అసలు మనుషులు తినేలా లేవని తేల్చింది. నాడు ఈ సంస్థకు అనిల్ తుతేజా ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు.

## ట్రంప్ సుంకాలు బేఖాతరు

చేసే కంపెనీలు ఉద్యోగులకు లేఆఫ్‌లు ప్రకటిస్తున్నాయని సోషల్ మీడియాలో పోస్టులు వెల్లువెత్తుతున్నాయి. సుంకాలపై అమెరికాతో తీవ్రంగా తలపడుతున్న చైనా కాస్త వెనక్కి తగ్గిన సంగతి తెలిసిందే. బెదిరింపులకు తలొగ్గబోమంటూనే చర్చలకు సిద్ధమని ప్రకటించింది. అమెరికా సుంకాల యుద్ధమే చేయాలనుకుంటే.. తుదివరకూ తామూ పోరాడతామని చైనా వాణిజ్యశాఖ అధికార ప్రతినిధి యాంగ్‌కియాన్ పేర్కొన్నారు. 'చైనాతో డీల్ చేయాలంటే.. ఒత్తిళ్లు, బెదిరింపులు, బ్లాక్‌మెయిళ్లు సరైన మార్గం కాదు. రెండు దేశాలు కలిసి కూర్చుని విభేదాల పరిష్కారానికి కృషి చేస్తాయని ఆశిస్తున్నాం. పరస్పర గౌరవం అనే సిద్ధాంతాల ఆధారంగా చర్చలు జరగాలి' అని యాంగ్‌కియాన్ అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై టారిఫ్‌ల మోత మోగిస్తున్నారు. ఈనేపథ్యంలో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తొలిసారి స్పందించినట్లు డ్రాగన్ ప్రభుత్వ మీడియా సంస్థ జిన్హువా పేర్కొంది. అమెరికా విధించిన 145 శాతం సుంకాలను ఏకపక్ష బెదిరింపుగా జిన్‌పింగ్ అభివర్ణించారు. బెదిరింపులను ప్రతిఘటించడానికి ఐరోపా యూనియన్ తమతో కలిసిరావాలని పిలుపునిచ్చారు. చైనా, యూరప్ తమ అంతర్జాతీయ బాధ్యతలను నెరవేర్చాల్సి ఉందన్నారు. అప్పుడే తమ సొంత చట్టబద్ధ హక్కులు, ప్రయోజనాలను కాపాడుకోవడానికి వీలవుతుందన్నారు. అంతేగాకుండా అంతర్జాతీయ పారదర్శకత, న్యాయాన్ని కాపాడొచ్చని చెప్పారు. బీజింగ్‌లో స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్‌తో భేటీ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు.

### హతవిధీ..!

ఆసి యాన్ గ్రూప్‌లో సభ్యత్వం ఉంది. ఈ గ్రూప్‌నకు చైనాకు మధ్య ఏటా 962 బిలియన్ డాలర్ల వ్యాపారం జరుగుతుంది. దీనిలో 575 బిలియన్ డాలర్లు చైనా ఎగుమతులే ఉంటున్నాయి. వాస్తవానికి ట్రంప్ టారిఫ్‌లు ప్రకటించిన తర్వాత చాలా దేశాలు ఆచితూచి స్పందించాయి. కానీ, చైనా మాత్రం వాషింగ్టన్‌పై ఏకంగా 84 శాతం పన్నులు విధించింది. దీంతో అమెరికా టారిఫ్‌లను మొత్తం కలిపి బీజింగ్‌పై 145 శాతానికి పెంచింది. ప్రతిఘటించని దేశాలకు 90 రోజుల సమయం ఇస్తూ ట్రంప్ చకచక నిర్ణయాలు తీసుకున్నారు. దీంతో అమెరికాలో ఇతర దేశాల వస్తువులతో పోలిస్తే.. చైనా దిగుమతి వస్తువుల రేట్లు చాలా ఎక్కువగా ఉండనున్నాయి. దీంతో సుంకాలపై అమెరికాతో తీవ్రంగా తలపడుతున్న చైనా కాస్త వెనక్కి తగ్గింది. బెదిరింపులకు తలొగ్గబోమంటూనే చర్చలకు సిద్ధమని ప్రకటించింది. అమెరికా విధించిన 145 శాతం సుంకాలకు నిరసనగా ఫిల్మ్‌ల దిగుమతులను తగ్గించింది. అమెరికా సుంకాల యుద్ధమే చేయాలనుకుంటే.. తుదివరకూ తాము పోరాడతామని చైనా వాణిజ్యశాఖ అధికార ప్రతినిధి యాంగ్‌కియాన్ పేర్కొన్నారు. 'చైనాతో డీల్ చేయాలంటే.. ఒత్తిళ్లు, బెదిరింపులు, బ్లాక్‌మెయిళ్లు సరైన మార్గం కాదన్నారు.

### ఇది ఏకపక్ష బెదిరింపు

జిన్‌పింగ్ అభివర్ణించారు. ట్రంప్ బెదిరింపులను ప్రతిఘటించడానికి యూరోపియన్ యూనియన్ తమతో కలిసి రావాలని జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. అలాగే, అమెరికా ఉత్పత్తులపై సుంకాలను చైనా 125 శాతానికి పెంచినట్టు చెప్పుకొచ్చారు. చైనాపై అమెరికా భారీగా పన్నులను పెంచిన నేపథ్యలో అధ్యక్షుడు జిన్‌పింగ్ స్పందించారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్ మాట్లాడుతూ..'ట్రంప్ విధించిన 145 శాతం సుంకాలు బెదిరింపులతో కూడినవి. ఏకపక్షంగా అమెరికా నిర్ణయాలు తీసుకుంది. ఇది సమంజసం కాదు. ట్రంప్ పన్నులను ప్రతిఘటించడానికి యూరోపియన్ యూనియన్ మాతో కలిసి రావాలని కోరుతున్నాను. యూరప్ తమ అంతర్జాతీయ బాధ్యతలను నెరవేర్చాల్సి ఉంది. అందరూ కలిసి ఐకమత్యంగా అమెరికాపై పోరాటం చేయాల్సి ఉంది' అని చెప్పుకొచ్చారు. మరోవైపు.. చైనాపై అమెరికా 145 శాతం సుంకాలు విధించిన నేపథ్యంలో జిన్‌పింగ్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. మూడు ఆగ్నేయాసియా దేశాల పర్యటనకు అధ్యక్షుడు జిన్‌పింగ్ బయలుదేరి వెళ్లారు. ఏప్రిల్ 14 నుంచి వియత్నాం, మలేసియా, కంబోడియాలో జిన్‌పింగ్ పర్యటించనున్నారు. ఇక, డొనాల్డ్ ట్రంప్.. వియత్నాం, కంబోడియా దేశాలపై కూడా భారీగానే పన్నులు విధించారు. వియత్నాంపై 46 శాతం, కంబోడియాపై 49 శాతం సుంకాలు విధించారు. ఈ నేపథ్యంలో ఆయా దేశాలతో జిన్‌పింగ్ చర్చలు జరపనున్నారు.

**జిన్‌పింగ్ చాలా స్మార్ట్: ట్రంప్**

అంతకుముందు.. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'జిన్‌పింగ్‌కు ఎప్పుడు ఏం చేయాలో బాగా తెలుసు. దేశం అంటే ఆయనకు ఎంతో ప్రేమ. ఆ విషయం నాకు బాగా తెలుసు. జిన్‌పింగ్ గురించీ తెలుసు. ఆయన సుంకాలపై ఒక ఒప్పందం కుదుర్చుకుంటారని నేను అనుకుంటున్నా. త్వరలోనే దీనిపై చర్చించేందుకు అక్కడి (చైనా) నుంచి మాకు ఫోన్ కాల్ వస్తోందని భావిస్తున్నా. దానికి మేం సిద్ధంగా ఉన్నాం' అని పేర్కొన్నారు.

# నాలా ఆక్రమించారు!

## ఆపై బఫర్ జోన్‌లో నిర్మాణాలు చేపట్టారు!!

- పటాన్‌చెరులోని ప్రణీత్ ప్రణవ్ నైట్ వుడ్ విల్లాస్ వెంచర్‌లో దర్జాగా కబ్జాలు
- ఆక్రమణలు నిజమే : ఇరిగేషన్ శాఖ
- ఆక్రమణలను పాల్పడ్డ ప్రణవ్ ప్రణీత్ సంస్థకు షోకాజ్ నోటీసులు, స్పీకింగ్ అర్డర్ జారీ చేసిన డిప్యూటీ కమిషనర్
- అక్రమాలను తొలగించి నాలాను పునరుద్ధణ చేయాలంటున్న స్థానికులు

చాడ వేణుగోపాల్ రెడ్డి (జనంసాక్షి, ప్రత్యేక ప్రతినిధి)

పేరుకు పెద్ద రియల్ ఎస్టేట్ కంపెనీ. దాని బుద్ధి మాత్రం కక్కుర్తి. ఒక్కో విల్లాను రెండు కోట్లకు అమ్ముకుంటున్న లాభాల దాహం తీరక... పక్కనే ఉన్న నాలాను, బఫర్ జోన్‌ను ఆక్రమించారు. వెంచర్‌కు సరిహద్దుగా ఉన్న నాలా, బఫర్ జోన్లలోకి చొచ్చుకోని వచ్చి, ఏహద్దు లేకుండా దర్జాగా 30 కోట్ల విలువైన దాదాపు ఎకరా భూమిని కబ్జా చేశారు. నాలా అక్రమించి నిర్మాణాలు జరుగుతున్నప్పుడు నిర్లక్ష్యం వహించిన ప్రభుత్వ అధికారులు.. దర్జాగా కాంపౌండ్ వాల్ కట్టుకున్న తర్వాత అలస్యంగా మేల్కొని నోటీసులు ఇచ్చారు. కాసుల కక్కుర్తితో నాలాను మింగిన పటాన్‌చెరులోని ప్రణీత్ ప్రణవ్ నైట్ వుడ్ విల్లాస్ వెంచర్‌పై 'జనంసాక్షి' ప్రత్యేక కథనం..



హైదరాబాద్ నగర విస్తరణ భాగంగా పటాన్‌చెరులో రియల్ ఎస్టేట్ బాగా పెరిగింది. భారీ అపార్ట్‌మెంట్స్, విల్లాల సంస్కృతి వచ్చింది. రియల్ భూమ్ ఉండటంతో వెంకట ప్రణీత్ డెవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్ అనే సంస్థ పటాన్ చెరువు ఇండస్ట్రియల్‌కు దగ్గర ప్రాంతంలో న్కెట్ వుడ్ పేరుతో భారీ గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌కు శ్రీకారం చుట్టింది. ఆ స్థలమంతా కన్జవేషన్ జోన్ ఉన్నా గత ప్రభుత్వ హయాంలో కన్జవేషన్ జోన్ నుండి రెసిడెన్షియల్ జోన్‌కు మార్చుకుని గేటెడ్ కమ్యూనిటీని ప్రారంభించారు. మొత్తం 29 ఎకరాల 23 గుంటల భూమి ఉంది. వెంచర్‌కు ఈశన్యం వైపున సరిహద్దులా పెద్ద నాలా ఉంది. ఇరిగేషన్ శాఖ అధికారులు నాలా వెడల్పు 30 మీటర్లు , బఫర్ జోన్‌ను 9 మీటర్లుగా నిర్ధారించి విల్లాల నిర్మాణానికి ఎన్ఓసీ ఇచ్చారు. నాలా, బఫర్ జోన్ ప్రాంతాలను వదిలేసి నైట్ వుడ్ గెటెడ్ కమ్యూనిటీలో 28 ఎకరాల 32 గుంటల స్థలంలో 459 విల్లాలను నిర్మించడానికి ఆ సంస్థ అనుమతులు తీసుకున్నారు.

### నిబంధనలు అతిక్రమించి.. దర్జాగా ఆక్రమణ

అనుమతి తీసుకున్న లేవుట్ ప్రకారం కాకుండా ప్రణీత్ గ్రూప్ గెటెడ్ కమ్యూనిటీలో ఉండే ఎమినిట్స్‌కు అవసరమైన కామన్ స్థలాన్ని మాత్రం పక్కను జరిగి నాలా, బఫర్ ప్రాంతంలో నిర్మాణాలు చేశారు. తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా, లేవుట్ నుండి పక్కకు జరిగి ప్రణీత్ ప్రణవ్ నైట్ వుడ్ వెంచర్‌ను నాలాలోకి చొచ్చుకొని వచ్చి నిర్మాణాలు చేశారు. బఫర్ జోన్‌తో పాటు నాలా ప్రాంతంలో కబ్జాలు చేశారు. చిల్డ్రన్స్ పార్కు, బాస్కెట్ బాల్ కోర్టు, క్రికెట్ నెట్స్, కొంతమేర క్లబ్ హౌస్ ఇలా ప్లే ఏరియా పేరుతో సుమారు 30 కోట్ల విలువైన ఎకరా భూమిని కబ్జా చేశారు. నాలా, బఫర్ జోన్ ప్రాంతాల్లో దర్జాగా శాశ్వత నిర్మాణాలు, ప్లే ఏరియా తయారు చేసి అదే కామన్ ఏరియాగా చేసి విల్లాకు కొన్నవారికి చూపించారు. నాలా అక్రమణపై స్థానికుల నుండి ఫిర్యాదులు రావడంతో స్పందించిన ఇరిగేషన్ శాఖ అధికారులు క్షేత్రస్థాయి కబ్జాలను గుర్తించారు. ప్రణీత్ డెవలపర్స్ సంస్థ నాలాను 3 మీటర్ల మేర బఫర్ జోన్‌ను తొమ్మది మీటర్ల మేర మొత్తం 12 మీటర్ల లోపలికి చొచ్చుకొని వచ్చి ఆక్రమించినట్టు నీటి పారుదల శాఖ అధికారులు నిర్ధారించారు. నాలా, బఫర్‌లో ఆక్రమణలు జరిగింది నిజమేనని నివేదిక ఇచ్చారు.



### నోటీసులతో సరి...చర్యలేవి?

నైట్ వుడ్ విల్లా వెంచర్‌లో నాలా, బఫర్ అక్రమణలు నిర్ధారణ కావడంతో ఇరిగేషన్ శాఖ నివేదిక అధారంగా పటాన్ చెరు జిహెచ్ఎంసీ డివిజన్ డిప్యూటీ కమిషనర్ గత జనవరి 17న వెంకట ప్రణవ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అయితే ప్రణీత్ ప్రణవ్ యాజమాన్యం నోటీసులకు స్పందించక పోవడంతో మార్చి 1న స్పీకింగ్ ఆర్డర్‌నూ జారీ చేసారు. నాలాను, బఫర్ జోన్‌ను కబ్జా చేసినట్టు స్పష్టంగా తెలుస్తున్న నెల రోజులుగా జిహెచ్ఎంసీ అధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. వెంటనే ఇరిగేషన్, జిహెచ్ఎంసీ ఉన్నతాధికారులు జోక్యం చేసుకోని ఆ నిర్మాణాలను తొలగించాలి. నాలాను పునరుద్ధరించకపోతే వర్షాకాలంలో నాలాలు పొంగిపొర్లితే కాలనీలు మునిగిపోయే అవకాశం ఉందని, వెంటనే చర్యలు తీసుకొని అక్రమణలను తొలగించకపోతే హైడ్రాకు సైతం ఫిర్యాదు చేస్తామని స్థానికులు తెలిపారు.

### ఆందోళనలో విల్లా కొనుగోలు దారులు..

కబ్జా చేసిన ఎకరా స్థలంలో చిల్డ్రన్స్ పార్కు, క్లబ్ హౌస్, బాస్కెట్ బాల్ కోర్టు, క్రికెట్ నెట్స్ , ప్లే ఏరియాను ఉన్నట్టు తేలడంతో కొట్లకు కొట్లకు పెట్టి విల్లాకు కొనుగొలు చేసిన ఓనర్లు ఇబ్బందికర పరిస్థితి వచ్చింది. ఒక్కో వినియోగదారుడు నుండి సుమారు ఎనిమిది లక్షల రూపాయలు వసూలు చేసారు. అలా ఒక్కో విల్లాకు 8 లక్షల చొప్పున 459 విల్లాలకు 36 కోట్ల రూపాయలు దండుకోవడానికి నిర్ణయించారు. వసతులు, పార్కుల పేరుతో 8 లక్షలు కట్టించుకున్నారు. భవిష్యత్తులో కామన్ ఎమినిట్స్ అయినా క్లబ్ హౌస్, వాలీబాల్ కోర్టు, చిల్డ్రన్ పార్కులు ఉంటాయో ఉండవో తెలియని పరిస్థితి నెలకొంది.

**- మధుసూదన్ విల్లా ఓనర్**

### చర్యలకు మేం సిద్ధం

ఇరిగేషన్ శాఖ రిపోర్టు అధారంగా న్కెట్ వుడ్ వెంచర్ నిర్మాణదారులపై వెంకట ప్రణీత్ డెవలపర్స్ వారికి ఇప్పటికే షోకాజ్ నోటిసులు, స్పీకింగ్ అర్డర్ జారీ చేశాం. ఇరిగేషన్ శాఖ అధికారులు మార్కింగ్ ఇస్తే, కూల్చి వేతలకు అవసరమైన మిషనరీ, జిహెచ్ఎంసీ సిబ్బందిని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. నిబంధనల ఉల్లంఘణ జరిగినందున ఆక్యూపెన్సీ సర్టిఫికెట్ విషయంలో విచారణ వచ్చిన అధికారుల పరిధిలో ఉంటుంది.

**- పటాన్‌చెరు జిహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సురేష్**

### కబ్జా నిజమే : ఇరిగేషన్ డిఈ నళిని

పటాన్ చెరులోని న్కెట్ వుడ్ వెంచర్ విల్లా పక్కన ఆనుకొని ఉన్న నాలాను, బఫర్‌లో అక్రమణలు జరిగినట్టు గుర్తించాం. నాలాను 3 మీటర్లు, బఫర్ జోన్ 9 మీటర్లు మొత్తం 12 మీటర్లలో అక్రమించారని నివేదిక ఇచ్చాం. జిహెచ్ఎంసీ డిప్యూటి కమీషనర్‌తోపాటు ఉన్నతాధికారులకు చర్యలు కోసం రాశాం. నాలాను ఆక్రమించినందుకు న్కెట్ వుడ్ విల్లాలకు అక్యూపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వరాదని సూచించాం. వెంకట ప్రణవ్ సంస్థ వారు నాలా వైపు వెళ్లకుండా పూర్తిగా ఎత్తైన కాంపౌండ్ వాల్ నిర్మాణం చేశారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం వల్ల నాలా ఎంత వరకు కబ్జా అయిందనే విషయంతో పూర్తి స్థాయిలో సర్వే చేయలేకపోయాం. భవిష్యత్తులో ఇరిగేషన్ శాఖ పరంగా నాలా, బఫర్ జోన్ ప్రాంత నిర్వహణ కోసం కాంపౌండ్ వాల్ ను తొలగించి గేటు పెట్టాలని సూచించాం. నాలా, బఫర్ జోన్ల అక్రమణ విషయంలో చర్యలు తీసుకుంటాం.

# 13న అందే విజయ్ సంతాప సభ

- కరపత్రాల ఆవిష్కరణ

(ప్రత్యేక ప్రతినిధి/ జనం సాక్షి)

మంచిర్యాల జిల్లా రాంనగర్‌లో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ విజయ్ సంతాప సభ నిర్వహించనున్నారు. ఈ సంతాప సభకు పార్టీ శ్రేణులు ,కార్యకర్తలు, బంధుమిత్రులు ,మేధావులు, ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి ఎ.లాల్‌కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ అందే విజయ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కమిటీ పరిధిలో పనిచేస్తున్న సందర్భాలలో ఆయన కార్మిక ,రైతాంగ ఉద్యమాలతో ఆకర్షితులై నారు. ఆయన పార్టీలో చురుకైన కార్యకర్తగా పాల్గొని పార్టీ ఉద్యమాన్ని కాపాడుకోవడానికి పెద్దపల్లి ప్రాంతంలో ఆత్మ రక్షణ దళాలు ఏర్పాటు చేసినప్పుడు ఆ దళాలలో దళ కమాండర్ గా బాధ్యతలు నిర్వహించారన్నారు. అదే సందర్భంలో పోలీసు నిర్బంధం, అక్రమ కేసులు, చిత్రహింసలు పెట్టిన పార్టీ వెంట దృఢంగా నిలబడ్డాడు. జైలు జీవితాన్ని కూడా అనుభవించాడు అదే సందర్భంలో మంచిర్యాల మార్క్స భవన్ నిర్మాణంలో తన వంతు కృషి భాగస్వామ్యం ఇంతగానో ఉంది. ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా పని చేశాడు. ఆయన పార్టీలో పని చేసినంతకాలం మొండిగా ఎన్నో ఆటు పోటులను ఎదుర్కొని నిలబడ్డాడరని తెలిపారు.ఈ నెల 2న రోడ్డు ప్రమాదంలో మరణించారని, ఇది పార్టీ జిల్లా కమిటీకి తీరని లోటు అని అన్నారు. 13న జరుగు సంతాప సభలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు టి. శ్రీనివాస్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఎం జ్యోతి, ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దొండ ప్రభాకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం తిరుపతి, ఐఎఫ్టియు నాయకులు సురేందర్, మల్లన్న అందే రాములు, రవీందర్, రేఖ,కవిత,చందు,రఘు, ఎడ్ల రవి.,సుధాకర్ తిరుపతి. తదితరులు పాల్గొన్నారు.



# సమానత్వం కోసం పోరాడిన తత్వవేత్త జ్యోతిబాపూలే

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

హైదరాబాద్, ఏప్రిల్ 11 (జనంసాక్షి) : సమానత్వం కోసం పోరాడిన తత్వవేత్త జ్యోతిబాపూలే అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. భారతీయ సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు హైదరాబాదులోని అంబర్‌పేట్‌లో జరిగాయి. ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. పూలే ఆశయాలు, ఆశలకనుగుణంగా సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే 19వ శతాబ్దంలో గొప్ప సంఘసంస్కర్తల్లో అగ్రగణ్యుడని, మహిళా, బీసీ, ఎస్సీ, ఎస్టీల విద్యకు కృషి చేసిన గొప్పవ్యక్తి అని కొనియాడారు. సామాజిక దార్శనికుడిగా, సంఘ సంస్కర్తగా వర్ణవివక్ష వ్యతిరేక పోరాటానికి బాటలు వేసిన మహనీయుడన్నారు. మనుషులంతా అన్ని రంగాల్లో సమానత్వంతో జీవించాలని, ఆధిపత్య విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన సామాజిక తత్వవేత్త అని, వివక్ష లేని సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మూడ నమ్మకాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం చేసారని, జనాభా ప్రతిపాదికన ఉద్యోగాలు ఇవ్వాలని బ్రిటిష్ ప్రభుత్వానికి సూచించిన మహనీయుడన్నారు. నేడు దేశంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు పేద, మధ్యతరగతి వారికి విద్య, ఉపాధిని దూరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పాలని చూస్తున్నాయని, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బం గడుపుతున్నాయని విమర్శించారు. మతాన్ని రెచ్చగొడుతూ పిల్లలకు విద్యను దూరం చేసే కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ఈ రోజు పూలే జయంతి నుండి బీఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మనువాద, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా, సామాజిక న్యాయం కోసం, గ్రామ గ్రామాన, అన్ని బస్తీల్లో ప్రదర్శనలు, సభలు నిర్వహించాలనే సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపును జయప్రదం చేయాలని, పార్టీ శ్రేణులకు ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్, సీనియర్ నాయకులు డిజీ నరసింహారావు, హైదరాబాదు సెంట్రల్ సిటీ కార్యదర్శివర్గ సభ్యులు ఎం మహేందర్, ఎస్ఎఫ్ఐ హైదరాబాదు నగర కార్యదర్శి అశోక్‌రెడ్డితో పాటు, నాయకులు కార్యకర్తలు పాల్గొని పూలేకు నివాళులర్పించారు.



# మాతృభాషకు విద్యార్థులను దూరం చేయెుద్దు

- ఎక్స్‌లో పోస్ట్ చేసిన వెంకయ్యనాయుడు



హైదరాబాద్, ఏప్రిల్ 11 (జనంసాక్షి) : తెలంగాణలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ద్వితీయ భాషగా సంస్కృతం అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు వచ్చిన వార్తలు విని విచారించానని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. మార్కుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకుంటే మాత్రం పునరాలోచన చేయాలని కోరారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. విద్యార్థులను మన మాతృభాషకు దూరం చేయడం మంచిది కాదు. సంస్కృతాన్ని బోధించడంలో తప్పు లేదు.. అదే సమయంలో మనదైన సంస్కృతిని అందిపుచ్చుకునే దిశగా అమ్మ భాష ఆలంబనగా నిలుస్తుంది. అందుకే జాతీయ విద్యావిధానం - 2020 సైతం దానికి ప్రాధాన్యత ఇచ్చింది. ఈ స్ఫూర్తిని అందిపుచ్చుకుని, విద్యార్థులను మాతృభాషకు మరింత చేరువ చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆకాంక్షిస్తున్నానని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

# అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటుకు సహకరించండి

- సిపిఎం మద్దతు కోరిన ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్, ఏప్రిల్11 (జనంసాక్షి) : బహుజనుల సాధికారతకు ప్రతీకగా పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ప్రతిష్ఠించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. అసెంబ్లీలో పూలే విగ్రహ ఏర్పాటు సాధనకై అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మద్దతు కూడగట్టామన్నారు. రిజర్వేషన్లకు 50 శాతం పరిమితి అడ్డంకి తొలగిపోయిందని చెప్పారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలుతో తొమ్మిది రాష్ట్రాల్లో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలవుతున్నాయని, అందువల్ల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించాలన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయాలన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా హైదరాబాద్ మింట్ కాంపౌండ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహ ఏర్పాటు-కు సీపీఎం కార్యదర్శి జాన్ వెస్లీ మద్దతు కోరారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తక్షణమే ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలన్నారు. కుల గణన వివరాలను గ్రామ పంచాయతీల వారీగా బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు- చేయాలన్న ఎమ్మెల్సీ కవిత ప్రతిపాదన అభినందనీయమని సీపీఎం కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. కవిత పోరాటానికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని చెప్పారు. కుల అసమానతలను నిర్మూలించకుండా దేశం అభివృద్ధిలో ముందుకు వెళ్లదని తమ నమ్మకమని తెలిపారు. కుల అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన పూలే విగ్రహం అసెంబ్లీలో ఏర్పాటు- చేయాల్సిందేనని అన్నారు. ఎమ్మెల్సీ కవిత డిమాండ్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలను బహిర్గతం చేయాలన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

జి2/354/2024 తేది: 13-03-2025
గెజిట్ నెం.19/2025

భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

ఫారం -VII
(Declaration) రూఢీ ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని చెదురుపల్లి గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.16.19 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్-82 (MJR-35/ MIR-2) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 16.19 గుం॥ భూమి అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్-82 (MJR-35/ MIR-2) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్
గ్రామము:చెదురుపల్లి మండలం:వెల్దండ జిల్లా:నాగర్‌కర్నూల్

| క్ర స. | సర్వే నెం. / ఎస్‌డి నెం. | పట్టా/ ఇనాం etc., | భూ వర్గీ కరణ మెట్ట/ ఆరు తడి/ తరి | భూ సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం ఎ.సెం/ ఎ.గుం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు [illegible] | [illegible] | నిర్మాణములు [illegible] | [illegible] |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 199 | పట్టా | మెట్ట | 2.04 | వి.సొజ్య భర్త కీమ్యా(0.20)<br>వి.కీమ్యా తండ్రి మూన్య (0.20)<br>కొమ్ము బాలమ్మ భర్త(0.12)<br>సూక్యా తండ్రి తావుర్య (0.16)<br>శివలాల్ తండ్రి తావుర్య (0.16)<br>వి.నరేష్ తండ్రి కీమ్య<br>కె.గండయ్య తండ్రి శివయ్య<br>వి.నిఖిల్‌కుమార్ తండ్రి భీమ | 118 | 121 | 120 | 36 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 200 | లావు ణి పట్టా | మెట్ట | 0.27 | ప్రభుత్వ భూమి (0.27)<br>వి.గోగిలి భర్త భీక్య<br>వి.శాంతి భర్త భీక్య<br>వి.భీమ తండ్రి భీక్య<br>వి.శివలాల్ తండ్రి తావుర్య<br>వి.దాస్య తండ్రి కపూర<br>వి.లక్మణ్ తండ్రి హట్య<br>వి.పకీరా తండ్రి మూన్య<br>కె.విజయ్‌కుమార్ తండ్రి కె.శాయన్న<br>వి.అంజి తండ్రి చిన్న<br>వి.దేవిలాల్ తండ్రి వెంకట్ నాయక్<br>వి.దామ్లు తండ్రి రాంచంద్రు<br>వి.రాములు తండ్రి రాజ్య<br>వి.పంతుల తండ్రి తావుర్య<br>కె.పర్వతాలు తండ్రి కె. నారయ్య<br>యన్.రమేష్ తండ్రి హర్య<br>యన్.భీమ్‌లాల్ తండ్రి హర్య<br>యన్.కుమార్ తండ్రి హర్య<br>ఆర్.హర్య తండ్రి జేత్య<br>వి.చిన్నా తండ్రి భీక్య<br>వి.కాలురాం తండ్రి భీక్య<br>యన్.పీలు తండ్రి బద్రు<br>ఆర్.చంద్య తండ్రి బాల్య<br>ఆర్.దొరాజు తండ్రి జగ్యా<br>ఆర్.బాజా తండ్రి అమర్ సింగ్<br>ఆర్.కీమ్యా తండ్రి చత్రు | 213 | 201 | 209 | 199 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 209 | పట్టా | మెట్ట | 3.00 | వెంకటయ్య తండ్రి భీక్య (0.30)<br>పురందాసు తండ్రి దీప్ల (0.25)<br>తావుర్య తండ్రి గన్య(0.15)<br>రాకుర్ తండ్రి దాస్య(0.05)<br>ఆర్.రాంచంద్రి తండ్రి దేన్య (0.15)<br>నరేష్ తండ్రి లింబియా (0.25)<br>రమేష్ తండ్రి లింబియా (0.05)<br>ఆర్.సాలి భర్త ఆర్.లింబయా<br>ఆర్.శక్రి భర్త లింబియా<br>ఆర్.మోత్య తండ్రి రాంచందర్<br>ఆర్.వెంకటరామ్ తండ్రి దాక్య<br>ఆర్.లక్ష్మిపతి తండ్రి మాన్య<br>ఆర్.లాలు తండ్రి మాన్య<br>ఆర్.హీర్య తండ్రి గన్య<br>ఆర్.భీక్య తండ్రి గన్య<br>ఆర్.చంద్య తండ్రి గన్య<br>రాజేష్ తండ్రి లింబియా<br>ఆర్.దేన్య తండ్రి జీప్ల<br>ఆర్.మోత్య తండ్రి చంద్రు<br>ఆర్.శక్రు తండ్రి దాస్య<br>వి.దేవిలాల్ తండ్రి వెంకట్ నాయక్<br>ఆర్.రమేష్ తండ్రి రూప్ల<br>ఆర్.మోత్య తండ్రి రూప్ల<br>ఆర్.రాందాస్ తండ్రి సర్య<br>ఆర్.పురందాస్ తండ్రి సర్య<br>ఆర్.తావుర్య తండ్రి దీప్లా | 210 | 202 | 208 | 200 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 208 | పట్టా | మెట్ట | 2.09 | లావుద్య రాంజ (0.26)<br>ఆర్.కీమ్య తండ్రి చత్రు (0.09)<br>జాన్య (0.09)<br>ఆర్.తావుర్య తండ్రి రాంజ (0.09)<br>చంద్య తండ్రి బాల్య(0.09)<br>ఆర్.మత్రు తండ్రి తేజ్య(0.09)<br>దాపు తండ్రి లాలు(0.09)<br>ఆర్.అమర్‌సింగ్ తండ్రి జగ్యా (0.09)<br>పి.సుమన్ తండ్రి పి.యాదగిరి<br>ఆర్.పంతులు తండ్రి సేవ్య<br>ఆర్.పద్మ భర్త లక్మణ్<br>ఆర్.శ్రీను తండ్రి చత్రు<br>ఆర్.సైత భర్త శ్రీను<br>ఆర్.రూప్ల తండ్రి బాల్య<br>ఆర్.భరత్ నాయక్ తండ్రి సర్య<br>ఆర్.నార్య తండ్రి బాల్య<br>ఆర్.శ్రీను తండ్రి జగ్యా<br>ఆర్.ప్రదీప్ తండ్రి రవిందర్<br>ఆర్.కిరణ్‌కుమార్ తండ్రి దొర<br>ఆర్.రాజు తండ్రి ఆర్.దొర | 211 | 206 | 243 | 209 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 207 | ప్రభుత్వ భూమి | మెట్ట | 0.04 | కేశ్య తండ్రి తావుర్య(0.02)<br>మైపాల్ తండ్రి నర్య(0.02) | | | | | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 243 | పట్టా | మెట్ట | 0.37 | రూప్ల తండ్రి బాల్య(0.14)<br>ఆర్.మడిపాల్ తండ్రి నర్యా (0.23)<br>వి.లక్ష్మి భర్త శంకర్<br>ఆర్. సరోజ భర్త కేశ్య | 229 | 249 | 244 | 208 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | | | రత్న భర్త గోప్య(0.10)<br>శంకర్ తండ్రి తుల్య(0.10)<br>మోహన్ తండ్రి శంకర్ (0.18) | | | | | | | | |
| 7 | 244 | పట్టా | మెట్ట | 1.29 | రూప తండ్రి బాల్య(0.10)<br>బికుడు తండ్రి బుచ్య(0.08)<br>చంద్య తండ్రి బద్య (0.13)<br>వి.పవన్ తండ్రి శంకర్<br>వి.జోద్య తండ్రి భద్రియా<br>వి.లక్ష్మి భర్త శంకర్<br>వి.శంకర్ తండ్రి బద్రియా<br>జె.నిర్మల భర్త భీముడు<br>ఆర్.శోభ భర్త ఆర్.లక్మణ్<br>వి.బిద్యాని భర్త బిద్య | 242 | 245 | 239 | 243 | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | 240 | పట్టా | మెట్ట | 1.15 | లచ్చిరాం తండ్రి (0.05)<br>హన్మంతు తండ్రి సీత్య(0.05)<br>కుబ్య తండ్రి కిష్టియా (0.07½)<br>దావు తండ్రి లాలు (0.07½)<br>పాండు తండ్రి హర్ చందు (0.07½)<br>రాజు తండ్రి హర్ చందు (0.07½)<br>సీగ తండ్రి హర్ చందు (0.07½)<br>ఉమ భర్త హర్‌చందు (0.07½)<br>వి.కేశవులు తండ్రి వి.లాలు<br>వి.శివలాల్ తండ్రి వి.లాలు<br>వి.అనిల్ తండ్రి చందర్<br>వి.చందర్ తండ్రి లచ్చిరాం<br>వి.లక్మణ్ తండ్రి లచ్చిరాం నాయక్<br>వి.శ్రీను తండ్రి దావు<br>వి.నరేందర్ తండ్రి రాజు<br>వి.నీల భర్త వి.లక్మణ్<br>వి.సునీత భర్త వి.చందర్<br>వి.లక్ష్మా తండ్రి గోగ్య<br>వి.సోంలి భర్త రాజు | 237 | 239 | 238 | 241 | లేవు | లేవు | లేవు | లేవు |
| 9 | 237 | పట్టా | మెట్ట | 2.07 | దావు తండ్రి లాల్య(0.06)<br>చందులాల్ తండ్రి లాల్య (0.06)<br>శివలాల్ తండ్రి లాల్య(0.05)<br>కేశవులు తండ్రి లాల్య(0.04)<br>రాజు తండ్రి హర్‌చందు (0.04)<br>దావు తండ్రి లాల్య(0.07)<br>బిక్షపతి తండ్రి సీత్య(0.28)<br>చంద్య తండ్రి దాస్య(0.06)<br>పీలు తండ్రి రాంచంద్రి (0.07)<br>ఆనందం (0.10)<br>భీక్య తండ్రి దాస్య(0.02)<br>చంద్య తండ్రి దాస్య(0.02)<br>జె.పద్మ భర్త వి.ఉమాపతి<br>వి.శ్రీను నాయక్ తండ్రి రాంచందర్‌నాయక్<br>వి.లక్ష్మి భర్త నెహ్రూలాల్<br>వి.శాంతి భర్త రవికుమార్<br>వి.శాంతి భర్త ఆనందం<br>వి.కుశవులు తండ్రి వి.లాలు<br>వి.విమల్‌కుమార్ తండ్రి శీత్య<br>వి.ధోలి భర్త భీక్య<br>వి.హమ్లు తండ్రి హరిచందు<br>వి.అంజయ్య తండ్రి హరిచందు<br>వి.శ్రీను తండ్రి దావు<br>వి.పాండు తండ్రి హరిచందు<br>వి.మహేందర్ తండ్రి రాజు | 236 | 240 | 238 | 241 | లేవు | లేవు | లేవు | లేవు |
| 10 | 234 | పట్టా | మెట్ట | 0.37 | వి.నాను తండ్రి క్యూబ (0.12½)<br>వి.భారతి భర్త పాండు (0.12½)<br>వి.చంద్య తండ్రి క్యూబ (0.12)<br>కె.పున్ని భర్త దేవ్‌సింగ్<br>ఆర్.పద్మ భర్త ఆర్. వెంకట్ రాజయ్య<br>వి.భారతి భర్త పాండు | 232 | 237 | 233 | 235 | లేవు | లేవు | లేవు | లేవు |
| 11 | 232 | పట్టా | మెట్ట | 0.30 | రెడ్య తండ్రి కీమ్య(0.30)<br>కె.రమణారెడ్డి తండ్రి కొండల్‌రెడ్డి<br>వి.సురేష్ తండ్రి జేమ్లా<br>వి.లక్పతి భర్త నంద్య<br>వి.తిరుపతి తండ్రి నంద్యా<br>వి.భజని భర్త భీక్య<br>వి.కామ్లీ భర్త జమ్లా<br>వి.హన్మంతు తండ్రి భీక్య<br>వి.సందీప్ తండ్రి వి.దూద్య<br>వి.మూన్య తండ్రి దూద్య<br>వి.శంకర్ తండ్రి దర్మ<br>వి.జాప్య తండ్రి ధర్మ<br>వి.లక్ష్మా తండ్రి గోగ్య<br>యన్.రజిత భర్త బాలు<br>యన్.రాజు తండ్రి సమ్య<br>యన్.చంద్య తండ్రి ధర్మ<br>సి.పుల్లయ్య తండ్రి బాలయ్య చారి<br>వి.లక్పతి భర్త నంద్య<br>వి.నరెందర్ తండ్రి వి.మేగ్య<br>వి.పాండు తండ్రి వి.మేగ్య<br>వి.జేమ్లు తండ్రి కేవ్ల | [illegible] | 234 | 233 | 231 | లేవు | లేవు | లేవు | లేవు |
| 12 | 231 | పట్టా | మెట్ట | 0.15 | వన్య తండ్రి బిచ్యా(0.15)<br>వి.రాజేష్ తండ్రి రేద్య<br>వి.రవి తండ్రి రెడ్యా<br>వి.జంబులి భర్త చంద్య<br>జె.నర్సింగ్ తండ్రి జె.తుల్య<br>జె.రమేష్ తండ్రి తుల్య<br>జె.చంద్రసింగ్ తండ్రి జె. తుల్య<br>జె.పుల్య తండ్రి గోప్య<br>జె.శంకర్ తండ్రి హమ్లు<br>జె.ఈశ్వర్ తండ్రి హంమ్ల<br>జె.బద్రు తండ్రి హంమ్ల<br>వి.శక్రియా తండ్రి మూన్య | 262 | 235 | 232 | 230 | లేవు | లేవు | లేవు | లేవు |
| 13 | 245 | పట్టా | మెట్ట | 0.05 | గోప్య తండ్రి బద్య(0.05)<br>వి.జనార్ధన్ నాయక్ తండ్రి వి.రాంచందర్ నాయక్<br>వి.ఉమాపతి తండ్రి వి.భీక్య<br>వి.రాజు తండ్రి మాద్య<br>వి.శ్రీను తండ్రి గోప్య<br>వి.శంకర్ తండ్రి లక్మణ్<br>వి.తిరుపతి తండ్రి జోద్య<br>వి.మాద్య తండ్రి వి.చంద్య<br>వి.సోనా భర్త వి.తిరుపతి<br>వి.లక్ష్మపతి తండ్రి సీత్య | 244 | 249 | 246 | 243 | లేవు | లేవు | లేవు | లేవు |
| | మొత్తము | | | ఎ.16.19గుం | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు / ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియ నందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/-
స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ.సే)
యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి.,
నాగర్‌కర్నూల్


సం/-
అదనపు కలెక్టరు,
నాగర్‌కర్నూల్

సం/-
జిల్లా కలెక్టర్,
నాగర్‌కర్నూల్

DIPR RO.No.20/LA/PP/Advt/Pub/2025-26

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
12 ఏప్రిల్ 2025
తెలంగాణ

# వక్ఫ్ సవరణ చట్టాన్ని ఎందుకు వ్యతిరేకించాలి?




భారతదేశంలోని అతి పెద్ద మైనారిటీలు ముస్లింలపై దాడులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్, బీజేపీ కూటమి మరో ఘర్షణాత్మక చర్యకు పాల్పడింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణను ముస్లిం సమాజం నుంచి తీసివేసి ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకెళ్లే దిశగా, పార్లమెంటులో వక్ఫ్ సవరణ చట్టం – 2025 బ్రూటల్ మెజారిటీతో ఆమోదింపజేశారు. దీనికి "యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్, ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ యాక్ట్" అనే పేరు పెట్టినప్పటికీ, ఇందులో నిబంధనల ధ్యేయం ముస్లిం సమాజ సాధికారతను పెంచడం ఎంత మాత్రం కాదు. వారిని మళ్లీ నిర్వీర్యం చేస్తూ వారి సంపత్తి పై ముస్లియేతరుల పెత్తనం చెలాయించటమే అసలు ఉద్దేశం.

ఇంతకుముందు 1995 చట్టం (2013 సవరణతో సహా) ప్రకారం వక్ఫ్ బోర్డులో 11 మందిలో 3 మందిని మాత్రమే ప్రభుత్వం నామినేట్ చేయవచ్చు. మిగతా సభ్యులు ముస్లిం సమాజం నుంచే ఎన్నిక కావాలి. కానీ కొత్త చట్టం ప్రకారం అందరు సభ్యులను ప్రభుత్వం నామినేట్ చేయవచ్చు. అంతేకాదు, ప్రతి రాష్ట్ర వక్ఫ్ బోర్డులో కనీసం ఇద్దరు ముస్లింయేతరులను చేర్చాల్సిందిగా నిబంధన పెట్టారు. ఈ విధంగా ముస్లింలే పాలించాల్సిన మత సంపత్తులపై ఇతరులకు అధికారం కల్పించి మత స్వాతంత్ర్యాన్ని దూరం చేయడం కనపడుతుంది.

ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 26 కు విరుద్ధం. ఈ ఆర్టికల్ ప్రకారం, ప్రతి మతసంఘం తమ మతపరమైన వ్యవహారాలను నిర్వహించుకునే హక్కును కలిగి ఉంటుంది. తమ మత ఆస్తులను కలిగి ఉండే, నిర్వహించే స్వేచ్ఛ ఉంది. కానీ కొత్త చట్టం ప్రకారం బోర్డు సభ్యుల్లో కేవలం నలుగురు మాత్రమే ముస్లింలు ఉండాలనే నిబంధన ఉంది. అంటే మిగిలిన 7 గురు ఇతర మతాలవారు అయ్యే అవకాశం ఉంది. దీని వల్ల ముస్లిం సభ్యుల అభిప్రాయాలను పక్కన పెట్టడం సులభమవుతుంది.

బీజేపీ ప్రభుత్వం "సాధికారత, సమర్థత, అభివృద్ధి" అనే పేర్లతో చట్టాన్ని సమర్థించుకుంటోంది. కానీ ఇదే సమర్థత ఇతర మతాల ఆలయాల నిర్వహణకు ఎందుకు అవసరం లేదు? తమిళనాడులో దేవస్థానాలు మరియు మతాలకు 4.78 లక్షల ఎకరాలు, ఆంధ్రప్రదేశ్‌లో 4 లక్షల ఎకరాలు ఉన్నప్పటికీ, అవి ఎవరి ఆధ్వర్యంలో నడుస్తున్నాయో, వాటి నిర్వహణలో మైనారిటీల స్థానమేమిటో అన్నది ఎవరూ ప్రశ్నించరు. అయితే ముస్లింలు నిర్వహించే వక్ఫ్ ఆస్తులపైనే మాత్రం కేంద్రం దృష్టి పెట్టడం బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరిత చర్యగా ముస్లింలు భావిస్తున్నారు.

వక్ఫ్ అంటే ముస్లింలు ధార్మిక లేదా సేవా కార్యక్రమాల నిమిత్తం ఇచ్చిన దానాలు. ఇవి మసీదు, దర్గా, ఇమామ్‌బారా, గ్రేవ్‌యార్డ్, ఇద్గా, విద్యా సంస్థలు, దుకాణాలు, భూములు వంటి వాటిని కలిగి ఉంటాయి. సచార్ కమిటీ ప్రకారం, వక్ఫ్ ఆస్తుల విస్తీర్ణం 6 లక్షల ఎకరాలకు పైగా ఉంటుంది. కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకారం, 3.56 లక్షల వక్ఫ్ ఎస్టేట్లు, 8.72 లక్షల స్థిర ఆస్తులు, 16,716 చర ఆస్తులు ఉన్నాయి. ఇవన్నీ 32 వక్ఫ్ బోర్డుల ద్వారా నిర్వహించబడుతున్నాయి.

ఈ సంపద ప్రభుత్వ కబంధహస్తాల్లోకి వెళ్లడానికి మార్గం వేసేందుకు, కొత్త చట్టం ప్రకారం, ఏ ఆస్తి వక్ఫ్ ఆస్తి అనేది నిర్ణయించే అధికారం జాయింట్ సెక్రటరీ స్థాయి, పై ఉన్న అధికారికి అప్పగించారు. వక్ఫ్ సర్వే కమిషనర్ స్థానంలో కలెక్టర్‌ను నియమించారు. ట్రిబ్యూనల్ తీర్పు కూడా ఇప్పుడు తుదితీర్పుగా ఉండదు. ఇకపై హైకోర్టుకు వెళ్లాల్సి ఉంటుంది. ఇది వక్ఫ్ ఆస్తులను అనేక సంవత్సరాలు ఎటూ తేల్చకుండా చట్టపరమైన వ్యాజ్యాల్లో కోర్టుల చుట్టూ తిప్పడమే లక్ష్యంగా ఉందన్నమాట. అలాగే 12 సంవత్సరాల పాటు వక్ఫ్ ఆస్తిని ఆక్రమించిన వారి మీద కేసులు వేయరాదని నిబంధన కూడా పెట్టారు. కానీ ఇదే నిబంధన హిందూ దేవస్థానాలకు మాత్రం వర్తించదు. ఇది స్పష్టంగా ద్వంద్వ న్యాయాన్ని సూచిస్తోంది.

బుద్ధ గయా ఆలయ చట్టం కింద బౌద్ధమతాన్ని ప్రాతినిధ్యం వహించాల్సిన ఆలయ నిర్వహణలో హిందువుల మెజారిటీని కల్పించడం, చర్చిలపై పెత్తనం చెలాయించటంపై "ఆర్గనైజర్" అనే ఆంగ్ల పత్రికలో వచ్చిన వ్యాసం, వక్ఫ్ ఆస్తులపై ప్రభుత్వ ఆకాంక్ష – ఇవన్నీ కలిపి చూస్తే మైనారిటీల మత వ్యవహారాల పై కేంద్ర ప్రభుత్వమే కుట్ర పూరితంగా ప్రణాళికాబద్ధమైన దాడి చేస్తోందని అర్థమవుతుంది.

ఆరెస్సెస్–బీజేపీ ముస్లింలపై ఆర్థిక, భౌతిక, మతపరమైన దాడులు మాత్రమే కాకుండా, వారి స్థలాలను ఆక్రమించి, న్యాయపరంగా నిర్లక్ష్యం చేసి, మత స్వాతంత్ర్యాన్ని హరించడంలో నిమగ్నమై ఉంది. ఇది ఒక విధంగా మైనారిటీలపై పూర్తి స్థాయిలో దాడికే నిదర్శనం. వారి బజార్లు, షాపులు, ఆహారపు అలవాట్లపై దాడులు చేయడం వంటి చర్యలకు ఇది చట్టపరమైన రూపం. ఇది ముస్లిం వ్యతిరేకత అనే భావనకే మారుపేరుగా తయారవుతోంది.

ఇంత తీవ్రమైన చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించడానికి జేడీయూ, టిడిపి, ఆర్ఎల్డీ, ఎల్జేపీ–ఆర్వీ,జనసేన వంటి పార్టీలు సహకరించాయి. స్వయంగా తమ పార్టీలు సెక్యులర్ అంటూనే బీజేపీ మతతత్వ పార్టీకీ అవి స్వార్థం కోసమే సహకరించాయి. అధికారమే లక్ష్యంగా వీరు తమ పార్టీ సెక్యులర్ సిద్ధాంతాలకు విరుద్ధంగా, బీజేపీ ప్రభుత్వానికి అనుకూలంగా తమ ఓటు వేయడం ద్వారా సహకరించారు. వీరి అప్రజాస్వామిక ప్రవర్తనను భవిష్యత్ తరాలు మర్చిపోవు. తగిన సమయంలో వాటికి గుణపాఠం చెబుతాయి.

ఈ విధమైన చట్టాలను లౌకిక వాదులు, ముస్లిం సమాజం శాంతియుతంగా, చట్టబద్ధంగా ఎదుర్కోవడం అవసరం. ముస్లింలపై జరుగుతున్న ఈ దాడి కేవలం ఆస్తులపై మాత్రమే కాకుండా వారి మత మౌలిక హక్కులపై కూడా జరుగుతున్నదిగా గుర్తించాలి. ఇది మైనారిటీలను మరింత ఒంటరితనానికి గురిచేసే ప్రయత్నం. అందుకే అన్ని ప్రజాస్వామ్య, ప్రగతిశీల, సెక్యులర్ శక్తులు కలిసికట్టుగా ఉద్యమించాలి. దేశవ్యాప్తంగా ఈ చట్టం గురించి ప్రచారం చేసి, శాంతి యుతంగా నిరసనలు చేపట్టి ఈ చట్టాన్ని కోర్టుల్లో న్యాయం ,ధర్మం ప్రకారం ధీటుగా ఎదుర్కొనాలి. హిందుత్వ ఫాసిస్టు దాడిని లౌకిక వాదులు అడ్డుకోవాల్సిన సరైన సమయం ఇదే!



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.

# అమెరికా వర్సెస్ చైనా నవ్వులాట!



అమెరికా వర్సెస్ చైనా టారిఫ్‌ల లొల్లి భయమా.. లేక నవ్వులాటనా అనే పరిస్థితి ఏర్పడింది. ప్రపంచంలో 90 రోజుల దాకా చైనా తప్ప అన్ని దేశాలకు సుంకం 10 శాతమే వేసాడు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. చైనాకు 145 శాతం వేసాడు. ఇక చైనా 85 నుంచి 125 శాతం అమెరికా వస్తువుల మీద సుంకం వేసింది. చూసారా.. తమాషా! దీని వల్ల భారత్ కు లాభం జరుగుతున్నదని, కొందరు కేంద్ర ప్రభుత్వం లోని నేతలు సంకలు గుద్దుకుంటున్న పరిస్థితి ఉంది.

**ఇదీ మన తెలివి :**

ఇదంతా చూస్తూ ఉంటే ఇప్పుడు మన వాళ్ళ అధిక తెలివి తేటలు బయట పడుతున్నాయి. అమెరికా ఇండియాను ఎన్ని మాటలు అన్నా మౌనంగా ఉన్న ఫలితం ఇదని అనడం ఆశ్చర్యంగా ఉంది. చైనా వల్ల ఇండియాకు లాభమే లేదు. 2015 నుంచి వ్యాపార లావాదేవీలు ఉన్నప్పటికి 2020 నుంచి విమాన ప్రయాణం లేదు. ఇప్పుడు పునరుద్ధరణ ఉంటుందట, వ్యాపార నష్టం చైనాతో ఇండియాకు పెరుగుతూనే ఉంది. అటు రష్యాతో పాటు పలు దేశాలతో కూడా వ్యాపార నష్టం ఉంది. మొబైల్ ఫోన్ వ్యాపారం చైనా ఇండియాలో 80 శాతం ఉంది. ఇండియా దీనికి పోటీగా కనీసం ఒక్క మాన్యుఫాక్చరింగ్ బిజినెస్ చేయలేక పోయింది. చైనా మన భూభాగం ఆక్రమణ సంగతి చూడండి అంటూ చాలా కాలంగా విపక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మొత్తుకుంటున్నా చడిచప్పుడు లేదు. ప్రతీ ఏడాది చైనా నుంచి ప్రపంచంలో ముఖ్యంగా ఆసియా లో 70 కోట్ల మంది పర్యాటకులుగా ప్రతి ఏడు వెళుతూ ఉంటారు. ఇండియాకు ఇందులో మూడున్నర లక్షల మంది కూడా రావడం లేదు మాల్దీవ్, శ్రీలంక లకు భారీగా చైనా నుంచి పర్యాటకులు వెళుతూ ఉంటారు మేకిన్ ఇండియా, స్కిల్ ఇండియా అన్నీ కూడా తుస్సు మంటున్నాయి . సొంత మ్యానుఫ్యాక్చరింగ్ తగ్గింది.

**16% దాటని మ్యాను ఫ్యాక్చరింగ్ :**

సొంత మ్యానుఫ్యాక్చరింగ్ 25% పెరిగితే తప్ప ఇండియాకు ప్రయోజనం ఉండదు. ఈ 11 ఏండ్ల బిజెపి పాలనలో మ్యానుఫ్యాక్చరింగ్ కనీసం 16% కూడా దాటలేదు. ఇలాంటి పరిస్థితుల్లో విదేశీ వ్యాపారంలో ఇండియా వెనుకబడి పోయిందనే భావించవచ్చు ప్రపంచ మార్కెట్ను గట్టిగా క్యాప్చర్ చేసి లాభాలు సాధించే ఒక్క మ్యానుఫ్యాక్చరింగ్ కూడా అభివృద్ధి కాలేదు. కేవలం మాటల ప్రభుత్వంగా కేంద్రం మిగిలిపోయింది ఉద్యోగాలు లేవు ధరల పెరుగుదల ఆకాశాన్ని అందుతుంది పేదరికం అసమానతలు భారీగా పెరిగిపోయాయి.

**అవినీతి పెరిగింది :**

అవినీతి కార్యకలాపాలు అంతులేకుండా ఉంటున్నాయి. ఏమైనా మసీదులు దర్గాల కింద మందిర్లను వెతకడం ముస్లింల క్రిస్టియన్ల వెంట పడడం హిందూ ముస్లిం రాజకీయాలతో పబ్బం గడపడం రాందేవ్, గుర్మిత్, దీరేంద్ర లాంటి దొంగలకు అండదండగా ఉంటూ రావడం తప్ప చేసేది ఏమీ లేదు చివరికి దేశానికి బుక్కెడు బువ్వ పెడుతున్న ఎంతో అంతో రెవెన్యూ సాధించి పెడుతున్న రైతన్నలకు కనీసం మద్దతు ధర కూడా ఇవ్వలేని ప్రభుత్వంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఉన్నది.

**నోట్ల రద్దుతో ఏం సాధించారు :**

నోట్ల రద్దు వల్ల నల్లధనం బయటికి తీసుకొచ్చిడేమో గాని మరింత పెట్టుబడిదారులకు నోట్ల రద్దుచేసి చేయూతనిచ్చినట్లు అయిపోయింది. దేశంలో నోట్ల రద్దు కారణంగా చిన్న బలమైన వ్యాపారులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడింది. లక్షలాది చిన్న చిన్న వ్యాపారాలు మొత్తం మూతపడ్డాయి. ఇదే సాధించిన ప్రోగ్రెస్ ఇలాంటి సందర్భాలలో విదేశీ నీతి కూడా ఏమంతా సంతృప్తికరంగా లేదు. మనం నోరు తెరవక పోవడం వల్ల మనకు లాభం జరిగిందని చంకలు గుద్దుకుంటే ప్రయోజనం ఏమీ లేదు.

**వర్తమానంలోకి రండి :**

చైనాతో అయినా ఇంకా ఏ దేశంతో అయినా వ్యాపార లావాదేవీలలో నష్టాలు తగ్గించుకునే మార్గం వెతకాలి. పదేపదే పాస్ట్ టెన్స్ లకు పోయి ప్రెసెంటెన్స్ ను మర్చిపోతే జనం ముందు బెకారైపోయే పరిస్థితి ఉంటుంది. అంటే అతిశయోక్తి కాదు ఏమైనా దేనికైనా కారణం దివంగత మాజీ ప్రధానులు నెహ్రూ ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ మన్మోహన్ సింగ్ అనుకుంటూ పాపాలు అంతా వారి మీద నెట్టే ప్రయత్నం జరుగుతున్నది. ముందు వర్తమానం చూడండి పీఎం మోడీజీ.



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

## వాణిజ్య యుద్ధం!



కాదేదీ 'వ్యాపారాని'కనర్హం
నేడు ప్రపంచమంతావ్యాపారం
లోగుట్టు 'ట్రంప్'కెరుక
టారిఫ్ లతో'మార్కెట్లు'కుదేల్
అదురు బెదురు మార్కెట్లు
ప్రపంచవ్యాపార నాయకులు
ఆయుధాలవ్యాపారి 'పెద్దన్న'
పెద్దన్నను కాదంటే యుద్ధం
యుద్ధంతో మార్కెట్ల పతనం
పతనం దిశగా ప్రపంచం
వ్యాపారప్రపంచానికి హద్దుల్లేవ్
ఇది కార్పొరేట్ల ప్రపంచం
సామాన్యప్రజలంతా'పావులు'
పావుల్ని కదిపే నాయకులు
నాయకులవెనుక కార్పొరేట్లు
జీవితాలు 'చదరంగం' ఆట
ఈ ఆట ముగించాలన్నా
ఇంకా కొనసాగించాలన్నా
ట్రంప్ చేతిలో'రాజు మంత్రి'
ఇది ఒక వాణిజ్య యుద్ధం

తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్

# గవర్నర్లు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలి



రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించే బిల్లులకు సంబంధించి గవర్నర్ల పాత్రపై సుప్రీంకోర్టు ఇటీవల కీలకమైన తీర్పుని వెలువరించడం శుభపరిణామం. అసెంబ్లీ ఆమోదించిన పదికి పైగా బిల్లులను గవర్నర్ ఆర్.ఎన్.రవి అడ్డుకుంటూ నిరవధికంగా జాప్యం చేస్తున్నారని తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా బిల్లులను గవర్నర్ నిరవధికంగా నిలిపివేయడం రాజ్యాంగ విరుద్ధం అని, గవర్నర్ చర్య చట్టవిరుద్ధం మరియు ఏకపక్షం అని జస్టిస్ జె.బి పార్దివాలా మరియు జస్టిస్ ఆర్.మహదేవన్ లతో కూడిన ధర్మాసనం కీలకమైన తీర్పుని వెలువరించడం విశిష్టమైన ప్రాధాన్యతని సంతరించుకుంది. 'ఇది తమిళనాడుకే కాదు, అన్ని భారతీయ రాష్ట్రాలకు పెద్ద విజయం. రాష్ట్రాలకున్న లెజిస్లేటివ్ హక్కులను పునరుద్ఘాటించే తీర్పు. కేంద్ర ప్రభుత్వం నామినేట్ చేసిన గవర్నర్లు విపక్ష పాలిత రాష్ట్రాల్లో ప్రగతిశీల లెజిస్లేజివ్ సంస్కరణలను అడ్డుపడే సంస్కృతిని ఈ తీర్పు నిలువరించింది' అని తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ ఈ తీర్పును చారిత్రాత్మకమైన తీర్పుగా అభివర్ణించడం గమనార్హం. ఏది ఏమైన నూ 'ఈ తీర్పు గవర్నర్ల అప్రజాస్వామిక విధానాలకు అడ్డుకట్ట వేయనుంది' అని నిస్సందేహంగా చెప్పవచ్చు.

స్వాతంత్ర్య భారతదేశంలో నాటి నుండి నేటి దాకా కొన్ని రాష్ట్రాల్లోని గవర్నర్లు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించకుండా తమ ఇష్టారాజ్యంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపై పెత్తనాలు సాగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఒక రకంగా సమాంతర ప్రభుత్వాలని నడిపిస్తున్నారు. ఆ విధంగా వ్యవహరించే ఆయా గవర్నర్ల రాజకీయ ఆధిపత్య ధోరణులు ప్రజాస్వామ్యంలో ఏమాత్రం సహేతుకం కావు. అంతిమంగా గవర్నర్ల అప్రజాస్వామిక విధానాలు ప్రజాస్వామ్య మనుగడకు తీవ్ర ప్రతిబంధకాలుగా నిలువనుండడం విచారకరం. ఇలాంటి సంకుచిత పరిస్థితుల్లో గవర్నర్ల విధి విధానాలపై అడపాదడపా చర్చలు జరుగుతూనే ఉన్నాయి. గవర్నర్లు తమ అధికారాన్ని ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు అనేక సందర్భాలలో వెలువెత్తుతూనే ఉన్నాయి. గవర్నర్ వ్యవస్థ రాజ్యాంగబద్ధమైనదే అయిననూ కూడా ఆయా గవర్నర్లు రాజ్యాంగానికి అతీతంగా ఆయా రాజకీయ పార్టీలకు అనుకులంగా వ్యవహరిస్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా కొన్ని రాష్ట్రాలలోని కొందరు గవర్నర్లు అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ గవర్నర్ పదవికి తీవ్ర కళంకం తీసుకురావడం విచారకరం.

గవర్నర్ల అప్రజాస్వామిక కళంక ఘటనలను పరిశీలిస్తే గతంలో తమిళనాడు రాష్ట్రంలో పది బిల్లులను గవర్నర్ తొక్కిపెట్టిన క్రమంలో గవర్నర్ ఆర్.ఎన్.రవి మరియు ముఖ్యమంత్రి ఎం. కె. స్టాలిన్ మధ్య ఘర్షణలు మరింతగా చోటుచేసుకున్న పరిణామాలు సంభవించాయి. గతంలో ఢిల్లీలో లెఫ్టినెంట్ గవర్నర్, పశ్చిమ బెంగాల్ గవర్నర్, కేరళ గవర్నర్, పంజాబ్ గవర్నర్ మరియు తెలంగాణ గవర్నర్ మొదలైన వారు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో వైరాలు కొనితెచ్చుకున్న ఘటనలు కళ్ళముందు కదలాడుతూనే ఉన్నాయి. ఇలా ఇంకా దేశంలోని అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి విధేయులుగా వ్యవహరిస్తుండటం వల్ల తరచూ వివాదాలు చెలరేగుతున్నాయి. ముఖ్యంగా గతంలో తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై అనుసరిస్తున్న నిరంకుశ అప్రజాస్వామిక విధానాలని నిరశిస్తూ భారత కమ్యూనిస్ట్ పార్టీ (సి.పి.ఐ) చలో రాజభవన్ కార్యక్రమానికికి పిలుపు ఇచ్చి ఏకంగా 'గవర్నర్ వ్యవస్థని రద్దు చేయాలి' అని నినదిస్తూ పోరుబాట పట్టిన ఘటన ఇంకా తెలంగాణ ప్రజల కళ్ళ ముందు కదలాడుతూనే ఉంది.

'రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ కు విచక్షణాధికారం లేదు. మంత్రిమండలి సలహాలు, సూచనల మేరకే నడుచుకోవాలి. ఏదైనా బిల్లు తన వద్దకు వచ్చినప్పుడు గవర్నర్ బిల్లులకు ఆమోదం తెలపడం లేదా బిల్లులను ఆమోదించకపోవడం లేదా రాష్ట్రపతి పరిశీలనకు పంపించడం అనే మూడు ఆప్షన్లలో ఏదో ఒకదానిని తప్పనిసరిగా ఎంచుకోవాల్సి ఉంటుంది. అసెంబ్లీ ఒరిజినల్ వెర్షన్ తో పోలిస్తే బిల్లులో మార్పులు లేకపోతే రెండో సారి తన వద్దకు వచ్చిన బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలపాల్సి ఉంటుంది. గవర్నర్ ఆమోదం తెలపకుండా బిల్లులను రాష్ట్రపతికి రిజర్వ్ చేయకూడదు. రాజ్యాంగానికి, రాష్ట్ర విధాన నిర్దేశక సూత్రాలకు లేదా జాతీయ ప్రాముఖ్యత కలిగిన విషయానికి విరుద్ధంగా ఉంది అని తాను భావించే బిల్లులను మాత్రమే గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకు రిజర్వ్ చేయవచ్చు' అని ధర్మాసనం తీర్పులో ప్రముఖంగా పేర్కొనడాన్ని గమనించవచ్చు.

ఈ తీర్పు ద్వారా బిల్లుల ఆమోదానికి ధర్మాసనం నిర్ణీత కాలవ్యవధులని సూచించడం గొప్ప మైలురాయిగా నిలుస్తుంది. 'గవర్నర్లు బిల్లుకు ఆమోదం తెలపకుండా ఒక నెల గడువును కేటాయించి మంత్రి మండలి సహాయం మరియు సలహాతో రాష్ట్రపతి సమీక్షకు రిజర్వ్ చేయాలి. మంత్రి మండలి సహాయం మరియు సలహా లేకుండా బిల్లును రిజర్వ్ చేసినప్పుడు ఈ గడువు మూడు నెలలు. రాష్ట్ర అసెంబ్లీ పునఃపరిశీలన తర్వాత బిల్లును గవర్నర్కు సమర్పించినట్లయితే ఒక నెలలోపు దానిని ఆమోదించాలి. 10 బిల్లులను రాష్ట్రపతికి రిజర్వ్ చేయాలన్న తమిళనాడు గవర్నర్ అర్.ఎన్. రవి చర్య చట్టవిరుద్ధం మరియు ఏకపక్షం. ఈ బిల్లులను ఆ గవర్నర్కు తిరిగి సమర్పించిన తేదీ నుండి ఆమోదం పొందినట్లు పరిగణించబడుతాయి' అని ధర్మాసనం తీర్పుని వెలువరించడాన్ని తమిళనాడు ప్రభుత్వం సాధించిన అతి పెద్ద విజయంగా పేర్కొనవచ్చు.

గవర్నర్లు కావాలని సమస్యలు సృష్టించకుండా ప్రజాస్వామికంగా వ్యవహరిస్తే ఏవిధమైన సమస్యలు ఉత్పన్నం కానేకావు. పైగా ప్రభుత్వాలు కోర్టులకు రావలసిన అవసరం ఎంత మాత్రం ఉండదు. గవర్నర్లు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరించాలే తప్ప కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి ఏవిధంగాను విధేయులుగా వ్యవహరించకూడదు. అందువలన ఇకనైననూ ఆయా గవర్నర్లు తమ తమ రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామిక దృక్పథంతో రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాల్సిన తక్షణ కర్తవ్యం ఎంతైనా ఉంది.



జె.జె.సి.పి. బాబూరావు
రీసెర్చ్ స్కాలర్
సెల్: 94933 19690.

## నాకెందుకు!!

నిప్పుల్లో దూకిన బెంగాల్ టీచర్లు
మండు టెండను సహితం లెక్క చేయని విద్య
హక్కుల కోసం పోరాడుతున్న ఉపాధ్యాయ బృందం
వ్యవస్థ అవినీతికి బలయి పోయిన నిస్సహాయ టీచర్లు
పోలీస్ లాఠీలకు చిట్లిన ఉపాధ్యాయ దేహం
రోజుల తరబడి పోరాడుతున్న విద్య

మనిషి బాధల్ని సొమ్ము చేసుకుంటున్న రాజకీయాలు
అవినీతి మా హక్కు అని గుండెలు విరచిన వ్యవస్థ

ఇంత జరుగుతున్నా
టీచర్ల సమస్య అని గాలికి వదిలేసిన మధ్య తరగతి
మౌనం
చదువులు సాగవని గ్రహించని తలిదండ్రులు
సమాజం దిశ నిర్దేశించే టీచర్ల సమస్య వాళ్ళదేనా?
పిల్లలు చదువు కోల్పోరా?
సమాజం అస్తిత్వాన్ని కోల్పో దా ?
మనిషి లేకుండా వ్యవస్థ ఎలా?
ప్రశ్నించే సమాజం ఎక్కడ?
ఆర్ జీ కర్ ఆసుపత్రిలో దౌర్జన్యానికి ప్రశ్నించని
సమాజం
ప్రశ్నించని మేధావులు
అస్తిత్వం కోల్పోయిన ప్రజాస్వామ్యం
ప్రస్తుతం టీచర్ల సమస్య గా నిలిచింది
వ్యవస్థను ప్రశ్నించని మధ్య తరగతి మౌనం
నా సమస్య కాదు అనుకున్న మనిషి
మరింత భయంకర రూపంలో సమస్య
ఎదుర్కోవాల్సి ఉంది

సర్వమంగళ
కోల్‌కతా, 8961626848

# ప్రధాని నియోజకవర్గం.. పవిత్ర నగరంలో గ్యాంగ్ రేప్

## మహిళల భద్రతపై ప్రశ్నలు మరియు ఏఐఆర్డబ్ల్యూఓ డిమాండ్లు



వారణాసి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంటరీ నియోజకవర్గంగా పేరొంది న ఈ పవిత్ర నగరం, ఇటీవల జరిగిన గ్యాంగ్ రేప్ ఘటనతో మరింత సంచలనం సృష్టించింది. 19 ఏళ్ల బాలికపై 7 రోజుల పాటు సామూహిక అత్యాచారం జరిగిన ఈ సంఘటన, మహిళల భద్రత, పోలీసు వ్యవస్థలో అసమర్థత మరియు సమాజం లోని విలక్షణమైన సమస్యలను మరోసారి ముందుకు తెస్తోంది. అఖిల భారత విప్లవ మహిళా సంస్థ (ఏఐఆర్డబ్ల్యూఓ) ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, బాధితురాలికి న్యాయం చేయాలని, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ముందుకు వచ్చింది. ఈ ఎడిటోరి యల్ ద్వారా ఈ ఘటన యొక్క వివరాలు, దాని సమాజపరమైన పరిణామాలు మరియు అవసరమైన సంస్కరణలపై చర్చించాలనుకుంటున్నాము.

**ఘటన యొక్క ఆవేదన**

మార్చి 29న, వారణాసిలోని హుకుల్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక 19 ఏళ్ల బాలిక, క్రీడాకారిణిగా తన కలను నెరవేర్చుకోవాలని మరియు ఆర్థిక స్వావలంబన కోసం హోటల్ స్పా సెంటర్‌లో పనిచేస్తున్న సమయంలో కిడ్నాప్ కాగా, ఆమెను పాండేపూర్ లాల్‌పూర్ ప్రాంతంలోని ఒక హోటల్ మరియు కారులో 7 రోజుల పాటు సామూహిక అత్యాచారానికి గురిచేశారు. ఆమె ఫోన్‌ను హరించడం ద్వారా బయటకు సమాచారం చేరకుండా చూశారు. ఏప్రిల్ 3న ఆమె తండ్రి కూతురు తప్పిపోయిన విషయంతో ఫిర్యాదు చేయడానికి వెళ్లినా, పోలీసులు దీనిని నమోదు చేయలేదు. ఏప్రిల్ 4న మత్తు ప్రభావంలో ఇంటికి చేరుకున్న బాలిక, భయంతో ఒక రోజు తర్వాత తన తల్లికి ఈ భయానక అనుభవాన్ని వెలిబుచ్చింది. ఆ తల్లి ఏప్రిల్ 6న 12 మంది గుర్తించిన నిందితులు మరియు 11 మంది తెలియని వ్యక్తులపై ఫిర్యాదు చేసింది. ఏప్రిల్ 8న హుక్కా బార్ ఆపరేటర్ అన్మోల్ గుప్తా సహా 9 మందిని పోలీసులు అరెస్టు చేశారు, కానీ మిగతా నిందితులు ఇంకా పరారీలో ఉన్నారు.

**సమాజపరమైన వైఫల్యం**

ఈ ఘటన, వారణాసిలో మహిళలపై జరుగుతున్న హింస యొక్క ఒక భాగంగా మాత్రమే కాదు, పోలీసు వ్యవస్థలోని అసమర్థతను బహిరంగంగా ఆవిష్కరిస్తోంది. ఒక బాలిక 7 రోజుల పాటు అత్యాచారానికి గురైనా, ఆ విషయం పోలీసు పరిపాలనకు తెలియకపోవడం ఆశ్చర్యకరం. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆడపిల్లల రక్షణ కోసం కఠిన చర్యల గురించి పలుమార్లు ప్రకటనలు చేసినా, ఈ ఘటనలో ఆ హామీలు కేవలం మాటల మీదే ఆగిపోయాయని అనిపిస్తోంది. 2023లో ఐఐటి బిహెచ్‌యూ క్యాంపస్‌లో జరిగిన సామూహిక అత్యాచారం, ఐఐటి బిహెచ్‌యూలో లైంగిక వేధింపులు, ఖుషి అనే అమ్మాయి అదృశ్యం కావడం వంటి సంఘటనలు వారణాసిలో మహిళల భద్రత ఆసన్న ప్రమాదంలో ఉందని స్పష్టం చేస్తున్నాయి.

**ఏఐఆర్డబ్ల్యూఓ ఆరోపణలు మరియు డిమాండ్లు**

అఖిల భారత విప్లవ మహిళా సంస్థ (ఏఐఆర్డబ్ల్యూఓ) రాష్ట్ర సమన్వయకర్త అంజు ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, "వారణాసిలో నేరస్థులు నిర్భయంగా తిరుగుతున్నారు. ఒక బాలిక రక్తస్రావంతో బతకడానికి పోరాడుతుంటే, శాంతి భద్రత వ్యవస్థ నిద్రలో ఉంది. ప్రధాని మోడీ స్వయంగా ఈ విషయంలో జోక్యం చేసుకొని, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. ఈ సంస్థ కింది రూపంలో డిమాండ్లను ముందుకు పెట్టింది:

**నిందితుల అరెస్టు:** అన్ని నిందితులను వెంటనే అరెస్టు చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ చేపట్టి, గ్యాంగ్ రేప్ సెక్షన్‌ల కింద శిక్షలు విధించాలి.

న్యాయ సహాయం: బాధితురాలికి ప్రభుత్వ ఖర్చుతో సమర్థమైన న్యాయవాది అందించి, త్వరగా న్యాయం చేయాలి.

**పోలీసు శిక్ష:** ఫిర్యాదు నమోదు నిరాకరించిన పోలీసు సిబ్బందిని సస్పెండ్ చేయాలి.

**మానసిక, శారీరక మద్దతు:** బాలికకు అవసరమైన చికిత్స అందించి, ఆమె క్రీడా కలను నెరవేర్చేందుకు సహాయం అందించాలి.

మహిళల రక్షణ: వారణాసిలో అత్యాచార నేరాలను అరికట్టడానికి మరియు మహిళలకు భయం లేని వాతావరణాన్ని ఏర్పాటు చేయాలి.

**సమాజం మరియు ప్రభుత్వ బాధ్యత**

ఈ ఘటన, వారణాసిలోని మహిళల భద్రతపై ప్రభుత్వం ఆలస్యంగా స్పందిస్తోందనే అనుమానాలను బలోపేతం చేస్తోంది. రాజకీయ నాయకత్వం మాటల మీదే ఆగిపోతే, సమాజంలో మహిళలపై హింస ఆగదు. పోలీసు వ్యవస్థలో సంస్కరణలు, నేర నిరోధక చర్యలు, మహిళల రక్షణ కోసం సమగ్ర విధానాల అవసరం ఉంది. ఏఐఆర్డబ్ల్యూఓ ఈ సమస్యను రాజకీయ దృష్టిలో కాకుండా, మానవ హక్కుల దృక్కోణంలో చూసి పోరాడుతోంది. ప్రభుత్వం ఈ డిమాండ్లను తక్షణం అమలు చేయకపోతే, సమాజంలో మరింత అసంతృప్తి తలెత్తే అవకాశం ఉంది. వారణాసిలో ఈ బాలికపై జరిగిన అత్యాచారం కేవలం ఒక సంఘటన కాదు, మహిళల భద్రత గురించి మన సమాజం, పాలనా వ్యవస్థలపై ఆలోచించే సమయం వచ్చిందని సూచిస్తోంది. ఏఐఆర్డబ్ల్యూఓ యొక్క డిమాండ్లు, బాధితురాలికి న్యాయం జరగాలని, ఆమె కలలను మరలా పునరుద్ధరించే ఒదుకు సహాయం అందించాలని ఆకాంక్షిస్తున్నాయి. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ సంక్షోభాన్ని సమర్థ వంతంగా అధిగమించాలని, మహిళల రక్షణ కోసం శక్తివంతమైన చర్యలు తీసుకోవాలని ఈ ఎడిటోరియల్ ద్వారా పిలుపునిస్తున్నాము.



అంజు
రాష్ట్ర సమన్వయకర్త
అఖిల భారత విప్లవ మహిళా సంస్థ
(ఏఐఆర్‌డబ్ల్యుఓ) ఉత్తరప్రదేశ్

# జర్నలిస్టుల హక్కులకు టీడబ్ల్యూజేఎఫ్ అహర్నిశలు పోరాటం

- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య
- టిడబ్ల్యూజేఎఫ్‌లో 200 మంది జర్నలిస్టుల చేరికలు



**షాద్‌నగర్, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** జర్నలిస్టుల సమస్యలపై (టిడబ్ల్యుజేఎఫ్) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ భవిష్యత్తులో పెద్దఎత్తున జర్నలిస్టులను ఏకతాటిపై తీసుకొచ్చి బలమైన ఉద్యమం నిర్వహించబోతుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య అన్నారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ఎస్ఎన్ గార్డెన్ లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సైదులు జిల్లాకు సంబంధించిన కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టులో భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సోమయ్య, బసవ పున్నయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టిడబ్ల్యూజేఎఫ్ ఎల్లవేళలా అహర్నిశలు పోరాడుతుందనీ అన్నారు. గత ప్రభుత్వం లాగానే ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరిస్తుందని అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ప్రత్యేక రక్షణ చట్టం హెల్త్ కార్డులు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కష్టపడే మనస్తత్వం ఉన్న సభ్యులను సంఘం కాపాడుకుంటుందని భవిష్యత్తులో ప్రభుత్వాలు వ్యవరిస్తున్న తీరుపై పెద్ద ఎత్తున బలమైన ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

### టిడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదుకు భారీ స్పందన

టిడబ్ల్యూజేఎఫ్ నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఐజేయు, 143 నుండి ఫెడరేషన్ యూనియన్ లో చేరడానికి మంచి స్పందన లభించింది. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం సాధన కోసం టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జర్నలిస్టుల హక్కుపై పోరాడుతున్నందుకే ఈ భారీ స్పందన రావడానికి కారణమైందని అన్నారు.ఆ రెండు యూనియన్లకు చెందిన వివిధ నియోజకవర్గాలు, మండలాల పలువురు జర్నలిస్టులు ఆయా సంఘాలకు రాజీనామా చేసి టిడబ్ల్యూజేఎఫ్ లో దాదాపు 200 మందికి పైగా చేరారు ఐఎఫ్ డబ్ల్యుజె జాతీయ కార్యదర్శి పులిపలుపుల నేషనల్ కౌన్సిల్ మెంబర్ బి. దేవేందర్ జిల్లా కమిటీ సభ్యులు మల్లేష్ నరేష్ నరసింహారెడ్డి ఆంజనేయులు అలుగొండ శ్రీనివాస్ లక్ష్మణ్ పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు. టియూడబ్ల్యూజే ఐజేయు, 143 సంఘాల నుండి రాజీనామా చేసి చేసిన వారిలో రంగారెడ్డి జిల్లా వార్త స్టాఫ్ రిపోర్టర్ రఘుపతి, సూర్య దినపత్రిక జిల్లా రిపోర్టర్ గణేష్, దిశా రిపోర్టర్ సురేష్ లతో పాటు జిల్లావ్యాపితంగా సుమారుగా రెండు వందల మంది జర్నలిస్టులు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ సంఘంలో చేరారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**శామీర్‌పేట, ఏప్రిల్ 11 (జనం సాక్షి) :** కీసర రెవెన్యూ డివిజన్ పరిధిలోని 389 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. శామీర్‌పేట మండల పరిధిలోని ఎస్ ఎన్ ఆర్ పుష్ప కన్వెన్షన్ హాల్లో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఘట్కేసర్ 116 మంది, కాప్రాలో 36 మంది, మేడ్చల్ 52 మంది, మూడు చింతలపల్లిలో 25 మంది, మేడిపల్లిలో 102 మంది, శామీర్‌పేట 58 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్, పీర్జాదిగూడ నగరపాలక సంస్థ మాజీ మేయర్ అమర్ సింగ్, మేడ్చల్ మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింలు యాదవ్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన

- మూడు వందలకు పైగా పాల్గొన్న నిరుద్యోగులు



**తాండూరు, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** సాంఘిక సంస్కర్త విద్యా ప్రదావి మాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని గ్లోబల్ యువతరం ఫౌండేషన్ మరియు బీసీ సంఘం ఆధ్వర్యంలో తాండూర్ పట్టణంలోని సింధు జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళా కు విశేష స్పందన లభించింది. హైదరాబాద్ కు చెందిన పది మల్టీ నేషనల్ కంపెనీల(టెక్ మహీంద్రా, ఎబుక్కాస్, అపోలో ఫార్మసీ, శ్రీరామ్ చిట్స్, విజయ దయాగ్నొస్టిక్, మెడిప్లస్, ముత్తూట్ ఫైనాన్స్, మార్వెల్ బయోకేం, ఫెడరల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) హెచ్ఆర్లు కోఆర్డినేటర్లు, పాల్గొన్నారు .తాండూరు మరియు చుట్టుపక్కల ప్రాంతం నుండి దాదాపుగా 300 పైగా నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. 86 మందికి పైగా నిరుద్యోగులకు వివిధ కంపెనీల్లో జివైఎఫ్ మరియు బీసీ సంఘం ప్రతినిధులు నియామక పత్రం అందజేశారు.మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి మెగా జాబ్ మేళాను ప్రారంభించిన బీసీ జాతీయ కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్ కందుకూరి రాజ్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలేని ఆదర్శంగా తీసుకొని యువతకు జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని కంపెనీలతో జాబ్ మేళాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ యువతరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మంబాపూర్ విజయేందర్ ,కార్యదర్శి అరుణ్ రాజ్, అంబేద్కర్ కళాశాల కరస్పాండెంట్ రంగారావు, ప్రముఖ వ్యాపారవేత నితిన్ సోమని, రాష్ట్ర బీసీ నాయకులు సయ్యద్ సుకూర్, చీఫ్ రిక్రూట్మెంట్ ఆఫీసర్ వై . రమేష్ , విద్యావంతులు పర్యాద రామకృష్ణ, బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలు అనిత, ఉపాధ్యక్షురాలు మంజుల, కార్యదర్శులు లక్ష్మీ నరసమ్మ, విజయలక్ష్మి, బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, పెద్దముల్ తాండూర్ యాలాల్ మండల అధ్యక్షులు శ్రవణ్ కుమార్, బసంత్ కుమార్, లక్ష్మణ చారి, బషీరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగదీశ్వర్, యూత్ ప్రజెంట్ సిద్దార్థ గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ బసవరాజ్, యువ నాయకులు గౌతమ్ రాజ్, గిర్జాపురం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తాం
- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**మర్పల్లి, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** మారుమూల గ్రామాలను అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో 5.61 కోట్ల వ్యయంతో చేపట్టిన సి.సి.రోడ్లను, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కొంశట్ పల్లి 38 లక్షలు, మొగిలిగుండ్ల 18 లక్షలు, పట్లూర్ 75 లక్షలు, ఘణపూర్ 18 లక్షలు, జంషెడ్ పూర్ 8 లక్షలు, రాంపూర్ 10 లక్షలు, మర్పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు లో 50 లక్షలు, మర్పల్లిలో 125 లక్షలు, కోత్లాపూర్ 40 లక్షలు, సిరిపురం 40 లక్షలు, నర్సాపూర్ 18 లక్షలు, గుండ్ల మర్పల్లి 38 లక్షలు, పిల్లిగుండ్ల 18 లక్షలు, నర్సాపూర్ తాండా 16 లక్షలు, దార్గులపల్లి 16 లక్షలు, బిల్కల్ 21 లక్షలు, మల్లిఖార్జునగిరి 18 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ... గ్రామాల్లో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించుకుందామని, ప్రతి గ్రామంలో అనుసంధాన రోడ్లతో పాటు రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు వీలుగా రోడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేయడం ఎంతగానో ఉపయోగం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే నిరుద్యోగ యువతకు ఉపాధితో పాటు ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను పూరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ పర్యటనలో భాగంగా రామాపూర్ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి గర్భిణీ, బాలింతలకు, చిన్నారులకు ఇచ్చే పోషక పదార్థాలను స్పీకర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ప్రవీణ్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, తహసిల్దార్ మునీరుద్దీన్, ఎంపీడీవో రాజ మల్లయ్య, ఎంపీ ఓ లక్ష్మీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్ యాదవ్, రాముల యాదవ్, సుభాష్ యాదవ్, కొండల్ రెడ్డి, రవీందర్, రాచన్న, శేఖర్ యాదవ్, రామేశ్వర్, దివాకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలు, వడగండ్లతో రైతులకు తీవ్ర నష్టం

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి



**కొండాపూర్, ఏప్రిల్ 11 (జనం సాక్షి) :** రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాల తోపాటు వడగండ్లు పడడంతో రైతులకు తీవ్ర నష్టం కలిగిందని వారిని ఆదుకోవాలని సిపిఐ అనుబంధ రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని మారేపల్లి అనంతసాగర్ లో పంట నష్టాన్ని శుక్రవారం పరిశీలించారు. అనంతసాగర్ లో 70 ఎకరాలు, మారేపల్లి లో 100 ఎకరాల పంట నష్టం జరిగినట్లు తెలిపారు. ఎకరాకు 50 వేల చొప్పున పంట నష్టపరిహారాన్ని అందించాలని కోరారు.

## విద్యా విప్లవానికి మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



**హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** మహాత్మా జ్యోతిరావు పూలే విద్యా విప్లవానికి మార్గదర్శిగా నిలిచారని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమీషనర్ ఇలంబర్తి జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... మహాత్మా జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాలకు విద్య, స్వాభిమానం అందించేందుకు చేసిన కృషి చిరస్మరణీయమైనదన్నారు. సమాజ మార్పు విద్య ద్వారానే సాధ్యమవుతుందని దారి చూపించిన మహనీయుడని అన్నారు. వారు సమాజానికి అందించిన సేవలను ఆమె కొనియాడారు. జ్యోతిబా పూలే భారతీయ సమాజంలో సమానత్వానికి, విద్యా హక్కులకు బాసటగా నిలిచిన వ్యక్తి అని, మహిళలు, దళితులు, అణగారిన వర్గాలకు విద్య అందించాలనే దృఢ సంకల్పంతో ఆయన స్థాపించిన తొలి బాలికల పాఠశాల భారతీయ సమాజ పునర్నిర్మాణానికి మైలురాయిగా నిలిచిందన్నారు. ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉండాలని అన్నారు. నేటి యువత ఆయన ఆశయాలతో ముందుకెళ్లాలన్నారు.కమీషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ... జ్యోతి రావు పూలే మహిళా విద్యకు పునాదులు వేసిన మహనీయుడని, అన్ని వర్గాల సమానత్వం కోసం పోరాడిన ఆయన సేవలు నేటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు. పూలే విద్యావేత్తగా, సంఘ సంస్కర్తగా, రచయితగా, రైతుల హక్కుల కోసం పోరాడిన యోధుడిగా భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. సమాజాన్ని చైతన్యవంతం చేయాలన్న ఆయన సంకల్పాన్ని కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు వేణుగోపాల్, గీతా రాధిక, చీఫ్ ఇంజనీర్ రత్నాకర్, సిపిఆర్ఓ మహమ్మద్ ముర్తుజా అలీ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని పూలే చిత్రపటానికి పుష్పాంజలి అర్పించారు.

## శ్రీబావిగి భద్రేశ్వర జాతర ఉత్సవాలకు పక్కా ఏర్పాట్లు చేయండి

- సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్



**తాండూరు, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** శ్రీ బావిగి భద్రేశ్వర జాతర ఉత్సవాలకు పక్కా ఏర్పాట్లు చేయాలని సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ పేర్కొన్నారు.ఈనెల 15 నుంచి ప్రారంభమవు తున్న శ్రీభావిగి భద్రేశ్వర జాతర ఉత్సవాలను దృష్టిలో పెట్టుకొని శుక్రవారం పట్టణంలో ని సబ్ కలెక్టర్ కార్యాలయంలో జాతర ఉత్సవాల ఏర్పాట్లపై ప్రభుత్వ శాఖల అధికారులో సమీక్ష సమావేశం నిర్వహించారు.భద్రేశ్వర జాతర ఉత్సవాలలో ప్రధాన ఘట్టాలు అయిన రథోత్సవం, లంకాదహనం వేడుకలలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే రెవెన్యూ, మున్సిపల్ శాఖల తరుపునుంచి ఏర్పాట్లు చేయాలన్నారు. జాతరలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జాతరలో మద్యం అమ్మకాలు జరగకుండా ఎక్సైజ్ శాఖ దృష్టిసారించాలన్నారు. జిల్లా ఆసుపత్రి నుంచి జాతరలో ప్రజల కోసం వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు. పశువుల సంతలో పశువైద్య అధికారులు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు.తాండూరు పరిసర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ఆర్టీసీ నుంచి రవాణా సర్వీసులు అందించాలన్నారు. జాతరలో విద్యుత్ సమస్యలు రాకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జాతర ఉత్సవ కమిటి సభ్యులు జాతర ప్రశాంతంగా జరిగేలా సౌకర్యాలు, సదుపాయాలు కల్పించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, భద్రేశ్వర ఆలయ కమిటి చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్, తహసీల్దార్ తారాసింగ్, పట్టణ సీఐ సంతోష్ కుమార్, జిల్లా ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్.ఆనంద్ గోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటి కార్యదర్శి శ్రీనివాస్, వీరశైవ సమాజం అధ్యక్షులు ఆర్.బస్వరాజ్, మున్సిపల్, ఫారెస్టు, దేవాలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## వసతి గృహాలలో పని చేస్తున్న కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలి



**గద్వాల్ రూరల్, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** జిల్లాలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో పని చేస్తున్న కార్మికులకు పెండింగ్లో ఉన్న 5 నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారినీ సరోజకు వినతి పత్రం అందజేసిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేరు నరసింహ నాయకులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో మొత్తం 23 మంది కార్మికులు పనిచేస్తున్నారని వీరికి 5 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని కార్మికులకు నెల నెల వేతనాలు ఇవ్వకపోతే వాళ్ళ కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలని ప్రశ్నించారు. ప్రభుత్వం నేరుగా కార్మికుల ఖాతాలలో నెల నెల వేతనాలను జమ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్మికులు ఆనంద రాజు జయాకర్ గోపాల్ అనిల్ దావిద్ అనిల్ ఉప్పేర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, తుమ్మలనాగేశ్వరరావు



**నంగునూరు, ఏప్రిల్ 11 (జనం సాక్షి) :** అకాల వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లిస్తామని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నంగునూరు మండలం మండలం ముంద్రాయి, వెంకటాపూర్ గ్రామాలలో వడగళ్ల వానతో నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంట నష్టం జరిగిన వివరాలను రైతులు మంత్రులకు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... అకాల వర్షాలతో పంట నష్టపోవడం దురదృష్టకరమని అన్నారు. మూడు రోజులుగా కురిసిన అకాల వర్షం, రాళ్ల వాన మూలంగా వివిధ పంటలకు తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ లు పంట నష్ట వివరాలను పరిశీలించి వెంటనే నివేదిక అందజేయాల్సిందిగా ఆదేశించామన్నారు. సిద్దిపేట జిల్లాలో పంటలకు ఎక్కువ నష్టం జరిగిందని, తర్వాత సిరిసిల్లలో జరిగిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 24 వేల ఎకరాల్లో నష్టం జరిగిందని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పంట నష్టపోయిన ప్రతిరైతును ఆదుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి మాట్లాడుతూ... జిల్లాలో 9300 ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేయడం జరిగిందన్నారు. 6,400 ఎకరాల్లో వరి, 1,200 ఎకరాల్లో మామిడి, 1,600 ఎకరాల్లో కూరగాయల పంట నష్టం జరిగిందని చెప్పారు. సర్వే నెంబర్ల వారీగా రైతులు ఇష్ట పోయిన వివరాలను వ్యవసాయ, ఉద్యానవన అధికారులు క్షేత్ర స్థాయిలో అంచనా వేస్తున్నారని తెలిపారు. నష్ట పరిహారం కోసం ప్రభుత్వానికి పూర్తి నివేదిక ఇస్తామని వివరించారు..

# ఉపాధిహామీ పథకం పనులు క్రమబద్ధంగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 11 (జనం సాక్షి) :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు క్రమబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ హాల్ నందు ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టే పనులపై అలంపూర్ నియోజకవర్గ అధికారుల కోసం నిర్వహించిన జిల్లా స్థాయి ఒకరోజు అవగాహన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద పని రోజులు పూర్తిగా కల్పించడం ద్వారా గ్రామీణ ప్రజలకు స్థిరమైన ఆదాయం అందించి,జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా, ఉపాధిహామీ పనులు వేగంగా చేపట్టి, కూలీలను మొబలైజ్ చేసి వందరోజుల పని దినాలు కల్పించాలని సూచించారు. గత మూడు సంవత్సరాల పనుల పూర్తి వివరాలు సంవత్సరాల వారీగా, పని స్థితి తో పాటు, ప్రతి పనికి సంబంధించిన అంచనాలపై పంచాయతీ కార్యదర్శులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు.ఉపాధి పథకం కింద నిర్వహించే ఏడు రకాల రిజిస్టర్లు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, ఈనెల 20వ తేదీ నుంచి జరగనున్న ఫీల్డ్ పర్యటనల్లో వాటిని పరిశీలిస్తామని తెలిపారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఉపాధి పనులు ప్రజలకు ఉపయోగపడేలా తోటలు, రహదారులు వంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కూలీల రోజువారీ రేటు రూ.300 నుంచి రూ.307కి పెరిగిందని తెలిపారు.బాల్య వివాహాలపై ప్రజలకు అవగాహన కల్పించి నిర్మూలన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి అర్హులైనవారికి మాత్రమే అవకాశం ఇవ్వాలన్నారు.అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణకు ఈనెల 30వ తేదీ వరకు అవకాశం ఉన్నందున, సంబంధిత దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సూచించారు. వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే బోర్లు, ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు.రాజీవ్ యువ వికాసం" పథకం ద్వారా యువత అభివృద్ధికి దోహదపడేలా ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఎంపీడీఓలు, ఎంపిఓలు, ఏపీఒలు, పంచాయితీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు,తదితర అధికారులు పాల్గొన్నారు.

# పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పట్టించుకోని సీఎం

● మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** చంద్రబాబు ప్రభుత్వం జలదోపిడీకి పాల్పడుతున్నదని,నదీ జలాలను కొల్లగొడుతున్నా తెలంగాణ సర్కార్ నిద్రమబ్బును వీడడం లేదని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడారు. శ్రీశైలం కుడి మెయిన్ కెనాల్ లైనింగ్ పనుల వల్ల, కృష్ణా నదిపై ఏపీ చేపట్టిన ప్రాజెక్టుల మూలంగా తెలంగాణకు నష్టాలు సంభవించే అవకాశం ఉందన్నారు. శ్రీశైలం కుడి మెయిన్ కెనాల్ లైనింగ్ పనులు ఏపీ ప్రభుత్వం చేపట్టడం వల్ల కెనాల్ సామర్థ్యం గణనీయంగా 44,000 క్యూసెక్కుల నుండి 89,762 క్యూసెక్కులకు పెరుగుతుందని,కెనాల్ సామర్థ్యం పెరగడం వల్ల ఏపీ ప్రభుత్వం శ్రీశైలం జలాశయం నుండి ఎక్కువ నీటిని రాయలసీమ ఎత్తిపోతల పథకం మరియు ఇతర ప్రాజెక్టులకు తరలించే అవకాశం ఉందని వివరించారు.దీని వలన కృష్ణా బేసిన్‌లోని తెలంగాణ ప్రాజెక్టులకు నాగార్జునసాగర్, కల్వకుర్తి ఎత్తిపోతల, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు నీటి లభ్యతను తగ్గిస్తుందన్నారు. వర్షాభావ సమయాల్లో తెలంగాణలోని రైతులు సాగునీటి కొరతను ఎదుర్కొంటారని,ఇది వ్యవసాయ ఉత్పాదకతను దెబ్బతీస్తుందని అన్నారు. శ్రీశైలం జలాశయంలో నీటి నిల్వ తగ్గడం వల్ల తెలంగాణలోని విద్యుత్ ఉత్పాదన మరియు ఇతర నీటి ఆధారిత కార్యకలాపాలు పూర్తిగా



దెబ్బతింటాయని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వంటి తెలంగాణ ప్రాజెక్టులకు నీటి నీటికొరత ఏర్పడుతుందని అన్నారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు కృష్ణా నది జలాల పంపిణీపై కీలకమైనదని,ఈ తీర్పు తెలంగాణకు అనుకూలంగా వస్తుందని భావిస్తూ ఏపీ ప్రభుత్వం కెనాల్ లైనింగ్ పనులను నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్నదని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రీఆర్గనైజేషన్ కేఆర్ఎంబీ యాక్ట్, 2014 ప్రకారం, కృష్ణా బేసిన్‌లో కొత్త ప్రాజెక్టులు లేదా సామర్థ్య విస్తరణలు మరియు అపెక్స్ కౌన్సిల్ అనుమతి లేకుండా చేపట్టకూడదు. అయినప్పటికీ, ఎస్ఆర్ఎంసీ లైనింగ్ పనులను గుట్టుగా చేపట్టడం ఈ నిబంధనలను ఉల్లంఘించడమే నని అన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ మనుగడ ఏపీలోని టీడీపీ మద్దతు మీద ఆధారపడిన నేపథ్యంలో దానిని అవకాశంగా తీసుకుని ఏపీలోని చంద్రబాబు ప్రభుత్వం జలదోపిడీకి పాల్పడుతున్నదని ధ్వజమెత్తారు. ఇంత జరుగుతున్నా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని అన్నారు. ఇప్పటికే నాగార్జున సాగర్ కేంద్ర బలగాల ఆధీనంలోకి, శ్రీశైలం నుండి, నాగార్జున సాగర్ నుండి కేటాయింపులకు అదనంగా నీటిని కొల్లగొడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం లేదన్నారు. రూ. 600 కోట్లు ఈ ప్రభుత్వం ఖర్చు చేసివుంటే ప్రాజెక్ట్ పూర్తి అయ్యేదని నిరంజన్ రెడ్డి దుయ్యబట్టారు. కల్వకుర్తి,పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుల అనుసంధానంతో కరువు పారద్రోలవచ్చని అన్నారు. నల్లగొండ జిల్లాలోని 2లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వడానికి రూ.100కోట్లతో వట్టెం రిజర్వాయర్ నుండి మేడికొండ వాగు ద్వారా దిండికి నీళ్లు తరలించ ఇవ్వవచ్చని, కానీ అవగాహన లేక కేవలం కమీషన్ల కోసం ఏదుల రిజర్వాయర్ నుండి రైతుల భూములకు నష్టం కలిగిస్తూ ప్రజాధనం దుర్వినియోగం చేయడానికి కుతంత్రాలు చేస్తున్నారని అన్నారు.రూ. 1800 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, నాయకులు కురుమూర్తి, నీలస్వామి, నాగన్న యాదవ్, గులాం ఖాదర్, రహీమ్, ఉంగ్లం తిరుమల్, సునీల్ వాల్మీకి, గౌడ నాయక్ పాల్గొన్నారు.

## ప్రారంభమైన చింతలరాయ స్వామి జాతర ఉత్సవాలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (జనం సాక్షి) :** నారాయణపేట మండలం, సింగారం గ్రామంలో శుక్రవారం చింతలరాయ స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఆలయ అర్చకులు వెంకొబాచారి ఇంటి నుంచి ఉత్సవమూర్తుల పల్లకి సేవ ఊరేగింపు పురవీధుల గుండా కన్నుల పండువగా సాగింది. దారి పొడవునా మహిళలు నీళ్లు పోస్తు స్వాగతం పలికారు.మేళా తాళాలు భజనసంకీర్తనాలతో పల్లకి సేవ ఆలయానికి చేరుకుంది. అనంతరం చింతలరాయస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొంకల్ నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, బాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, అనంతరామ్, సుదర్శన్ రెడ్డి, సిద్రామప్ప, కృష్ణయ్య, జోగిని హన్మంతు, నర్సింహులు, చంద్రకాంత్, భజన మండలి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రామ్‌రెడ్డి పేటలో ప్రజా పరిరక్షణ యాత్ర




**నిజాంపేట్, ఏప్రిల్ 11 (జనం సాక్షి) :** నిజాంపేట మండలలోని రామ్ రెడ్డి పేట్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పరిరక్షణ యాత్ర నిర్వహించారు జై బాపూ జై భీమ్ జై సమ్మిదాన్ అనే యాత్ర కార్యక్రమాన్ని బుధవారం నాడు గ్రామ గ్రామాన ప్రారంభించారు. అందులో భాగంగా ఈ రామ్ రెడ్డి పేట గ్రామంలో ప్రజా పరిరక్షణ యాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నిజాంపేట్ మండల పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్ ,కాంగ్రెస్ నాయకులు, ప్రవీణ్ గౌడ్, సుదర్శన్, మండల ఎస్టి అధ్యక్షుడు శ్రీను, వెంకట్, రాములు ,సుధాకర్, వడ్ల సంగన్న, నరేష్ , అంబాదాసు, నాగేష్, సంగమేష్, తదితరులు ఉన్నారు.

## విగ్రహ ప్రతిష్ట కోసం ఎమ్మెల్యే విరాళం అందజేత



**వనపర్తి బ్యూరో, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** వనపర్తి పట్టణం పాత బజార్ 4వ వార్డులో శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమఠేశ్వర స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్టకు 3లక్షల50,వేల రూపాయలు విరాళం ను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అందజేశారు.వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు,వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య మాజీ కౌన్సిలర్ బి వెంకటేశ్వర్లు ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు కలిసి కాళికాంబ దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు.శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమఠేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు భక్తులు వార్డు ప్రజలు అందరు కలిసి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ శరవంద ,రవి యాదవ్ ,ఎల్ఐసి కృష్ణ , కృష్ణ బాబు ,టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, మాజీ కౌన్సిలర్ చుక్క రాజు ,ఆర్ బి రవి సాగర్, రఘు యాదవ్, ధర్మేంద్ర, నరేందర్, ఈశ్వర్ గౌడ్, కిరణ్ కుమార్ ,భాస్కర్, మోహన్ రాజ్ ,శేఖర్ రెడ్డి, గుణగంటి తిరుపతయ్య గుడి కమిటీ సభ్యులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంకు జిల్లా కలెక్టర్ ఆదర్శ సురబీ, ఎస్పీ రావుల గిరిధర్ జెసి వెంకటేశ్వర్లకు ఆలయ కమిటీ సభ్యులు జి నగేష్ బి పరశురాం ఎం వెంకటేష్ ఎం రవి బి కొండన్న బి వెంకటేష్ ఎం రాజు ఎస్ ముని కుమార్ రవి గౌడ్ అరుణ్ ఆహ్వాన పత్రికను అందజేశారు.

## జిల్లా ఆసుపత్రిని సందర్శించిన మాజీ మంత్రి

**వనపర్తి, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** వనపర్తి జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సందర్శించారు. అన్ని వార్డులు సందర్శించి పేషెంట్స్ యొక్క యోగ క్షేమాలు అడిగి, తక్షణ చికిత్స



అందించాలని వైద్యులను కోరారు. రేవల్లి మండలం కేశంపెట్ పాత తండాకి చెందిన బీ ఆర్ యస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పిట్లా నాయక్ 4 రోజుల క్రితం అప్పెండెక్స్ ఆపరేషన్ అయినందున ఆయనను మాజీ మంత్రి పరామర్శించారు.మాజీ మంత్రి గారి వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమళ్ళ అశోక్ విజయ్, పాత తండా మాజీ సర్పంచ్ గౌడ నాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆయిల్‌పామ్ సాగు వైపు ప్రోత్సహించాలి

● ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సందర్శించిన
● మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్

**నంగునూర్, ఏప్రిల్ 11 (జనం సాక్షి) :** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం లోని నర్మెట్ట గ్రామంలో 65 ఎకరాల్లో 300 కోట్లతో నిర్మిస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్, ఆయిల్ పెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి సందర్శించి పనుల పురోగతిపై ఆయిల్ ఫెడ్ అధికారులకు జూన్ నెల చివరి వరకు పూర్తిస్థాయిలో ఫ్యాక్టరీ పనులు కంప్లీట్ కావాలని అధికార యంత్రాంగం అంతా సమన్వయం చేసుకొని పని చేయాలని సూచించారు. అనంతరం ఫ్యాక్టరీలోనే విలేకరుల సమావేశం లో మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలోనే సిద్దిపేట జిల్లాలోని నర్మట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మాడల్ గా ఉండాలని, ఫ్యాక్టరీలో అధునాతనమైన టెక్నాలజీతో కూడిన మిషనరీ ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, అన్నారు. జిల్లా కలెక్టర్, ఆయిల్ ఫెడ్ అధికారులు జిల్లా యంత్రాంగం, ప్రతి ఒక్కరు ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించలని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగుతోరైతులకు దొంగల భయం, చీడపురుగులు, కోతుల బెడద, వడగళ్ల వాన, ఇలాంటి



ఇబ్బందులు ఉండవు. కావున రైతులందరూ కూడా ఆయిల్ ఫామ్స్ సాగు వైపు వెళ్లాలని, దేశంలో పామాయిల్ కొరత పెద్ద ఎత్తున ఉందని , కావున పంటకు మంచి మద్దతు ధర ఉంటుందని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 3500 మంది రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేశారని, ఇంకా చాలామంది రైతులు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్లు గరీమ అగర్వాల్, అబ్దుల్ హమీద్, కాంగ్రెస్ నాయకులు సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ, దేవులపల్లి యాదగిరి, కేడం లింగమూర్తి, జిల్లా వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ అధికారులు, పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తమ హక్కుల కోసం ఉద్యమించాలి

● రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి. బాల్ రెడ్డి

**వీపనగండ్ల, ఏప్రిల్ 11 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల పరిధిలోని బొల్లారం,వీపనగండ్ల అఖిలభారత రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా రైతు సంఘం జెండా ను రైతు సంఘం సీనియర్ నాయకులు నాగిరెడ్డి ఆవిష్కరణ చేశారు. అనంతరం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి, బాల్ రెడ్డి,




సీనియర్ నాయకులు నాగిరెడ్డి మాట్లాడుతూ అఖిలభారత రైతు సంఘం 1936 ఏప్రిల్ 11న ఆవిర్భవించిందని తెలిపారు. నాటి నుండి నేటి వరకు అఖిలభారత కిసాన్ సభ ఆధ్వర్యంలో రైతుల కోసం దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలు చేసినట్లు చెప్పారు. అఖిల భారత కిసాన్ సభ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రాంతంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వర్లి ఆదివాసీల తిరుగుబాటు బెంగాల్లో తేబాగ పోరాటం కేరళలో ఉన్నప్ర వాయిలార్ పోరాటం జరిగిందని ఆయన అన్నారు. ఇప్పటికి నేటి పాలకులు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా రైతాంగాన్ని దగా చేస్తున్నారని అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా చట్టాలు అమలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం. కృష్ణయ్య, మురళి, ఆశన్న,వి.కృష్ణయ్య, నాగరాజు, రామకృష్ణ ,వెంకట్ స్వామి, కురుమయ్య, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సాయి లీల, చిట్టెమ్మ, రాణి, సోమేశ్వరమ్మ, ప్రజా సంఘాల నాయకులు రాముడు, శ్రీనివాసులు, రాముడు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు మెరుగైన విద్య బోధన



● నాగర్ కర్నూల్ డిఇఓ రమేష్ కుమార్

**చారకొండ, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు మెరుగైన విద్యబోధన అందిస్తుందని నాగర్ కర్నూల్ డీఈవో రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులు రాస్తున్న పరీక్షలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా డీఈవో రమేష్ కుమార్ మాట్లాడూ ప్రభుత్వ పాఠశాలలో ఎలాంటి ఒత్తిడి లేని విద్యా బోధనకై విద్యార్థులకు సృజానాత్మకత పెంపొందించేందుకు డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, నాణ్యతమైన మధ్యాహ్న భోజనంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం సిరసనగండ్ల సీతారామచంద్రస్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. డీఈవో వెంట ఎంఈవో ఝాన్సీరాణి, జీహెచ్ఎం భగవాన్ రెడ్డి, జిల్లా పాఠ్యపుస్తకాల మేనేజర్ ఎం. నరసింహ, ఉపాధ్యాయులు యాదగిరి, కమలాకర్ రావు, బాలాజీ, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, గీతా, డాక్యనాయక్, సీఆర్పీ యాదగిరిగౌడ్ తదితరులున్నారు.

## జోరుగా కొనసాగుతున్న కాంగ్రెస్ పాదయాత్ర



**చేర్యాల, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** ఎఐసిసి, టీపీసీసీ, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చేర్యాల మండలంలోని తాడూరు, చిట్యాల, దానంపల్లి గ్రామాలలో సాగింది. పాదయాత్రలో భాగంగా నియోజకవర్గ కోఆర్డినేటర్ మేడ శ్రీను మాట్లాడుతూ.. రాజ్యాంగం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని,బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన వారియొక్క నైతిక సామాజిక హక్కుల పరిరక్షణ కోసం రాజ్యంగా అండగా ఉంటుందని అటువంటి రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే బీజేపీ ప్రభుత్వానికి బీజేపీ నాయకత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బందీగ రాకేష్ కృష్ణ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందే నాని, భైరగోని భాను, బైతి శీను, బండారి కనకయ్య, శవాళ్ళ రాజయ్య, ముస్త్యాల యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు బసవరాజు యాదగిరి, ఈరోళ్ల రామలింగం, బైతి రవి, మాదాసు మల్లేశం, బొడిగ నరసింహులు, అంజి రెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకులు రేకులపల్లి విజయలక్ష్మి, జిల్లా నాయకులు మండల,గ్రామ సీనియర్ నాయకులు,మహిళా నాయకులు,పార్టీ అనుబంధ నాయకులు,ప్రజలు ,కో ఆర్డినేటర్లు అందరూ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కానింగ్ ఏర్పాటు

● జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 11 (జనం సాక్షి) :** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు,తక్కువ ఖర్చుతో ఖచ్చితమైన రోగ నిర్ధారణకు ఉపయోగపడే సి.టి స్కాన్ సదుపాయాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హస్పిటల్ నందు రేడియాలజీ ల్యాబ్ లోని 2.5 కోట్ల రూపాయల విలువైన సి.టీ స్కాన్ ను గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన రోగ నిర్ధారణ సేవలను అందించడానికి అత్యాధునిక కంప్యూటరైజ్డ్ టోమోగ్రఫీ స్కాన్ యంత్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ ఆధునిక సాంకేతికతను ఉపయోగించి రోగులకు నాణ్యమైన, ఖచ్చితమైన రోగనిర్ణయ సేవలు అందించవచ్చని, సూక్ష్మమైన లోపాలను కూడా ఇది గుర్తించగలదని తెలిపారు. దీని ద్వారా రోగులకు తగిన వైద్య చికిత్సలు వేగంగా అందించేందుకు అవకాశం



కలుగుతుందని పేర్కొన్నారు. గతంలో సి టి స్కాన్ పరీక్షల కోసం ప్రజలు ఇతర పట్టణాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు అదే సౌకర్యం స్థానికంగా లభించడంతో ప్రజలు సమయం, ఖర్చును ఆదా చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో తక్కువ ఖర్చుతో ఈ సేవలు లభించడం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపశమనంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రజలు ఈ సౌకర్యాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి రాజీ లేకుండా అన్ని విభాగాల వైద్యులు తమ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు మెరుగైన ఉత్తమ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ కోరారు. గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు పొందాలన్న దృష్టికోణంతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. సి.టి స్కాన్ యంత్రం ప్రారంభం ద్వారా ప్రజలు స్థానికంగానే నాణ్యమైన వైద్య సేవలు పొందే అవకాశం లభిస్తుందని తెలిపారు. సాధారణంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో మాత్రమే ఉండే అత్యాధునిక సి.టి స్కాన్ యంత్రాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభిస్తునట్లు తెలిపారు. ఇది ప్రజల ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సి టి స్కాన్ సదుపాయం అందుబాటులోకి రావడం వల్ల ప్రజలు బయటకు వెళ్లకుండా,సమయాన్ని, ఖర్చును ఆదా చేసుకుంటూ,అవసరమైన వైద్య నిర్ధారణ సేవలు స్థానికంగానే పొందగలుగుతారని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలో సిటి స్కాన్ ఏర్పాటుతో పేద ప్రజలకు ఆర్థిక భారం తగ్గనుందని, ఈ సౌకర్యాన్ని ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్వ హనుమంతు, ఆసుపత్రి సూపరిడెంట్ ఇందిర, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఫ్లైఓవర్‌పై ఆర్టీసీ బస్సు ఢీ: నలుగురికి తీవ్ర గాయాలు



**శంషాబాద్, ఏప్రిల్ 11, 2025 (జనంసాక్షి)**

: శంషాబాద్ ఫ్లైఓవర్‌పై శుక్రవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ బస్సు ఆగిఉన్న ఇటుక లారీని ఢీకొట్టడంతో నలుగురు ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనలో బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. గాయపడిన వారిని వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించగా, పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలు కాగా, ప్రాణాపాయం తప్పింది.రాయచూరు నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు శంషాబాద్ ఫ్లైఓవర్‌పై వేగంగా ప్రయాణిస్తూ ఉండగా, గురువారం రాత్రి సాంకేతిక సమస్యతో ఆగిన ఇటుక లారీని గమనించకుండా ఢీకొట్టింది. పోలీసుల విచారణలో, ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా, అతివేగంతో వాహనాన్ని నడుపుతూ ముందున్న కారును ఓవర్‌టేక్ చేయబోయి ఈ ప్రమాదానికి కారణమైనట్లు తెలిసింది. లారీ డ్రైవర్ కూడా ఫ్లైఓవర్‌పై వాహనాన్ని ఆపడం వల్ల ప్రమాదానికి దోహదపడినట్లు పోలీసులు గుర్తించారు.ప్రమాద తీవ్రతతో బస్సు ముందు భాగం నుజ్జునుజ్జై, నలుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్థానికులు, పోలీసుల సహాయంతో గాయపడినవారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. మిగతా ప్రయాణికులకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటనపై ఆర్టీసీ బస్సు డ్రైవర్, లారీ డ్రైవర్‌లపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదం ఫ్లైఓవర్‌పై ట్రాఫిక్‌ను కొంతకాలం స్తంభింపజేసింది. సంఘటనా స్థలంలో రోడ్డు శిథిలాలను తొలగించి ట్రాఫిక్‌ను సాధారణ స్థితికి తీసుకొచ్చారు. నిర్లక్ష్య డ్రైవింగ్, సాంకేతిక సమస్యల వల్ల జరిగిన ఈ ప్రమాదం రోడ్డు భద్రతపై మరోసారి చర్చకు దారితీసింది.

# మా భూములకు రక్షణ కల్పించండి.

**చెన్నూరు జూనియర్ అడ్వకేట్ ఆగడాలు**

**పేదల స్థలాలు ఆక్రమించి యదేశ్చగా అక్రమ నిర్మాణం**

**ఆదుకోవాలంటూ దళిత మహిళల ఆవేదన**

**చెన్నూర్ రూరల్ 11 ఏప్రిల్ (జనం సాక్షి)**




అడ్వకేట్ ముసుగులో తమ పట్ల బెదిరింపులకు పాల్పడుతూ తమ స్థలంలో ఇంటి నిర్మాణం చేపడుతున్న చెన్నూరుకు చెందిన ఓ జూనియర్ అడ్వకేట్ పై చర్యలు తీసుకోవాలంటూ చెన్నూరు పట్టణానికి చెందిన పలువురు దళిత మహిళలు చెన్నూరు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. గత 25ఏళ్ల క్రితం ఆరుగురికి చెన్నూరు శివారులోని సర్వే నెం 631లో ఒక్కొక్కరికి మూడు గుంటల స్థలం ప్రభుత్వం కేటాయించగా, నేడు తమను బెదిరిస్తూ చెన్నూరు అడ్వకేట్ కన్నేసి ఆక్రమణకు యత్నం చేస్తున్నారని, అతనిపై శుక్రవారం రోజున చెన్నూరు బార్ అసోసియేషన్ తో పాటు చెన్నూరు ఎమ్మార్వో కార్యాలయంలోనూ, చెన్నూరు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు వారు పేర్కొన్నారు. దళితులమైన తమ పట్ల బెదిరింపులతో పాటు తమ భూముని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్న జూనియర్ అడ్వకేట్ పై తగు చర్యలు తీసుకొని తమను న్యాయం చేయాలని వారు అధికారులను కోరుతున్నారు.

# శిశు మరణాలు తగ్గించడమే లక్ష్యం

**పెగాసిస్టమ్స్, సుశేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో**

**'ధాత్రి మదర్స్ మిల్క్ బ్యాంక్' ప్రారంభం**

**హైదరాబాద్, ఏప్రిల్ 11 (జనంసాక్షి)**



తెలంగాణలో శిశు మరణాలు తగ్గించడమే లక్ష్యంగా ది ఎంటర్‌ప్రైజ్ ట్రాన్స్‌ఫర్మేషన్ కంపెనీ పెగాసిస్టమ్స్, సుశేన హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో ఆధునిక సౌకర్యాలతో కూడిన 'ధాత్రి మదర్స్ మిల్క్ బ్యాంక్', 'సమగ్ర లాక్టేషన్ మేనేజ్‌మెంట్ సెంటర్ (సీఎల్‌ఎంసీ)' ను ప్రారంభించారు. ఇవి పెగాసిస్టమ్స్ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్‌ఆర్) కింద ఏర్పాటు చేశారు. పెగా ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ విశ్వేశ్వరయ్య, సీఎస్‌ఆర్ అధిపతి ధరణికోట సుయోధన్ నేతృత్వంలో ఇవి పురుడుపోసుకున్నాయి. తెలంగాణలో శిశు మరణాలు తగ్గించడంలోనూ, శిశు ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలోనూ ఒక ముఖ్యమైన ముందడుగుగా చెప్పవచ్చు. ఈ మహత్తర లక్ష్యం కోసం పెగాసిస్టమ్స్ ఇండియా సుశేన హెల్త్ ఫౌండేషన్ తో కలిసి పని చేస్తుంది. ఇది దేశవ్యాప్తంగా ప్రజారోగ్యం కోసం పని చేస్తున్న లాభాపేక్షలేని సంస్థ. ఈ భాగస్వామ్యంతో పెగా కంపెనీ ఈ ప్రాజెక్ట్‌కు జ్ఞాన సహాయం, అమలు చేయడంలో సహాయం చేయనుంది. దీనికి 'ప్రయాస్' అనే క్రాస్ ఆర్గనైజేషనల్ వర్కింగ్ గ్రూప్ మద్దతు ఇస్తుంది. పెగా యొక్క కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్‌ఆర్)ను అమలు చేయడంలో ప్రయాస్

కీలక పాత్ర పోషిస్తుంది. సమాజంలో అట్టడుగున ఉన్న వారిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ప్రధానంగా వెనుకబడిన వర్గాలకు మద్దతుగా నిలుస్తోంది.



# జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్






**23,238 మంది నిరుద్యోగులు హాజరు**

**5,631 మందికి వెంటనే నియామక పత్రాలు అందజేత**

**18 వేల రిజిస్టర్ చేసుకున్నారు.. 9046 మంది నిరుద్యోగులు ఫైనల్ రౌండ్ కి సెలెక్ట్**

**ప్రోగ్రామ్ సక్సెస్ కోసం కృషిచేసిన అందరికీ థాంక్స్ చెప్పిన మంత్రి సురేఖ**

**వరంగల్ (జనంసాక్షి)**

వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని ఎంకే నాయుడు కన్వెన్షన్ హాల్లో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్ గా ముగిసింది. ఈ జాబ్ మేళాకు ఊహించదానికంటే భారీ సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో సెలెక్టయిన అభ్యర్థులకు నియామక పత్రాలను అటవీ,
పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అందజేశారు. నిరుద్యోగ సమస్యను పారద్రోలడానికి ఇలాంటి జాబ్ మేళాలు ఎంతగానో ఉపయోగపడతాయని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ సందర్భంగా నిరుద్యోగుల కళ్ళల్లో ఆనంద భాష్పాలతో కనిపించాయి. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో నిరుద్యోగ యువతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టారు. కాగా, ఈ జాబ్ మేళాలో మొత్తం 23,238 మంది నిరుద్యోగ యువత హాజరు కాగా.. 5,631 మందికి ఉద్యోగాలు లభించాయి. 18 వేల మంది రిజిస్టర్ చేసుకోగా... 9046 మంది ఉద్యోగ అభ్యర్థికి ఫైనల్ రౌండ్ కి షార్ట్ లిస్టయ్యారు. వీరికి మరొక పరీక్ష నిర్వహించి సెలెక్ట్ చేస్తారని ఆయా కంపెనీల నిర్వాహకులు తెలిపారు. అయితే, ఇంత సంఖ్యలో నిరుద్యోగ యువత హాజరయి.. సంపూర్ణంగా
వినియోగించుకోవడం పట్ల మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు చెప్పారు.



# జిపిఎఫ్ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

**-టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.రాములు**



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి)**

: జడ్పీ జిపిఎఫ్ పార్టీ ఫైనల్స్ లోన్స్ ఫైనల్ పేమెంట్స్ తదితర బకాయిలను వెంటనే చెల్లించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం టిఎస్ యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జడ్పీ జిపిఎఫ్ 4 ఫైనాన్స్ లోన్స్ ఫైనల్ పేమెంట్స్ తదితర బకాయిల చెల్లింపుల్లో జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని నివారించాలని కోరుతూ నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ పరిధిలో నిర్వహించబడుతున్న జడ్పీ జిపిఎఫ్ పార్ట్ ఫైనల్స్, లోన్స్,ఫైనల్ పేమెంట్స్ గత రెండు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.2023 నవంబర్ నుండి మార్చి 2025 వరకు 21 చెక్కులు పెండింగ్ లో ఉన్నాయని, ఈ చెక్కుల ద్వారా సుమారు 18 కోట్ల 72 లక్షల రూపాయలు ఉద్యోగులకు ,ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన అవసరం ఉందన్నారు.చెక్కుల చెల్లింపులు జాప్యంతో పాటు వరుస క్రమం పాటించకుండా చెల్లింపులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు సోమయ్య, ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు అరుణ భారతి, శ్రీనివాసరెడ్డి, జిల్లా కోశాధికారి వెంకటయ్య, జిల్లా కార్యదర్శి దామోదర్, నాగేశ్వరరావు,రమేష్, ఆదం, డీ.లాలు,పాండురంగ చారి, బాల సైదిరెడ్డి, సాంబయ్య, శ్రీనివాసచారి, చంద్ర శ్రీనివాసరావు,సీనయ్య, వీరారెడ్డి, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తల్లి చేతిలో తనయుడు హతం.

**ముత్తారం ఏప్రిల్ 11(జనంసాక్షి)**



తల్లిదండ్రులను వేధిస్తుండడంతో తనయుడిని తల్లి చంపిన సంఘటన శుక్రవారం రోజున పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముత్తారం గ్రామానికి చెందిన మహేష్ లక్ష్మి-రాజయ్య అనే దంపతులు నివసిస్తున్నారు. రాజయ్య సింగరేణి ఉద్యోగం చేసి విరమణ తీసుకున్నాడు. ఈ దంపతులకు నరేష్ అనే కుమారుడు ఉన్నాడు. నరేష్ మద్యానికి బానిస కావడంతో రోజూ తల్లిదండ్రులను వేధించేవాడు.శుక్రవారం రోజున రాత్రి సమయంలో నరేష్ మద్యం మత్తులో ఇంటికి వచ్చి తల్లి లక్ష్మి వద్దకు వెళ్ళి చేయి పట్టుకొని మానభంగం చేయడానికి ప్రయత్నం చగా ఆమె అతన్ని నెట్టి వేసి పక్కనే ఉన్న రొకలి బండతో తలపై, నుదుటిపై,ఛాతిపై మోదింది.ఈ ఘటనలో నరేష్ కి తీవ్రంగా గాయపడడంతో పెద్దపెల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి డాక్టర్లు పరీక్షించగా అప్పటికే చనిపోయినట్లు తెలిపారు అన్నారు. తండ్రి మహేష్ రాజయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు లక్ష్మి పై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తుసి చేస్తున్నారు.

# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



**ముగిసిన బీసీ గురుకుల విద్యార్థుల సెయిలింగ్ శిక్షణ**

**జాతీయ, అంతర్జాతీయ పోటీలే లక్ష్యం**

**బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు ఐఎఫ్ఎస్**

**హైదరాబాద్ (జనంసాక్షి)**

ఆసియన్, ఒలింపిక్స్ గేమ్స్ లక్ష్యంగా బిసీ గురుకుల పాఠశాల విద్యార్థులకు సెయిలింగ్ శిక్షణ ఇస్తున్నామని సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు ఐఎఫ్ఎస్ తెలిపారు. హుస్సేన్ సాగర్ తీరంలో యాచ్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమం లో కార్యదర్శి పాల్గొన్నారు. బిసీ గురుకుల విద్యార్థుల్లో నైపుణ్యం, చురుకుదనం వంటి లక్షణాలను పెంపొందించే లక్ష్యంతో యాచ్ క్లబ్ ఆధ్వర్యంలో హుస్సేన్ సాగర్ లో శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణలో 32మంది బాలురు, 19మంది బాలికలు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ కనబరిచిన 40 మంది విద్యార్థులను నెక్స్ట్ లెవెల్ ట్రైనింగ్ కోర్సుకు ఎంపిక చేశారు. వీరికి ఈ నెల 24వ తేదీ నుంచి పదిరోజుల పాటు శిక్షణ
ఇస్తారు. ఈ కోర్సులో అర్హత పొందిన వారికి మెరుగైన శిక్షణ ఇవ్వడంతో పాటు వారు జాతీయ, అంతర్జాతీయ సెయిలింగ్ పోటీల్లో , 2026
లో జరిగే ఆసియన్ గేమ్స్ , 2028 జరిగే ఒలింపిక్స్ లో పాల్గొనే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. శిక్షణ ముగింపు కార్యక్రమంలో సొసైటీ జాయింట్ సెక్రెటరీ తిరుపతి, శిక్షణ నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతిని పురస్కరించుకొని

# నేడు మద్యం షాపుల మూసివేత...

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 11 (జనంసాక్షి)**




: హైందవ సోదరులు ఎంతో ఇష్టంగా జరుపుకునే హనుమాన్ జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకొని సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో శనివారం మద్యం షాపులు, బార అండ్ రెస్టారెంట్లు మూసి వేయడం జరుగుతుందని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి శుక్రవారం తెలిపారు. ఈ మేరకు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో హనుమాన్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని, దేశంలో అంతర్భాగమైన తెలంగాణ రాష్ట్రం, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో సైతం హనుమాన్ జయంతి వేడుకలను ఎంతో అట్టహాసంగా జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. ఈ నేపథ్యంలో ఉత్సవాల సంస్కృతిని, పవిత్రతను కాపాడడానికై సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో మద్యం షాపులను, బార్ అండ్ రెస్టారెంట్లను, కల్లు దుకాణాలను, ఇతరత్రా బేవరేజ్ సంబంధిత షాపులను ఉదయం 10:00 నుండి రాత్రి పది గంటల వరకు పూర్తిగా మూసి వేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ చట్టం 1965, సెక్షన్ 20 ప్రకారం ప్రతి ఒక్కరూ నిబంధనలకు లోబడి నడుచుకోవాల్సి ఉంటుందని, ఎవరైనా అతిక్రమిస్తే చట్టరీత్యా శిక్షార్హులని సైబరాబాద్ సీపీ స్పష్టం చేశారు. అత్యంత భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతిని జరుపుకోవాలన్న దృఢ సంకల్పంతో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో మద్యం షాపులను ఒకరోజు పూర్తిగా మూసివేస్తున్నందున ప్రజల గమనించి సహకరించాల్సిన బాధ్యతను ఆయన గుర్తు చేశారు.

## అక్రమంగా తరలించే ఇసుక కొరకు వేసుకున్న రోడ్లు తొలగించిన సబ్ కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (జనం సాక్షి) :** శుక్రవారం సాయంత్రం బాన్సువాడ సబ్ కలెక్టర్ డోంగ్లి నుండి బిర్కూర్ వైపు వెళుచుండగా బిర్కూర్ బ్రిడ్జి క్రింద నదిలో కుర్ల శివారులో 2 ట్రాక్టర్ లలో అక్రమంగా ఇసుక నింపుటకు ప్రయత్నించుచుండగా గమనించి వాటిని పట్టుకొనుటకు ప్రయత్నించగా వారు పారిపోయినారు. అప్పుడు ఇసుక అక్రమ రవాణా కొరకు వాడుచున్న దారిని గమనించి శుక్రవారం న డోంగ్లీ,బీర్కూర్ మండలాల తహసీల్దార్ లు,సబ్ ఇన్స్ పెక్టర్ లు, రెవిన్యూ పోలీసు సిబ్బంది ,సబ్ కలెక్టర్ సమక్షంలో జెసిబి ద్వారా అక్రమ ఇసుక రవాణా చేయు దారిని తొలిగించినారు.అక్రమ ఇసుక రవాణాను అరికట్టవలసిందిగా ఉన్నతాధికారులను ఆదేశించిన నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు సబ్ కలెక్టర్ తెలియచేశారు.ఈ దారిని మళ్ళీ ఏర్పాటు చేసినా,ఇసుక అక్రమ రవాణా చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని సబ్ కలెక్టర్ తెలిపారు.

# మొదటి సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే

**మణుగూరు, ఏప్రిల్ 11 (జనం సాక్షి) :** మహాత్మా జ్యోతిరావు పూలే అనుసరించిన మార్గం అందరికీ ఆచరణీయమని తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పూలే 198వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. శుక్రవారం మణుగూరు ప్రజా భవన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఒక సామాన్యుడిగా మొదలై ఒక ఉద్యమ కెరటంగా ఎదిగిన పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు.

### ప్రగతి భవన్‌కు పూలే పేరు

మహాత్మా జ్యోతిబా పూలే స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రభుత్వం అనేక వినూత్న ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపట్టిందని శ్రీనివాస రెడ్డి తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రగతి భవన్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిభా పూలే పేరు పెట్టి ప్రజా భవన్ గా మార్చడం జరిగిందని గుర్తు చేశారు.

### మహిళలకు పెద్దపీట

మహిళల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు అయిదు వందల రూపాయలకు గ్యాస్ సిలిండర్ పథకాలను ఇప్పటికే అమలు చేసిందన్నారు.

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సుమారు రూ. 4.30 కోట్ల వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.



అశ్వాపురం మండలంలో బిజీ కొత్తూరు వద్ద సుమారు రూ .63లక్షలు వ్యయంతో నిర్మించిన బీటి రోడ్డును ప్రారంభించారు. జగ్గారం వద్ద సుమారు రూ .కోటి 92 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే కూనవరం పంచాయతీ బావి కూనవరం గ్రామంలో వంకా ముఖేందర్ ఇంట్లో సన్నబియ్యం అన్నాన్ని మంత్రి పొంగులేటి ఎంపీ బలరాం నాయక్ ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్ , పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ , భద్రాచలం ఐటీడీఏ పి ఓ రాహుల్ , సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య , ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య వివిధ శాఖల అధికారులు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, మణుగూరు టౌన్ అధ్యక్షులు శివ, సైదులు, మణుగూరు మహిళ అధ్యక్షురాలు సౌజన్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో టౌన్ హాలుకు పూలే పేరు

- **ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 11 (జనం సాక్షి) :** సామాజిక మార్పుపై నిరంతరం శ్రమించి పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శ్లాఘించారు. శుక్రవారం జగదేపూర్ చౌరస్తాలో, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం, జరిగిన సభలో ప్రసంగించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 119వ జయంతి వేడుకలలో కలెక్టర్ హనుమంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తీ వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఆర్డిఓ కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖా బాబురావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య, మున్సిపల్ కమిషనర్ రాజలింగం,మాజీ మున్సిపల్ చైర్మన్ , వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్‌రాష్ట్ర డ్రగ్స్ ముఠా గుట్టురట్టు చేసిన రాచకొండ పోలీసులు

- **80లక్షల విలువచేసే గంజాయి సాంద్రత పట్టివేత**
- **ఇద్దరు వ్యక్తులు అరెస్ట్**
- **మీడియాకు వివరాలు వెల్లడించిన**
- **రాచకొండ పోలీస్ కమిషనర్ జి సుధీర్ బాబు**



**భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 11 (జనం సాక్షి) :** మల్కాజ్‌గిరి, యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్ లో 80 లక్షల విలువచేసే గంజాయి సాంద్రతను స్వాధీన పరచుకున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ జి సుధీర్ బాబు వెల్లడించారు. అంతరాష్ట్ర డ్రగ్స్ ముఠాను ఛేదించినట్లు శుక్రవారం భువనగిరి డిసిపి ఆకాంక్ష యాదవుతో మీడియాకు వివరించారు. ఆంధ్రప్రదేశ్ అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలం దబ్బెడ గ్రామానికి చెందిన పెట్ల శంకర్, అనిమిరెడ్డి దుర్గారావు వ్యక్తులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 80 లక్షల విలువైన, నాలుగు కిలోల గంజాయి సాంద్రత (హాశిష్ ఆయిల్) రెండు సెల్ ఫోన్లను స్వాధీన పరుచుకున్నారు. ఈ ఆపరేషన్లు రాచకొండ పోలీస్ కమిషనర్ జి సుధీర్ బాబు ఆదేశానుసారంగా భువనగిరి డిసిపి ఆకాంక్ష యాదవ్ పర్యవేక్షణలో ఎస్ఓటి మల్కాజ్గిరి, భువనగిరి రూరల్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ లో భువనగిరి ఎస్ఓటి,డిసిపి ఏ రమణారెడ్డి, మల్కాజ్ గిరి,భువనగిరి అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎన్ నరసింహారెడ్డి, ఎస్ ఓ టి ,ఏ సిపి అంజయ్య, మల్కాజ్గిరి ఎస్ఓటి ఇన్స్పెక్టర్, పి వాసుదేవరావు, భువనగిరి రూరల్ ఇన్స్పెక్టర్ వి సంతోష్ కుమార్ చేపట్టిన ఆపరేషన్ డ్రగ్స్ ముఠా గుట్టు విప్పిన పోలీసులను రాచకొండ కమిషనర్ సందర్భంగా అభినందించారు.

## మహిళా అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిరావు పూలే

- **బీసీ సంక్షేమసంఘం అధ్యక్షుడు పిప్పళ్ళ వెంకటేష్**

**కడ్తాల్, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిభా పూలే జయంతి సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పిప్పళ్ళ వెంకటేష్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిభా పూలేగారని అన్నారు.మహిళల అభ్యున్నతి కోసం కృషిచేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని,ముఖ్యంగా 1850వ సంవత్సరం కాలంలో మహిళలు విద్యకు నోచుకోకుండా సమాజానికి చాలా దూరంగా బ్రతికేవారని,వారి యొక్క అభ్యున్నతి కోసం తన భార్యామణి సావిత్రిబాయి పూలేతో కలిసి విద్యాసంస్థలు నెలకొల్పి మహిళలకు విద్య యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పి విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్,సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా,సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్,బీసీ సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి మూడ రవి,బీసీ సంక్షేమ సీనియర్ తదితరులు పాల్గొన్నారు.



## పేదల ఆకలి తీర్చడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం



**సూర్యాపేట ప్రతినిధి, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** పేదల ఆకలి తీర్చడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీలో భాగంగా శుక్రవారం దాసాయిగూడెంలో మదార్ హుస్సేన్ ఇంటిలో రేషన్ సన్న బియ్యంతో వండిన ఆహారంను ఆమె కుటుంబ సభ్యులతో కలిసి తిన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రజలకు మేలు జరిగే విధంగా ఉన్నాయా అని వారి కుటుంబ సభ్యులను అడిగారు.యోగక్షేమాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ తో రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబం ఒక పండుగ వాతావరణంలో ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సబ్సిడీ అమలు చేయడం సంతోషంగా ఉందని మాదార్ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీను, ముదిరెడ్డి రమణారెడ్డి, కట్కూరి మమతా నాగిరెడ్డి, సందీప్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకన్న నాయక్, వల్దాస్ దేవేందర్, పిల్లల రమేష్ నాయుడు, తండు శ్రీనివాస్, యాట వెంకన్న, యాట ఉపేందర్, ధర్మా నాయక్, సిరిమల్లి సైదులు, పాల్వాయి రాకేష్, కుర్ర నాగరాజు, దుబ్బ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ



**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 11 (జనం సాక్షి) :** ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వయో వృద్ధులు,దివ్యాంగులకై ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సదరం సర్టిఫికెట్లు జారీ చేయాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, పెన్షన్లు మంజూరు చేయాలని దివ్యాంగులు దరఖాస్తులను సమర్పించగా, తమ పిల్లల నుండి పోషణ భత్యం ఇప్పించాలని, పిల్లలు తమను పోషించే విధంగా చూడాలని, అలాగే భూముల సమస్యలు ష్కరించాలని కోరుతూ వయోవృద్ధులు దరఖాస్తులను సమర్పించారు. శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో 72మంది దివ్యాంగులు,వయోవృద్ధులు వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను సమర్పించారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జెడ్పి సీఈఓ ప్రేమకరణ్ రెడ్డి,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి,జిల్లాసంక్షేమశాఖఅధికారినికృష్ణవేణి,నల్గొండ,దేవరకొండ, చండూరు ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి, రమణారెడ్డి,శ్రీదేవి, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.అనంతరం అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో సదరం సర్టిఫికెట్లకు సంబంధించి యు డి ఐ డి పై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు.

# మహిళల చదువుతోనే సమాజం అభివృద్ధి

- **జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట ప్రతినిధి, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** సమాజంలో విద్యకి చాలా ప్రాధాన్యత లభిస్తుందని మహాత్మా జ్యోతిబా పూలే గుర్తించారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విద్య వలన ప్రాధాన్యత, గుర్తింపు లబిస్తుందని గుర్తించిన మొదటి వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని, ఆనాటి కాలంలో అస్పృశ్యత, లింగ వివక్షత ఉండేదని వాటిని నిర్మూలించేందుకు వితంతువులకి పునర్వివాహం చేసేందుకు జ్యోతిబా పూలే ఎంతగానో కృషి చేసారని అన్నారు.మహిళ సాధికారత లభిస్తే వారు సమాజానికి ఆలంబనగా నిలుస్తారని నమ్మి మహిళలు చదువుకుంటేనే సమాజం బాగుపడుతుందని జ్యోతి బాపూలే సోదరికి,భార్య సావిత్రి బాపూలేకి చదువు చెప్పి మొదటి మహిళల ఉపాధ్యాయురాలుని తయారుచేయటంతో మొదటి అడుగు వేశారని అన్నారు. బిసి ఉద్యోగుల డైరీని కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ, అదనపు కలెక్టర్ పి.రాంబాబు,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వి.రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్,బిసి అభివృద్ధి అధికారి శ్రీనివాస్ నాయక్, కుల సంఘ పెద్దలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల ఇంటికి మహాలక్ష్మి



**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 11 (జనం సాక్షి) :** ఆడపిల్లలు ఇంటికి మహాలక్ష్మి లని,ఆడపిల్లల పట్ల వివక్షత చూపించవద్దని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా మహిళ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దేవరకొండలో పోషణ పక్షోత్సవాలలో భాగంగా "పోషణ జాతర"అమ్మ పోషణ- బిడ్డ లాలన అన్న అంశంపై ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డాక్టర్ శాలిని,డాక్టర్ విజయ, తదితరులు మాట్లాడారు.జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి సమావేశానికి అధ్యక్షత వహించారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య,ఏపీ డి శారద, హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ నుండి వచ్చిన డాక్టర్ రష్మీ,ఆర్డిఓ రమణారెడ్డి,తహసిల్దార్, ఎంపీడీవో,వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ,గ్రామీనాభివృద్ధి శాఖల నుండి అధికారులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు జిల్లా కలెక్టర్లు గర్భిణీ స్త్రీలు బాలింతలకు పోషణ కిట్లను అందజేశారు. గర్భిణీ స్త్రీలు,బాలింతలు,కౌమర బాలికలను ఉద్దేశించి ఏర్పాటుచేసిన స్టాల్స్,మిల్లెట్స్ వంటకాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# అంతరాష్ట్ర దొంగల ముఠా సభ్యుల అరెస్ట్

- **మారణాయుధాలు స్వాధీనం**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (జనం సాక్షి) :** జాతీయ రహదారులపై వివిధ రకాల దారి దోపిడీలకు పాల్పడిన అంతరాష్ట్ర దొంగల ముఠా సభ్యులను అరెస్టు చేసి నేరాలకు ఉపయోగిస్తున్న మారణాయుధాలు స్వాధీనం. చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర తెలిపారు గత కొన్ని నెలలుగా కామారెడ్డి జిల్లా జాతీయ రహదారి-44 రోడ్డుపైన జరుగుతున్న దారి దోపిడిల విషయమై దేవునిపల్లి నందు (Cr.No.67/2024,165/2025,173/2025), సదాశివనగర్ (77/2025,87/2025) పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయినవని, ఇట్టి నేరాలలో నిందితులు రోడ్డుపైన ఆగి ఉన్న వాహనాల పై దాడి చేసి అట్టి వాహనాల అద్దాలు పగులగొట్టి అట్టి వాహనదారులనపై పదునైన మారణాయుధాలతో దాడి చేసి, బెదిరించి వారి వద్ద నుండి డబ్బులు, విలువైన వస్తువులను, మొబైల్ ఫోన్ లను దోచుకుని పారిపోతున్నారని ఇట్టి కేసుల విషయములో కామారెడ్డి జిల్లా ఎస్పీ.ఉత్తర్వుల మేరకు కామారెడ్డి ఏ ఎస్ పి కేసులను చేధించుటకై 4 స్పెషల్ టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగింది. 4 స్పెషల్ టీమ్ లలోని అధికారులు వారి వద్ద ఉన్న కొద్దిపాటి ఆధారాలతో దర్యాప్తును వేగవంతం చేసి పైన తెలిపిన నేరాలకు పాల్పడిన అంతరాష్ట్ర ముఠా ఏడుగురు సభ్యులను పట్టుకోవడం జరిగినదని తెలిపారు. ఈ ఏడుగురు సభ్యులు ఒక ముఠా గా ఏర్పడి హైవే రోడ్డుకి దగ్గరలోని ఖాళీ స్థలాలలో డేరాలు వేసుకుని వారి కుటుంబ సమేతంగ ఉంటున్నారు. పగలు చిరు వ్యాపారాలు చేస్తున్నట్టుగా నటిస్తూ రాత్రి సమయాల్లో జాతీయ రహదారులపై ఆగి ఉన్న వాహన దారులను లక్ష్యం గా చేసుకొని వాహనాల అద్దాలను పగులగొట్టి, వాహనదారులపై దాడి చేసి వారిని గాయపరిచి, బెదిరించి వారి వద్ద నుండి డబ్బులు, విలువైన వస్తువులను మొబైల్ ఫోన్ లను దొంగిలిస్తున్నారు. ముఠా సభ్యుల పైన తెలిపిన ముఠా సభ్యులలోని ఏడుగురు నిందితులను ఎ1 నుండి ఎ7 లను దేవనపల్లి పోలీసు స్టేషన్ 165/2025 కేసులో సెక్షన్ 310 (2), 310 (6) బాన్సువాడ డెకాయిటీ 25(1) ఆమ్స్ యాక్ట్ యందు అరెస్టు చేయడం జరిగిందన్నారు.వీరిని కోర్టు ముందు హాజరుపరచడం జరుగుతుంది. పరారీలో ఉన్న మిగిలిన ముగ్గురు ఎ8 నుండి ఎ11 నిందితులను పట్టుకోవడానికి టీమ్ ను ఏర్పాటు చేయడం జరిగినది త్వరలో వారిని కూడా పట్టుకొని అరెస్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు.వీరు నిజామబాద్ జిల్లాలోని ఆర్మూర్ మరియు డిచ్ పల్లి పోలీసు స్టేషన్ ల పరిదిలో కూడ నేరాలు చేసి ఉన్నారు. స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు.మొబైల్ ఫోన్ లు-2, ల్యాప్ టాప్ బ్యాగ్-1, కత్తులు-4, కర్రలు- 2, రాళ్ళు, 2 బ్యాటరీలు.ఈ దారి దోపిడి కేసులను చేదించిన కామారెడ్డి ఏ ఎస్ పి, సిసిఎస్, సి ఐ శ్రీనివాస్, ఎస్సై ఉస్మాన్ మరియు సి సి ఎస్ సిబ్బంది, కామారెడ్డి రూరల్ సీ.ఐ. ఎస్ రామన్, సదాశివ నగర్ సీఐ సంతోష్, దేవునిపల్లి ఎస్సై జి రాజు, సదాశివ నగర్ ఎస్సై రంజిత్, ఐటీ కోర్ శ్రీనివాస్ హెచ్ సి మరియు పిఎస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# పల్లె గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- **మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- పల్లె గ్రామాలు అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బూర్గంపహాడ్ మండలం గౌతమీపురం ఆర్ అండ్ బి రోడ్డు నుండి సోంపల్లి జెడ్ పి రోడ్డు వరకు సుమారు 90 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బిటీ రోడ్డు పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తో కలిసి శుక్రవారం శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా అధికారులు, మండల అధికారులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, పీసీసీ సభ్యులు తాళ్లూరి చక్రవర్తి, మాజీ జడ్పిటిసి బట్టా విజయ్ గాంధీ, నియోజకవర్గ నాయకులు బాదం రమేష్ రెడ్డి, కైపు శ్రీనివాస రెడ్డి, మందా నాగరాజు, భజన ప్రసాద్, బి బ్లాక్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపహాడ్ మండలం గౌతమిపురం లో బీటీ రోడ్డు శంకుస్థాపన చేసిన అనంతరం స్థానిక మండలం సారపాక ముత్యాలంపేటలో కొలువై ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి ప్రథమ జాతర మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని, శ్రీముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్, భద్రాచలం ఐ టి డి ఏ పీవో బి రాహుల్ వున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




చైనా-అమెరికా మధ్య వాణిజ్య యుద్ధం

# చమురు ధరలు మరింత పతనం !

**జనంసాక్షి:**చైనా-అమెరికా మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రతరం కావడంతో.. చమురు ధరలు మరింత పతనం కావొచ్చనే భయాలు మార్కెట్లను పీడిస్తున్నాయి. శుక్రవారం ఇవి స్థిరంగా నష్టాల దిశలో పయనిస్తున్నా.. పతనం మరింత తీవ్రం కావొచ్చనే అంచనాలున్నాయి. బ్రెంట్ చమురు ధర 0.6 శాతం పతనమై 63.71 డాలర్ల వద్ద ఉండగా.. అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ సూచీ 0.63 శాతం పతనమై 60.45 డాలర్ల వద్ద కొనసాగుతోంది. వారం వ్యవధిలో ఈ రెండు సూచీలు దాదాపు 2.5 శాతం నుంచి 3 శాతం విలువ కోల్పోయాయి. ఇవి గత వారం ఏకంగా 11 శాతం పడిపోయాయి. బ్రెంట్ చమురు పీపా ధర ఒక దశలో 60 డాలర్ల దిగువకు చేరింది. 2021 ఫిబ్రవరి తర్వాత ఈ స్థాయి పతనం కావడం ఇప్పుడే.తాజాగా చైనా కూడా అమెరికా వస్తువులపై భారీ మొత్తంలో ప్రతీకార సుంకాలను విధించడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఈ నిర్ణయంతో చమురు ధరలు మరింత దిగిరావొచ్చని అంచనా వేస్తున్నారు.మరోవైపు అమెరికా ఎనర్జీ ఇన్ఫర్మేషన్ అడ్మినిస్ట్రేషన్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు అంచనాలను తగ్గించింది. టారిఫ్‌ల ప్రభావం భారీ ఎత్తున చమురు ధరలపై పడుతుందని హెచ్చరికలు జారీ చేసింది. ఈ ఏడాది, వచ్చే ఏడాది

# దూసుకెళ్లిన సూచీలు

## భారీ లాభాలతో ముగిసిన మార్కెట్లు..


**జనంసాక్షి:**దేశీయ స్టాక్‌మార్కెట్లు శుక్రవారం భారీ లాభాలతో ముగిశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా మినహా చాలా దేశాలపై వాణిజ్య సుంకాలకు 90 రోజుల విరామం ప్రకటించిన తరువాత మిశ్రమ ఆసియా ధోరణుల మధ్య భారత ఈక్విటీ మార్కెట్లు భారీ ర్యాలీని చూశాయి.బీఎస్ఈ సెన్సెక్స్ 1310.11 పాయింట్లు (1.77 శాతం) లాభపడి 75,157.26 వద్ద స్థిరపడగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 429.40 పాయింట్లు లేదా 1.92 శాతం పెరిగి 22,828.55 వద్ద ముగిసింది. నిఫ్టీ 50 షేర్లలో 47 షేర్లు లాభాల్లో ముగియగా, హిందాల్కో 6.52 శాతం, టాటా స్టీల్ 4.84 శాతం, జేఎస్డబ్ల్యూ స్టీల్ 4.81 శాతం, కోల్ ఇండియా 4.51 శాతం, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ 4.43 శాతం లాభాలతో టాప్ గెయినర్లుగా ఉన్నాయి. విస్తృత మార్కెట్లలో బీఎస్ఈ మిడ్ క్యాప్ 1.84 శాతం, స్మాల్ క్యాప్ 3.04 శాతం పెరిగాయి. రంగాలవారీగా చూస్తే అన్ని రంగాల సూచీలు లాభాల్లో స్థిరపడ్డాయి. అత్యధికంగా నిఫ్టీ మెటల్, ఎనర్జీ, ఫార్మా, ఆటో, బ్యాంక్ 4.09 శాతం వరకు లాభపడ్డాయి.అమెరికా వస్తువులపై సుంకాలను శనివారం నుంచి 125 శాతానికి పెంచుతున్నట్లు చైనా ప్రకటించిన నేపథ్యంలో వాణిజ్య యుద్ధ ఉద్రిక్తతలు పెరగడంతో జపాన్ కు చెందిన నిక్కీ 225, దక్షిణ కొరియాకు చెందిన కోస్పీ, సింగపూర్ కు చెందిన స్ట్రెయిట్స్ టైమ్స్ సహా ఆసియా మార్కెట్ల సూచీలు నష్టాలలో ముగిశాయి. అంతకు ముందు చైనా దిగుమతులపై సుంకాన్ని 145 శాతానికి పెంచుతున్నట్లు అమెరికా



అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. అమె రికా, చైనా మధ్య ఓ వైపు సుంకాల పోరు కొనసాగుతున్నా.. మన మార్కె ట్లు మాత్రం భారీ లాభాల్లో ముగియడం గమనార్హం. అన్ని రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో ప్రధాన సూచీలు బలంగా పుంజుకొన్నాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 1300 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ మళ్లీ 22,800 స్థాయిని దాటింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.7.72 లక్షల కోట్లు పెరిగి రూ.401.54 లక్షల కోట్లకు చేరింది. ఆసియా, జపాన్ మార్కెట్లు నష్టాలు చవిచూడగా.. షాంఘై, హాంకాంగ్ మార్కెట్లు లాభాల్లో ముగియడం గమనార్హం.ట్రంప్ విరామ ప్రకటనతో మరుసటి రోజే మన సూచీలు దూసుకెళ్లాల్సి ఉన్నా.. మహావీర్ జయంతి కారణంగా నిన్న మార్కెట్లు పనిచేయలేదు.

# జీతాల పెంపు ఇప్పట్లో లేనట్టే..

## ఐటీ దిగ్గజం ఉద్యోగులకు నిరాశ



దేశంలో అగ్ర ఐటీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఉద్యోగులకు నిరాశను కలిగించే చేదు వార్తను చెప్పింది. ఏప్రిల్‌లో ప్రారంభం కావాల్సిన వార్షిక వేతన పెంపును వాయిదా వేసింది.నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేసిన అనంతరం మీడియా సమావేశంలో కంపెనీ ఈ విషయాన్ని ప్రకటించింది.వేతనాల పెంపును ఈ ఆర్థిక సంవత్సరం చివర్లో పరిశీలిస్తామని టీసీఎస్ తెలిపింది. నిర్ణయం తీసుకునే ముందు వ్యాపార వాతావరణం మరింత స్థిరంగా మారడానికి వేచి చూస్తున్నామని కంపెనీ అగ్ర నాయకత్వం వెల్లడించింది. వేతనాల పెంపు ఎప్పుడు చేయాలనేది రానున్న రోజుల్లో నిర్ణయిస్తామని ప్రస్తుత చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ (సీహెచ్ఆర్వో) మిలింద్ లక్కడ్ తెలిపారు. అనిశ్చిత మార్కెట్ పరిస్థితులను ఎదుర్కొంటున్నందున కంపెనీ ఆచితూచి వ్యవహరిస్తున్న వైఖరిని ఆయన ప్రకటన ప్రతిబింబిస్తోంది.ఇప్పటికే చాలా మంది క్లయింట్లు తమ వ్యయాన్ని తగ్గించుకునే సంకేతాలను చూపుతున్నారని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.కృతివాసన్ తెలిపారు. ఇది ఇలాగే కొనసాగితే విచక్షణ వ్యయంలో జాప్యం జరుగుతుందన్నారు. టారిఫ్ సంబంధిత అనిశ్చితి కారణంగా కంపెనీలు తమ బడ్జెట్లను సమీక్షిస్తున్నందున అనేక ప్రాజెక్టులు ఆలస్యమవుతున్నాయని లేదా తగ్గిపోతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.వార్షిక వేతన పెంపును నిలిపివేసినప్పటికీ, టీసీఎస్ త్రైమాసిక వేరియబుల్ పేను కొనసాగిస్తుంది. నాలుగో త్రైమాసికంలో 70 శాతం మంది ఉద్యోగులకు పూర్తి అర్హత కలిగిన వేరియబుల్ వేతనం అందనుంది. మిగతా సిబ్బందికి వ్యాపార పనితీరు ఆధారంగా వేతనాలు చెల్లిస్తారు.వేతనాల పెంపు ఆలస్యమైనా ఫ్రెషర్ల నియామకాలను కొనసాగిస్తామని టీసీఎస్ తెలిపింది.



# టెస్లా కొత్త సైబర్‌ట్రక్ విడుదల..

ప్రముఖ అమెరికా ఎలక్ట్రిక్ కార్ల దిగ్గజం టెస్లా యూఎస్‌లో కొత్త సైబర్‌ట్రక్ వెర్షన్‌ను విడుదల చేసింది. దీని ప్రారంభ ధరను 69,990 అమెరికన్ డాలర్లుగా(రూ.59 లక్షలు) నిర్ణయించింది.ఇది ప్రస్తుతం అందుబాటులో ఉన్న మూడు సైబర్‌ట్రక్ మోడళ్లలో చౌకైనదిగా కంపెనీ పేర్కొంది. కొత్త సైబర్‌ట్రక్ వేరియంట్‌కు సంబంధించిన రేంజ్, టోవింగ్ సామర్థ్యం, యాక్సిలరేషన్ వంటి స్పెసిఫికేషన్లపై కచ్చితమైన వివరాలు వెల్లడించలేదు.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 3.90 | ₹ 3.92 |

**బంగారం ధరలు** (10 గ్రాములు)
హైదరాబాద్

| ₹ 87,450 (22 క్యారెట్లు) | ₹ 95,400 (24 క్యారెట్లు) |
|---|---|

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 1,08,000

ఆన్‌లైన్‌లో అందుబాటులో

# హైసెక్యూరిటీ

- ఆన్‌లైన్‌లో ఇక ఈజీగా
- హైసెక్యురిటీ నెంబర్ పేట్లు
- రాష్ట్రంలో వాహనదారులకు కొత్త నిబంధన
- అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు




**జనంసాక్షి:**రాష్ట్రంలో వాహనదారులకు కొత్త నిబంధన అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త, పాత వాహనాలకు హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్(హెచ్ఎస్ఆర్‌పీ) ఉండాలని ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది.ఇప్పటివరకు 2019 ఏప్రిల్ 1 తర్వాత తయారైన వాహనాలకు మాత్రమే ఈ నిబంధన అమలులో ఉండగా, ఇక నుంచి అంతకు ముందు తయారైన వాహనాలకూ ఈ హెచ్ఎస్ఆర్‌పీ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశిస్తూ రవాణాశాఖ తెలిపింది. ఇందుకు 2025 సెప్టెంబర్ 30 వరకు గడువు నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్‌లోనే సులువుగా ఈ రిజిస్ట్రేషన్ ప్లేట్లను ఎలా పొందాలో తెలుసుకుందాం. వాహనదారులు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మ్యానుఫ్యాక్చరర్స్(సియామ్)కు చెందిన అధికారిక వెబ్‌సైట్ ద్వారా హెచ్ఎస్ఆర్‌పీని పొందవచ్చు. వెబ్‌సైట్ హోమ్ పేజీలో కుడివైపు టాప్‌లో ఉన్న 'బుక్ హెచ్ఎస్ఆర్‌పీ'పై క్లిక్ చేయాలి. ఆ తర్వాత ప్రత్యేకంగా విండో ఓపెన్ అవుతుంది. అందులో ఫుల్‌నేమ్, వాహన రిజిస్ట్రేషన్ నంబర్, ఈమెయిల్, మొబైల్ నంబర్, రాష్ట్రం, జిల్లా వంటివి ఎంటర్ చేసి చెక్‌బాక్స్ క్లిక్ చేసి సబ్మిట్ చేయాలి. మీ వాహనం టైప్(టూ వీలర్, త్రీ వీలర్, ఫోర్ వీలర్, బస్, ట్రక్, కమర్షియల్ వాహనం) సెలెక్ట్ చేసుకోవాలి.ఆ తర్వాత కింద కనిపించే మీ వాహన కంపెనీని సెలెక్ట్ చేసుకోవాలి. ఇక్కడ ప్రత్యేకంగా మరో విండో ఓపెన్ అవుతుంది. అందులో మీకు కావల్సిన 'హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ విత్ కలర్ స్టిక్కర్' అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి.ఇందులో స్టెప్-1 బుకింగ్ డిటెయిల్స్, స్టెప్-2 ఫిట్‌మెంట్ లొకేషన్, స్టెప్-3 అపాయింట్‌మెంట్ స్లాట్, స్టెప్-4 బుకింగ్ సమ్మరీ, స్టెప్-5 వెరిఫై డిటెయిల్స్ అండ్ పే, స్టెప్-6 డౌన్‌లోడ్ రిసిప్ట్ వరకు అన్నింటినీ క్షుణ్ణంగా పూర్తిచేయాలి. స్టెప్-1లో వాహన నంబర్, ఫ్రేమ్/చాసిస్ నంబర్‌లోని చివరి ఐదు నంబర్లు, ఇంజిన్ నంబర్‌లోని చివరి ఐదు నంబర్లు ఎంటర్ చేసి క్యాప్చా నంబర్ ఎంటర్ చేయాలి. ఆ తర్వాత మీకు అందుబాటులో ఉన్న డేట్, టైమ్‌ను ఎంపిక చేసుకోవాలి.ఆ తర్వాత మీకు అందుబాటులో ఉన్న ఫిట్‌మెంట్ లొకేషన్‌లో సర్వీస్ సెంటర్‌ను ఎంచుకోవాలి. అక్కడే మీ వాహన ప్లేట్‌కు ఖర్చు ఎంత అవుతుందో కనిపిస్తుంది. దాన్ని ఎంచుకుంటే బుకింగ్ సమ్మరీ కనిపిస్తుంది. వివరాలు వెరిఫై చేసుకొని పేమెంట్‌కు వెళ్లొచ్చు.అక్కడ క్రెడిట్, డెబిట్, యూపీఐ, నెట్ బ్యాకింగ్ ఆప్షన్లలో ఏదైనా ఎంచుకోవచ్చు.డబ్బులు చెల్లించిన తర్వాత వివరాలు చెక్ చేసుకొని అప్లికేషన్ ప్రింట్ తీసుకోవచ్చు. సంబంధిత సర్వీస్ సెంటర్ వివరాలు, ఫోన్ నంబర్ ఉంటాయి.అపాయింట్‌మెంట్ రోజు ఆర్‌సీ కాపీని వెంట తీసుకెళ్లాలి.ఆ స్లిప్ వ్యాలిడిటీ 28 రోజుల వరకు మాత్రమే ఉంటుంది.ఫిట్‌మెంట్‌కు ఎక్స్‌ట్రా నగదు చెల్లించాల్సిన అవసరం లేదు. ఏవైనా అభ్యంతరాలుంటే మెయిల్‌లో సంప్రదించవచ్చు. కొత్త ప్లేట్ల కోసం ఈ ఏడాది సెప్టెంబరు 30 వరకు ప్రభుత్వం గడువు ఇచ్చింది. ఆలోపు హెచ్ఎస్ఆర్‌పీలను ఏర్పాటు చేసుకోవాలని, వాటిని ఏర్పాటు చేసుకోని వాహనాలు గడువు తర్వాత రోడ్డెక్కితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని అందులో హెచ్చరించింది. ఫిట్‌నెస్ టెస్ట్ సహా వాహనాలకు సంబంధించి రవాణాశాఖ ద్వారా ఏ సేవ పొందాలన్నా ఈ నంబర్ ప్లేట్ ఉంటేనే సాధ్యమని, ఆ నంబర్ ప్లేటు లేని వాహనాలకు రవాణాశాఖలో ఎలాంటి సేవలు ఇవ్వబోమని, ఆ వాహనాలకు ఇన్సూరెన్స్ చేయటం కుదరదని తేల్చి చెప్పటం విశేషం. కొత్తగా వాహనాన్ని కొనుగోలు చేసిన సమయంలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియతోపాటే హెచ్ఎస్ఆర్‌పీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే.హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు (హెచ్ఎస్ఆర్‌పీలు) వల్ల కలిగే ప్రయోజనాలు ఈ ప్లేట్లు ట్యాంపరింగ్ ఆస్కారాన్ని తగ్గిస్తాయి. వాహన రిజిస్ట్రేషన్ నంబర్లను దొంగిలించడం లేదా

# అది మాకు గర్వకారణం

**రాణా అప్పగింతపై స్పందించిన అమెరికా**



26/11 ముంబై ఉగ్రదాడుల కీలక సూత్రధారి తహవూర్ హుసేన్ రాణా.. సుమారు దశాబ్దంన్నర తర్వాత విచారణ ఎదుర్కొనబోతున్నాడు. పాక్ మూలాలు ఉన్న లష్కరే ఉగ్రవాది అయిన రాణాను అమెరికా మార్షల్స్ బుధవారం ప్రత్యేక విమానంలో భారత్‌కు తీసుకొచ్చారు.గురువారం సాయంత్రం ఢిల్లీ పాలెం ఎయిర్‌పోర్టులో జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులకు అప్పగించడంతో అధికారిక ప్రక్రియ ముగిసింది. అయితే ఈ పరిణామంపై అమెరికా స్పందించింది. భారత్‌కు అతన్ని అప్పగించడం గర్వకారణంగా ఉందంటూ ప్రకటించింది."2008 ముంబై ఉగ్రదాడులకు రూపకర్తగా తహవూర్ రాణాపై అభియోగాలు ఉన్నాయి. ఇందుకుగానూ న్యాయస్థానాల్లో విచారణ ఎదుర్కొనేందుకు అతన్ని అమెరికా నుంచి భారత్‌కు తరలించాం" అని విదేశాంగ ప్రతినిధి టామీ బ్రూస్ మీడియాకు వెల్లడించారు.. ముంబైలో నాడు జరిగిన ఉగ్రదాడి యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి చేసింది. కొంతమందికి గుర్తు లేకపోవచ్చు. కానీ, ఒకసారి పరిశీలిస్తే అది ఎంత భయంకరమైందో.. ఈనాటికి ఎంత ప్రాముఖ్యత సంతరించుకుందో తెలుస్తుంది. ఈ దాడులకు బాధ్యులను చట్టం ముందు నిలబెట్టడానికి భారత్ చేస్తున్న ప్రయత్నాలకు అమెరికా చాలా కాలంగా మద్దతు ఇస్తోంది. ఉగ్రవాదం అనే ప్రపంచ మహమ్మారిని ఎదుర్కొనడానికి భారత్, అమెరికా కలిసి కట్టుగా పని చేస్తుంటాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటి నుంచి చెబుతున్నారు. ఈ విషయంలో ఆయన తన నిబద్ధతను కనబరిచారు. అందుకు మేం గర్వపడుతున్నాం" అని టామీ బ్రూస్ ప్రకటించారు. 2009 అక్టోబర్‌లో ముంబై ఉగ్రదాడులు సహా పలు కేసులు ఉన్న డేవిడ్ కోల్మన్ హెడ్లీని అమెరికాలో అరెస్ట్ చేశారు. హెడ్లీ ఇచ్చిన సమాచారంతో ఇల్లినాయిస్ చికాగోలో ఇమ్మిగ్రేషన్ కన్సల్టెన్సీ నిర్వహిస్తున్న తహవూర్ రాణాను అక్టోబర్ 18వ తేదీన ఎఫ్‌బీఐ అరెస్ట్ చేసింది. ఆపై అభియోగాలు రుజువు కావడంతో 14 ఏళ్ల జైలు శిక్ష పడింది. అయితే ముంబై ఉగ్రదాడి కేసులో విచారణ ఎదుర్కొనేందుకు తనను భారత్‌కు అప్పగించకుండా నిలువరించాలంటూ ఇన్నేళ్లపాటు దాదాపు అక్కడి అన్ని కోర్టులను ఆశ్రయిస్తూ వచ్చాడు రాణా. అయితే ఊరట మాత్రం దక్కలేదు.ఈలోపు.. ఈ ఏడాది ఫిబ్రవరిలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికాలో పర్యటించారు. ఆ సమయంలో రాణాను భారత్‌కు అప్పగించే విషయంపై ట్రంప్ స్పష్టమైన ప్రకటన చేశారు. "26/11 ముంబయి ఉగ్రదాడిలో నిందితుడైన అత్యంత ప్రమాదకరమైన వ్యక్తిని భారత్ కు అప్పగిస్తాం. అలాగే త్వరలో మరింతమంది నేరగాళ్ల విషయంలోనూ అదే నిర్ణయం తీసుకుంటాం" అని ఆయన ప్రకటించారు. అందుకు తగ్గట్లే పరిణామాలు చకచకా జరిగి రాణాను భారత్‌కు అమెరికా అప్పగించింది .ఇదిలా ఉంటే.. ఏప్రిల్ 10వ తేదీన భారత్‌లో దిగగానే తహవూర్ రాణాను జాతీయ దర్యాప్తు సంస్థ అరెస్ట్ చేసింది. ఆపై కోర్టులో ప్రవేశపెట్టగా 18 రోజుల ఎన్ఐఏ కస్టడీకి అప్పగిస్తూ ఆదేశాలిచ్చింది.

# జాతీయం అంతర్జాతీయం

# భారతీయులకు అలా జరగాల్సిందే..

## వెలుగులోకి వచ్చిన హెడ్లీతో రాణా సంభాషణలు



**న్యూఢిల్లీ:** ముంబై 26/11 దాడులకు పాల్పడ్డ ఉగ్రవాదులకు పాకిస్తాన్‌లో వీరమరణం పొందే సైనికులకు ఇచ్చే అవార్డు ఇవ్వాలని డేవిడ్ హెడ్లీతో తహవూర్ రాణా జరిపిన సంభాషణ ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. భారత్‌కు రాణా అప్పగింత సమయంలో అమెరికా న్యాయ విభాగం విడు దల చేసిన ఒక ప్రకటన పలు కీలక అంశాలను ప్రస్తావించింది. ఈ అప్ప గింత బాధిత కుటుంబాలకు న్యాయం చేసే కీలక అడుగుగా అభివర్ణించిం ది. ముంబై దాడుల సమయంలో భారత బలగాల చేతుల్లో మరణించిన తొమ్మిది మంది లష్కరే ఉగ్రవాదులకు నిషాన్ ఏ హైదర్(పాక్‌లో వీరమరణం పొందే సైనికులకు ఇ?చ్చే గౌరవం) ఇవ్వాలి అని దాడుల మాస్టర్ మైండ్ హెడ్లీని రాణా కోరారు. అలాగే.. దాడులకు రెండేళ్లకు ముందు నుంచే హెడ్లీ తరచూ చికాగోకు వెళ్లి రాణాను కలుస్తూ వచ్చాడు. ఈ క్రమంలోనే ఎల్ఈటీ కదలికల గురించి, ముంబై దాడుల గురించి వీరిరువురూ చర్చించారు.అప్పటికే చికాగోలో ఇమ్మిగ్రేషన్ వ్యాపారంలో ఉన్న రాణా ముంబైలోనూ ఓ కార్యాలయం తెరవాలని చూశాడు. దానికి ఎలాంటి అనుభవం లేకపోయినా హెడ్లీని మేనేజర్‌ను చేయాలనుకున్నాడు. అలాగే ముంబై దాడుల అనంతరమూ ఈ ఇద్దరూ మాట్లాడుకున్నారు. ఈ క్రమంలో జరిగిన నష్టం గురించి హెడ్లీ ప్రస్తావించగా.. భారతీయులకు ఇలా జరగాల్సిందేనంటూ రాణా బదులిచ్చాడు. అంతేకాదు హెడ్లీ ప్రయాణాలకు అవసరమైన తప్పుడు పత్రాలను కూడా రాణానే సృష్టించేవాడు.

**ముంబై దాడుల్లో భాగస్వాములు**

డేవిడ్ కోల్మన్ హెడ్లీ(దావూద్ గిలానీ), తహవూర్ హుసేన్ రాణా.. ఈ ఇద్దరూ 2008 ముంబై ఉగ్రదాడుల కేసుల్లో ప్రధాన నిందితులుగానే ఉన్నారు. డేవిడ్ హెడ్లీ ప్రధాన సూత్రధారి కాగా.. రాణా అతనికి సహకరించాడని అభియోగాలు ఉన్నాయి. రెక్కీ నిర్వహించడంతో దాడులకు బ్లూప్రింట్ రూపకల్పన తదితర అంశాలను రాణానే దగ్గరుండి చూసుకున్నట్లు నేరారోపణలు ఉన్నాయి.ముంబై దాడులతో పాటు పలు ఉగ్రదాడుల కేసుల్లో 2009 అక్టోబర్‌లో తొలుత హెడ్లీ, ఆపై రాణా అరెస్టయ్యారు. డేవిడ్ హెడ్లీకి అక్కడి కోర్టులు 35 ఏళ్ల కారాగార శిక్ష విధించగా.. అప్రూవర్‌గా మారిపోయి అమెరికా న్యాయ విభాగంతో జరుపుకున్న ఒప్పందం ప్రకారం అతన్ని భారత్‌కు అప్పగించే అవకాశం లేకుండా పోయింది. ఇక.. 2013లో తహవూర్ రాణాకు 14 ఏళ్ల జైలు శిక్ష విధించింది ఇల్లినాయిస్ కోర్టు. దాదాపు ఏడేళ్ల తర్వాత.. 2020లో తహవూర్ రాణాను తమకు అప్పగించాలని భారత్ అమెరికాకు విజ్ఞప్తి చేసింది. మూడేళ్ల తర్వాత.. సెంట్రల్ డిస్ట్రిక్ట్ ఆఫ్ కాలిఫోర్నియా అనుమతించింది. అప్పటి నుంచి అన్నిరకాల కోర్టుల్లో ఊరట కోసం రాణా ప్రయత్నిస్తూ వచ్చాడు. చివరకు అగ్రరాజ్య సుప్రీం కోర్టులోనూ దారులు మూసుకుపోవడంతో.. ఎట్టకేలకు అమెరికా భారత్‌కు అప్పగించింది.

# డబ్బే డబ్బు..

- ఒకేసారి రెండు లాటరీలు..
- అమెరికా వ్యక్తి జాక్‌పాట్

ఎవరికైనా జీవితంలో ఒకసారి లాటరీ తగిలితేనే వాళ్ళు చాలా అదృష్టవంతులు అని చెబుతారు. అలాంటిది ఒకేసారి రెండు లాటరీలు తగిలితే.. వాళ్ళను ఏమనాలి. ఇలాంటి ఘటన ఎక్కడైనా జరుగుతుందా అని మీరు అనుకోవచ్చు.కానీ అమెరికాలోని నార్త్ కరోలినాలో ఇలాంటి సంఘటన వెలుగులోకి వచ్చింది. దీని గురించి పూర్తి సమాచారం ఇక్కడ తెలుసుకుందాం.నార్త్ కరోలినాలోని ఒక వ్యక్తి అప్పటికే గెలుపొందిన లాటరీ బహుమతి రూ. 40 లక్షలు క్లెయిమ్ చేసుకోవడానికి.. గ్రీన్స్‌బోరో రీజినల్ ఆఫీస్ క్లెయిమ్ సెంటర్‌కు వచ్చాడు. ఆ సమయంలో తన కుమార్తె.. అతని పుట్టినరోజును గుర్తుగా ఒక కెనో టికెట్ కొనుగోలు చేసింది. లాటరీలో ఆ టికెట్టుకు సుమారు రూ. 86 లక్షలు వచ్చాయి. ఇలా ఒకేరోజు రెండు లాటరీలు తగిలాయి. ఊహకందని డబ్బు చేతికి రావడంతో ఆ వ్యక్తి, అతని కుటుంబం సంతోషంలో మునిగిపోయింది. ఒక అమెరికన్ వ్యక్తి లాటరీలో భారీ మొత్తంలో డబ్బు గెలుచుకోవడం ఇదే మొదటిసారి కాదు. ఫిబ్రవరిలో కూడా నార్త్ కరోలినాలోని స్టాన్లీకి చెందిన విజేత రాబర్ట్ హోబన్ అనే వ్యక్తి లాటరీ టికెట్ ద్వారా రూ. 95 లక్షల కంటే ఎక్కువ గెలుచుకున్నాడు. ఇతడు లాటరీ టికెట్ కొనుగోలు చేసిన తరువాత, ఆ రాత్రి లా టరీ గెలుచుకున్నట్లు కలగన్నాడు. ఆ కల ఉదయానికి నిజమైంది. కలలో చూసిన మొత్తానికి అతడు గెలుచుకున్నాడు.



అత్యాచార కేసులో పురోగతిపై

# ప్రధాని ఆరా



వారణాసి: పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా తన పార్లమెంటరీ నియోజకవర్గం వారణాసిలో శుక్రవారం పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ.. రాష్ట్రంలో సంచలన సృష్టించిన అత్యాచార ఘటనపై ఆరా తీశారు. కొన్ని రోజుల క్రితం వారణాసిలో 19 ఏళ్ల యువతి సామూహిక అత్యాచారానికి గురైన సంగతి తెలిసిందే. దీనిపై ప్రధానంగా ప్రధాని మోదీ ఆరా తీశారు.ఆ దారుణ ఘటనకు సంబంధించిన నిందితుల్ని అందరన్నీ అదుపులోకి తీసుకున్నారా లేదా అనే విషయాన్ని పోలీస్ కమిషనర్ ని ప్రధాని అడిగి తెలుసుకున్నారు. ప్రధాని వారణాసి పర్యటనలో భాగంగా ఆయనకు మర్యాద పూర్వకంగా కలవడానికి వెళ్లిన సిటీ పోలీస్ కమిషనర్, డివిజనల్ కమిషనర్, డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ లను ప్రధాని మోదీ ప్రశ్నించారు. అత్యాచార ఘటన కేసులో పురోగతి ఎంతవరకూ వచ్చిందని మోదీ అడిగి తెలుసుకున్నారు.ఈ క్రమంలోనే నిందితులకు ఏమైతే శిక్షలు ఉంటాయో అవి అమలయ్యేలా చూడాలన్న మోదీ.. భవిష్యత్ లో ఈ తరహా ఘటనలు జరగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిపై సమాధానమిచ్చిన పోలీస్ కమిషనర్.. కేసులో పురోగతి ఉందని స్పష్టం చేశారు. పలువుర్ని ఇప్పటికే అదుపులోకి తీసుకున్నామన్నారు.కాగా, ఓ యువతిని కిడ్నాప్ చేసి, వారం రోజుల వ్యవధిలో 22 గ్యాంగ్ రేప్‌నకు పాల్పడినట్లు యువతి ఫిర్యాదు చేసింది.. వీరిలో ఆరుగురిని అరెస్ట్ చేశామని, మిగతా వారి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు. నగరంలోని లాల్‌పూర్‌కు చెందిన 19 ఏళ్ల యువతి మార్చి 29వ తేదీన ఫ్రెండ్‌ను కలిసేందుకని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లింది. అయితే కొన్నిరోజుల పాటు తిరిగి రాలేదు. దీనిపై ఏప్రిల్ 4వ తేదీన ఆమె కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.అదే రోజు, పోలీసులు పాండేపూర్ వద్ద డ్రగ్స్ మత్తులో ఉన్న ఆమెను కిడ్నాపర్ల చెర నుంచి విడిపించారు పోలీసులు. అనంతరం ఆమెసొంతింటికి చేరుకుని తనపై లైంగిక దాడి జరిగిన విషయాన్ని తండ్రికి తెలిపింది. ఈ నెల 6న తండ్రితో వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. స్థానిక హుక్కా సెంటర్, ఒక హోటల్, ఒక లాడ్జి, ఒక గెస్ట్ హౌస్‌లో తనపై మొత్తం 22 మంది అత్యాచారానికి ఒడిగట్టినట్లు అందులో ఆరోపించింది.కేసు నమోదు చేసిన పోలీసులు హుకూల్ గంజ్, లాల్‌పూర్ ఏరియాలకు చెందిన కొందరు నిందితులను అదే రోజు రాత్రి అదుపులోకి తీసుకున్నారు.

# ఎవరీ నైనర్ నాగేంద్రన్..?



**చెన్నై:** తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా నైనర్ నాగేంద్రన్ బాధ్యతలు చేపట్టడం దాదాపు ఖరారైంది. ఇటీవల తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా కే అన్నామలై రాజీనామా చేయడంతో ఆ బాధ్యతల్ని నాగేంద్రన్ చేపట్టడం ఇక లాంఛన ప్రాయమే.కేవలం రాష్ట్ర బీజేపీ అధ్యక్షునిగా పోటీలో నిలిచే అభ్యర్థుల పరంగా చూస్తే కేవలం నాగేంద్రన్ నామినేషన్ మాత్రమే వచ్చింది.ఏమైనా అనూహ్య పరిణామాలు ఎదురైతే తప్పా నాగేంద్రన్ ఇక తమిళనాడు బీజేపీ చీఫ్ గా వ్యవహరించడం ఖాయం. ఇప్పటివరకూ కేవలం నాగేంద్రన్ నామినేషన్ మాత్రమే వచ్చిన తరుణంలో ఆయన ఎన్నిక ఏకగ్రీవంగానే జరుగనుంది. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుని ఎంపిక ప్రక్రియలో భాగంగా నాగేంద్రన్ పేరును అధికారికంగా రేపు(శనివారం) ప్రకటించే అవకాశం ఉంది. ఈరోజు(శుక్రవారం) మందీ మార్బలంతో వచ్చి ఆయన నామినేషన్ దాఖలు చేశారు. నాగేంద్రన్ నామినేషన్ దాఖలు చేసే క్రమంలో ఇప్పటివరకూ అధ్యక్షునిగా కొనసాగిన అన్నామలై కూడా రావడం విశేషం. ప్రస్తుతం తమిళనాడు రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నా రు నాగేంద్రన్. బీజేపీ తరపున ఎమ్మెల్యేగా గెలిచి.. ఉపాధ్యక్షుడిగా సేవల అందిస్తూ వస్తున్నారు. గతంలో అన్నాడీఎంకే పార్టీలో కొనసాగిన నాగేంద్రన్.. 2017లో ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరిపోయారు. 2001 మే 19 వ తేదీ నుంచి 2006 మే 12 వరకూ ఆయన రాష్ట్ర రవాణాశాఖ మంత్రిగా కొనసాగారు. అనంత రం రాష్ట్రంలో జరిగిన పరిణామాల నేపథ్యంలో ఎట్టకేలకు బీజేపీ గూటికి చేరారు. ఆయన బీజేపీలో చేరిన మూడేళ్ల తర్వాత అంటే 2020 జూలై 3 వ తేదీన బీజేపీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన బీజేపీ తరపున ఎమ్మెల్యేగా గెలిచారు.2016లో మాజీ సీఎం జయలలిత మరణించిన తర్వాత చాలా మంది ఏఐఏడీఎంకే నేతలు.. బీజేపీలో చేరారు. వారిలో నాగేంద్రన్ కూడా ఒకరు. 2017 ఆగస్టులో కాషాయ జెండా కప్పుకున్నారు నాగేంద్రన్. ఆయనకు ఢిల్లీ అధినాయకత్వంలో మంచి గుర్తింపు ఉంది. 2021లో తిరునెల్‌వెలి నియోజకవర్గం నుంచి పోటీ చేయగా, ఆయనకు మద్దతుగా అమిత్ షా సైతం వచ్చి అక్కడ ప్రచారం చేశారు. సుమారు 23వేలకు పైగా ఓట్లతో డీఎంకే అభ్యర్థిపై నాగేంద్రన్ గెలిచి ఇక్కడ మూడోసారి విజయాన్ని అందుకున్నారు.ఆయన అసలు పేరు.. నాగేందిరేన్ కాగా, రెండో పేరు నాగేంద్రన్. ప్రస్తుతం ఈ పేరుతో మరింత ప్రాచుర్యం పొందారాయన. ప్రస్తుత రాష్ట్ర బీజేపీ అధ్యక్షునిగా ఆయన పేరును మాజీ అధ్యక్షుడు అన్నామలైతో పాటు కేంద్ర మంత్రి ఎల్ మురుగన్, మాజీ కేంద్ర మంత్రి రాధాకృష్ణన్‌లు బలపరిచారు.

# నేతన్నలు, రైతన్నల సంక్షేమంగా ప్రభుత్వ పాలన.



- రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- 34 కోట్లతో నేతన్నలకు లక్ష రూపాయల రుణమాఫీ పూర్తి.
- నేతన్నల జీవనోపాధి కల్పనకు ప్రభుత్వం ప్రత్యేకంగా 900 కోట్ల ఆర్డర్లు అందించాం.
- అపెరల్ పార్క్ లో మరో పరిశ్రమ యూనిట్ ను ప్రారంభించిన మంత్రులు..



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11(జనంసాక్షి)

నేతన్నలు, రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో 7.6 ఎకరాల విస్తీర్ణంలో 62 కోట్లతో లక్షా 73 వేల చదరపు అడుగుల పంక్చుయేట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్( టెక్స్ పోర్ట్)యూనిట్ ను శుక్రవారం చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి ప్రారంభించారు.యూనిట్ లోని ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు.అనంతరం యూనిట్ లోని ఉద్యోగులతో ముచ్చటించారు.

**మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ**

నేతన్నల జీవనోపాధి కల్పించే విధంగా సిరిసిల్ల గడ్డ మీద వర్కర్ టూ ఓనర్, అపెరల్ పార్క్ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రైతన్నలు,నేతన్నల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, వీరిని దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతులు కల్పిస్తూ రాష్ట్ర యువతకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రూ 20 వేల 600 కోట్లతో రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమాని, నేతన్నలకు కూడా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా రూ 34 కోట్లతో లక్ష రూపాయల రుణమాఫీ పూర్తి చేశామని మంత్రి తెలిపారు. నేతన్నలకు పెండింగ్ లో ఉన్న 914 కోట్ల బకాయిలు విడుదల చేయడం జరిగిందన్నారు. ఒకే రోజు వివిధ పథకాల క్రింద 290 కోట్ల నిధులు జమ చేసామని, చేనేత భరోసా, చేనేత బీమా పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో అన్ని శాఖలలో అవసరమైన వస్త్రాలను చేనేత కార్మికుల ద్వారానే కొనుగోలు చేస్తున్నామని, ఇప్పటికే కార్మికులకు రూ 900 కోట్ల ఆర్డర్స్ ప్రభుత్వం అందించిందన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి త్వరలోనే వర్కర్ టు ఓనర్ కార్యక్రమం పునరుద్ధరిస్తామని అన్నారు.చేనేత రంగానికి చెందిన పరిశ్రమలను సిరిసిల్ల , వరంగల్ వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామని, దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న చేనేత కార్మికులు తిరిగి వచ్చేలా మౌలిక వసతుల కల్పన కృషి చేస్తున్నామన్నారు.ప్రభుత్వం ఏ పని చేసినా తెలంగాణ ప్రజల కష్ట ఫలితం మాత్రమేనన్నారు. కేంద్రాన్ని పోషించే రాష్ట్రాలలో తెలంగాణ మందు వరుసలో ఉంటుందన్నారు.పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ గత కాంగ్రెస్ హయాంలో నేతన్నలు కాపాడేందుకు వీలుగా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. నేతన్నలకు అంత్యోదయ కార్డులను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.టెక్స్ పోర్ట్ సంస్థ ప్రతినిధులతో చర్చించి వారికి ఉన్న సమస్యలను పరిష్కరించి నేడు ఈ పరిశ్రమను ప్రారంభించామన్నారు.సిరిసిల్ల నేతన్నలకు దేశవ్యాప్తంగా గుర్తింపు సాధించే విధంగా కృషి చేస్తున్నామన్నారు.

వేములవాడ దేవాలయ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్ లో ప్రత్యేకంగా నిధులు కేటాయించామన్నారు. శాతవాహన విశ్వ విద్యాలయాన్ని తమ ప్రభుత్వం స్థాపించిందని, దీనికి సంబంధించి ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాలలను మళ్లీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో నీటి పారుదల సౌకర్యం, రహదారుల సౌకర్యం, విద్యా, వైద్య సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తున్నామని, అన్ని రంగాలలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచుతామన్నారు. స్థానికులకు వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించే ఇటువంటి పరిశ్రమకు భవిష్యత్తులో ఎటువంటి అవసరమున్న ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందన్నారు.

బీసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బెంగళూరు నగరానికి చెందిన టెక్స్ పోర్ట్ సంస్థ అప్పెరల్ పార్క్ లో రూ 62 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయడం చాలా సంతోషమని, భవిష్యత్తులో పరిశ్రమ విస్తరణకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని, టెక్స్ పోర్ట్ సంస్థ ఇక్కడ మరింత విస్తరించాలని, స్థానికులకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రి ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖలలో అవసరమైన బట్టలను చేనేత కార్మికుల నుంచి సేకరిస్తున్నామని, మహిళా సంఘాలకు ప్రభుత్వం రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయించిందని వీటి ఆర్డర్లను కూడా సిరిసిల్ల నేతన్నలకే ప్రభుత్వం అందించిందన్నారు.

పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం సన్న బియ్యం పథకం అమలు చేస్తుందని వివరించారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు లక్ష రూపాయల రుణ మాఫీ పూర్తి చేశామని,మహిళా సంఘాలలో ఉన్న 65 లక్షల మంది మహిళలకు ఉచిత 2 చీరలు పంపిణీ చేయాలనే నిర్ణయించి ఆ ఆర్డర్ ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి కల్పన దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు.ఈ ప్రాంతంలో

**కాటన్ పరిశ్రమ, పాలిస్టర్ పరిశ్రమ, అనుబంధ రంగ పరిశ్రమలు తీసుకొని రావాలని,**

ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని ఆయన మంత్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రజల చిరకాల కోరిక నూలు డిపోను కూడా వేములవాడలో రూ 50 కోట్లతో ఏర్పాటు చేసుకున్నామని, దీని వల్ల 99 సంఘాలకు ఇప్పటివరకు సబ్సిడీ పై నూలు అందించామన్నారు. అనంతరం పరిశ్రమలో శిక్షణ పొందిన మహిళలకు నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, కంపెనీ సీఈఓ చంద్రశేఖర్ ఎస్పీ మహేష్ బీ గీతే, సెస్ ఛైర్మెన్ చిక్కాల రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ స్వరూప, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీవో రాధా బాయ్, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ రాఘవేందర్, ప్రజా ప్రతినిధులు ప్రజలు కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇక నుంచి "ఆపరేషన్ ఛబుత్ర"

అర్ధరాత్రి అకారణంగా సంచరించే వారిపై చర్యలు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.



ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి).

ఇకనుంచి పట్టణంలో గాని జిల్లాలో ఎక్కడైనా సరేఅర్ధరాత్రి అనవసరంగా, అకారణంగా తిరిగే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ హెచ్చరించారు.ఇక నుంచి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ఛబుత్ర ప్రారంభం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు గత రాత్రి ఆదిలాబాద్ పట్టణంలో రాత్రి 12 గంటల సమయంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి ఆద్వర్యంలో పట్టణంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించగా యువత పెద్ద ఎత్తున అకారణంగా రోడ్లపై, ఆయా కూడళ్ళపై అనవసరంగ తిరుగుతూకనిపించిన 150 మందిని ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఇక నుంచి ప్రతీరోజూ ఆదిలాబాద్ పట్టణంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, పదేపదే సంచరిస్తూ పట్టుబడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. అకారణంగా ఎవరైనా రోడ్లపై మరియు గద్దెలపై హెూటళ్ల ముందు భాగంలో, ప్రధాన కూడళ్ల వద్ద, వారి వారి వీధులలో అనవసరంగా కూర్చోకుండా ఉండాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా పట్టణంలో రాత్రి 10:30 తర్వాత అత్యవసర దుకాణాలు మినహా మిగిలిన వ్యాపార సమూహాలన్నీ మూసి వేయబడతాయని అందుచేత ప్రజలు యువత బయట తిరగడం కూర్చోవడం లాంటివి చేయకూడదని తెలిపారు . ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అర్ధరాత్రి పట్టణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణం కలుగజేయడానికి మరియు యువత ఎలాంటి గొడవలకు దారి తీయకుండా ఉండేందుకు, ప్రమాదాల నివారణకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాను నేర రహిత జిల్లాగా మరియు ఆదిలాబాద్ పట్టణంలో ఎలాంటి నేరాలు, ఘోరాలు జరగకుండా నేరస్తులను గుర్తించడంలో మరియు పట్టుకోవడంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ఆపరేషన్ ఛబుత్రను ప్రారంభించడం జరిగిందన్నారు.

## సామాజిక న్యాయం

### కాంగ్రెస్ ప్రభుత్వం తోటే సాధ్యం



హైదరాబాద్ సిటీ,ఏప్రిల్ 11(జనంసాక్షి) :

పార్టీ జాతీయ విధానాల్లో భాగంగా తెలంగాణలో కులగణన జరిపిన కాంగ్రెస్ పార్టీ బీసీలు 56.36% ఉన్నట్లు లెక్క తేల్చిందని సోషల్ జస్టిస్ క్రెడిట్ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, కాంగ్రెస్ అగ్ర నాయకుడు కేంద్ర స్థాయిలో రాహుల్, రాష్ట్రస్థాయిలో రేవంత్ రెడ్డి, సామాజిక న్యాయానికి న్యాయం చేశారని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. తేలిన లెక్కకు అనుగుణంగానే వారికి విద్య ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఉద్దేశించిన రెండు బిల్లులు ఇటీవల అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం అభినందనీయమని పేర్కొన్నారు. కామారెడ్డి లో చేసిన బీసీ డిక్లరేషన్ మేరకు వారికి రిజర్వేషన్లు కల్పించే విషయంలో ఎక్కడా తప్పటడుగులు వేయకుండా పకడ్బందీగా కులగణనకు పూనుకుందని బీసీల కుల గణన అన్ని రకాల పరిశీలనలో న్యాయపరమైన అంశాలలో నిలబడేలా డెడికేటెడ్ కమిషన్, డాక్యుమెంటేషన్ ద్వారా బిల్లులను ఆమోదించిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల పట్ల తన నిబద్ధతను చాటుకుందని అన్నారు. అడ్డంకులు ఎదురు కావద్దు అని ఉద్దేశంతో వన్ మాన్ కమిషన్ ఏర్పాటు చేసి వ్యూహాత్మకంగా వ్యవహరించిందని కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో వేసిన అపిడవిట్ల వల్లే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైంది అంటూ కొందరు చేస్తున్న వాదన హాస్యాస్పదమని అన్నారు. వర్గీకరణ పై బిజెపికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో వర్గీకరణ ఎందుకు చేయలేదు అని ప్రశ్నించారు.

# రైతన్నలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి.

**ఆరోగ్యం, విద్య మాత్రమే మన భవిష్యత్తు తరాలకు మనం అందించే నిజమైన ఆస్తి.**

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.**

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 11:(జనం సాక్షి)

రైతన్నలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, చెడు అలవాట్లను మెల్ల, మెల్లగా మాని వేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం కాచిరాజుగూడెంలో ఆంధ్రా బ్యాంక్ కర్షక సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై క్షేత్ర స్థాయిలో రైతులతో ఇంటారాక్ట్ అవుతున్న సమయంలో మనకు పూర్వపు జనరేషన్ తాతలు, బామ్మలు మన కంటే మంచి ఆరోగ్యంతో ఉండటం గమనించామని అన్నారు. నేడు వైద్య శిబిరం ద్వారా పరీక్షలు నిర్వహించుకుని అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు.రైతుల ఆరోగ్యం కన్నా ముఖ్యమైన అంశం మరొకటి లేదని అన్నారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ రైతుల కోసం మాత్రమే ఉందని, రైతుల కష్టాలను తొలగింపుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు నమ్మకం కోల్పోవద్దని, మా స్థాయిలో ఉన్న సమస్యలను సంపూర్ణంగా పరిష్కరిస్తామని అన్నారు.



రైతులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, చెడు అలవాట్లను వదిలి వేయాలని కలెక్టర్ సూచించారు. లంగ్స్, లివర్ కిడ్నీ వంటి శరీర అవయవాలను మనం కాపాడుకోవాలని, ఇప్పటికే కాలుష్యం కారణంగా కొంతమేర ఆహారం కలుషితం అవుతుందని, దీనికి చెడు అలవాట్లు తోడైతే ఆరోగ్యం మరింత క్షీణిస్తుందని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. మనం తినే ఆహారంపై తప్పనిసరిగా శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. ఇంటిలో ఉన్న యువకుల ఆహారపు అలవాట్లు గమనించాలని, పౌష్టికాహారం తీసుకునేలా ప్రోత్సహించాలని, వారికి చెడు అలవాట్లు ఏవైనా ఉన్నాయోమో అని ఎప్పటికప్పుడు గమనిస్తూ వారిని సరైన మార్గంలో నడపాలని, ఆరోగ్యానికి మించి ఆస్తి మనం ఏమి ఇవ్వలేమని, ఆరోగ్యం, చదువు ఇది మాత్రమే మన పిల్లలకు మనమిచ్చే ఆస్తులను కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎబిఎఫ్ఎస్ఎస్ ఛైర్మన్ బీరెడ్డి నాగ చంద్రారెడ్డి, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, ఖమ్మం రూరల్ ఎంపిడివో కుమార్, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీవో శ్రేదేవి, పి.హెచ్.సి వైద్యులు బాలకృష్ణ,వ్యవసాయ అధికారి ఉమా నగేష్ ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు క్రాసింగ్ వద్దజరిగే ప్రమాదాలకు ఛిద్రం అవుతున్న బ్రతుకులు

**సిగ్నల్స్ లేని కారణంగానే ఓవిద్యార్థి నిండు జీవితం బలి**

**రోడ్డు భద్రత పై పిల్లలకు తల్లి దండ్రులూ అవగాహన కల్పించాలి**



పెనుబల్లి, ఏప్రిల్ 11(జనం సాక్షి )

ఒక జాతీయ రహదారి మరో రాష్ట్రీయ రహదారి కూడలిగా ఉండే పెనుబల్లి - వి.ఎం. బంజర్ గ్రామాలు ప్రమాదాలకు నిలయంగా మారాయి,యూ టర్న్ లు ఉన్న చోటే టీ-జంక్షన్లు ఉండటం వలన ప్రమాదాలు సంభవిస్తున్నట్లు పలువురు చెప్తున్నారు,పెనుబల్లి మండలం చౌడవరం గ్రామానికి చెందిన వి ఎం బంజర్ హై స్కూల్ విద్యార్థి రోడ్డు ప్రమాదంలో మరణించడం ఎంతోమందిని కలిసివేసింది కలచివేసింది, రోడ్డు ప్రమాదాలకు కారణాలేమిటనేది చర్చనీయాంశంగా మారింది, ఆ పేద ఆదివాసి విద్యార్థి ని బతికించేందుకు ఎంతోమంది ఆర్థిక చేయూతనందించినా ప్రాణం దక్కలేదు, రోడ్డు ప్రమాదాల మూలంగా కొంతమంది మరణించడం మరి కొంతమంది జీవితకాలం అంగవైకల్యంగా మారడం సంభవిస్తుంది,యూ టర్న్ లు, టీ జంక్షన్లు, కాలువలు,వాగులకు అడ్డంగా నిర్మించిన బ్రిడ్జిలు వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని,ఎక్కడికక్కడ ట్రాఫిక్ సిగ్నల్స్ బోర్డు కూడా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు,పోలీసు,ఆర్ అండ్ బీ అధికారులు సంయుక్తంగా ఆలోచిస్తేనే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని చాలామంది అభిప్రాయపడుతున్నారు, ప్రజలకు కూడా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. పెనుబల్లి, వి.ఎం. బంజర్ గ్రామాల వద్ద కొత్తగూడెం,తిరువూరు రోడ్డులలో జాతీయ రహదారి మధ్యలో ఇనుప గ్రిల్ తో నిర్మించిన కంచె వలనే కొన్ని ప్రమాదాలు జరుగుతున్నాయని అభిప్రాయం వ్యక్తం అవుతుంది,వాహనాలపై ప్రయాణించే వారికి ఆ కంచె నల్లగా కనపడటం వల్ల క్రాసింగుల వద్ద ప్రమాదానికి దారితీస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు, ఇన్ని రోడ్డు ప్రమాదాలకు కారణాలు ఎక్కడకక్కడ ట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడమే ఇన్ని అనర్థాలకు కారణాలని పలువురు ఆరోపిస్తున్నారు





సిగ్నల్స్ లేని కారణంగా విద్యార్థి మృతి చెందిన ప్రదేశం.మృతుడు సడియం వంశీ.

**కాటినేని శ్రీనివాసరావు, సామాజిక కార్యకర్త :**

ప్రధానంగా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలి,అది ద్విచక్ర వాహనదారులు, ఫోర్ వీలర్స్ ( ప్రధానంగా కార్లు ) నడిపే వారి విషయంలో వేగం నియంత్రించాల్సి ఉంటుంది, గ్రామ పరిధిలో కూడా అతివేగంగా వాహనాలను నడపడం వలన రహదారులపై నడిచేవారికి ప్రాణాంతకంగా మారుతుంది, ప్రమాద సూచికలపై దృష్టి పెట్టాలి,ప్రధాన రహదారులపై రాత్రి వేళల్లో హై ఫోకస్ లైట్లు వెలిగే విధంగా చూడాలి.

కాటినేని శ్రీనివాసరావు సామాజిక కార్యకర్త.

# కార్మికుల హక్కుల సాధనకై పోరాడండి

**సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**

**రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్**

హయత్ నగర్, ఏప్రిల్ 11 (జనం సాక్షి)



మహనీయుల జయంతి సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్ ఎల్బీనగర్ లోని వారి విగ్రహాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు. మహనీయుల విగ్రహాల వద్ద నుండి మనసురాబాద్, ఆటోనగర్, వనస్థలిపురం, చింతలకుంట, ఎల్బీనగర్, కొత్తపేట, చైతన్యపురి వరకు సిఐటియు ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. నాటికి, నేటికీ దేశంలో దళితులు బలహీన వర్గాల ప్రజలు అనేక దాడులకు గురి అవుతున్నారని అన్నారు. ఆనాడు దాడులకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం కావాలి అంటే విద్య అవసరమని చెప్పి అందరికీ విద్యా ఉద్యోగం వచ్చే విధంగా ఉండాలని రాజ్యాంగంలో పేరుకొన్నారు. కానీ నేటి పాలకులు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో నేటికీ ఇక్కడ, అక్కడ, కాకుండా పరిశ్రమల్లో విద్యాలయాల్లో, పని ప్రదేశాల్లో చాప కింద నీరులా కుల వివక్షత కొనసాగుతుంది. దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీ, ఉద్యోగుల, వివక్ష దాడులకు గురి అవుతున్నారు. వీటికి కారణమవుతున్న కులరహిత సమాజాన్ని సృష్టించాలని కార్మిక వర్గం కృషి చేస్తుందన్నారు. వేల సంవత్సరాల నాటి బూజు పట్టిన మనువాద సిద్ధాంతాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేయాలని తీవ్రంగా ప్రయత్నిస్తుంది. దేశభక్తి ముసుగులో, మతం పేరుతో శ్రామిక ప్రజలు, కార్మికుల్లో చిచ్చు పెడుతుంది. సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలపై హింస రెట్టింపు స్థాయిలో పెరిగింది. అనేక కేసుల్లో బాధితులపై హత్యలు, అత్యాచార ఘటనలను తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. దేశంలో రోజు 86 కు పైగా అత్యాచారాలు, అత్యాచార కేసులు వెలుగులోకి వస్తున్నాయి. ప్రతి గంటకు 49 అమానుష ఘటనలు జరుగుతున్నాయి. వీటన్నిటికీ మూలం బిజెపి పాలకుల అధికారం ఉన్నచోటనే జరుగుతున్నాయి. వీరు అనుసరిస్తున్న మెతక వైఖరి, మహిళల పట్ల చిన్నచూపు తో జరుగుతున్నాయని అన్నారు. కావున ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, మహిళలు మొత్తం ప్రజానీకం సంఘటిత ఉద్యమాలు నడిపి పోరాడి, హక్కులను నిలబెట్టుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి, ఆఫీస్ బేరర్ మల్లె పాక వీరయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి ఎల్లయ్య, సిహెచ్ కృష్ణయ్య, బి కనకయ్య, సిహెచ్ మల్లేశం, లింగం యాదవ్, పి రామస్వామి, మంథని యాదయ్య, పి లక్ష్మయ్య, దుర్గారావు, పి శ్రీనివాస్, పోలే కృష్ణ, కట్టా శ్రీనివాస్, చైతన్య, కే రాములు ఎండి లతీఫ్, చంద్రయ్య, ఎల్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కు ప్రజలు నీరాజనం

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :



రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు ప్రజలు నీరాజనం పలుకుతున్నారని సుడా ఛైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఉస్మాన్ చౌరస్తా నుండి పాదయాత్ర ప్రారంభమై 33,34,35,36,52,53,54 డివిజన్ల మీదుగా కలెక్టరేట్ రోడ్ వరకు కొనసాగింది. ఈ పాదయాత్రను ఉద్దేశించి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ కి వంద సంవత్సరాల క్రితం మహాత్మా గాంధీ అధ్యక్షుడిగా ఉండి స్వాతంత్ర్య పోరాటం చేసిన సంగతి ఈ తరానికి తెలుపాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. డా.బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం గొప్పతనాన్ని ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర కొనసాగుతుందని నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ పాదయాత్ర లో కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి వెల్చాలా రాజేందర్ రావు, నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, ఎం డి తాజుద్దీన్, శ్రవణ్ నాయక్, తాజా మాజీ కార్పొరేటర్ పిట్టల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, సారిలా ప్రసాద్, నేహాల్, ఆహేమద్, పొన్నం శ్రీనివాస్, అజ్మాత్, కృష్ణా, ఖలీల్, వాడే వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్వార్టర్ ఫైనల్స్‌కు ధ్రువ్ కపిలా, తనిషా క్రాస్టో జంట



చైనా యొక్క నింగ్బో నగరంలో జరుగుతున్న బ్యాడ్మింటన్ ఆసియా చాంపియన్‌షిప్ 2025లో భారత జట్టు నుంచి ధ్రువ్ కపిలా మరియు తనిషా క్రాస్టోల జంట అద్భుతమైన ఆటతీరుతో క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నట్లు తాజా వార్తలు వెల్లడించాయి. ఈ జంట ఆసియా స్థాయిలో తమ సత్తా చాటడం భారత బ్యాడ్మింటన్ రంగానికి గర్వకారణంగా మారింది. మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో పోటీ పడుతున్న ఈ జంట, ప్రీ-క్వార్టర్ ఫైనల్‌లో చైనీస్ తైపీ హాంగ్ వెయ్ యే మరియు నికోల్ గోన్జాలెస్ చాన్‌లను ఓడించి తమ ఆటను ఆకర్షణీయంగా నిలిపింది. ఈ విజయం భారత యువ క్రీడాకారులకు ప్రేరణగా నిలుస్తోంది. ధ్రువ్ కపిలా మరియు తనిషా క్రాస్టో జంట గత కొన్ని నెలలుగా అంతర్జాతీయ స్థాయిలో మంచి ప్రదర్శనను అందిస్తూ వస్తోంది. వీరి సమన్వయం, వ్యూహాత్మక ఆట మరియు కోర్టులోని వేగం ఈ విజయానికి బలమైన ఆధారంగా నిలిచాయి. భారత బ్యాడ్మింటన్ సంఘం (బీఏఐ) ఈ జంటపై ప్రత్యేక శ్రద్ధ చూపి, వారి ఆటను మెరుగుపరచేందుకు కృషి చేస్తోంది. ఈ టోర్నమెంట్‌లో భారత సింగిల్స్ ఆటగాళ్లు రెండో రౌండ్‌లో ఓడిపోయినా, ఈ జంట భారత ఆశలను ఆదుకుంది. గతంలో కూడా వీరు అనేక అంతర్జాతీయ టోర్నమెంట్‌ల్లో మెరుపు గెలుపులు సాధించారు.

క్వార్టర్ ఫైనల్‌లో వీరు బలమైన ప్రత్యర్థులను ఎదుర్కోవాల్సి ఉంటుంది, ఎందుకంటే ఆసియా ఛాంపియన్‌షిప్‌లో టాప్ ర్యాంకర్లు పోటీలో ఉన్నారు. అయినా, వారి పరిపక్వ ఆట మరియు ఒకరిపై ఒకరు ఆధారపడే సామర్థ్యం వారికి పోటీలో ముందు ఉండే అవకాశాన్ని ఇస్తుంది. ఈ విజయం భారత డబుల్స్ ఆటపై శిక్షణ మరియు ప్రోత్సాహాన్ని పెంచేందుకు ఒక మంచి అవకాశంగా మారింది. భవిష్యత్‌లో ఈ జంట భారత బ్యాడ్మింటన్‌ను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘనత భారత యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంచే అవకాశం కలిగి ఉంది. ధ్రువ్-తనిషా జంట ఆట దేశవ్యాప్తంగా బ్యాడ్మింటన్‌ను ప్రోత్సహించేందుకు పునాదిగా నిలుస్తోంది. వారి క్వార్టర్ ఫైనల్ ప్రదర్శన అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది, భవిష్యత్ విజయాలు ఎంతటి ఎత్తున ఉంటాయో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# చేతులెత్తేసిన చెన్నై

## 103 కొట్టడానికి నానా తిప్పలు

### కోల్‌కతా సునాయస విజయం.. చెన్నైకు వరుసగా ఐదో ఓటమి

**చెపాక్ స్టేడియంలో చెన్నై తేలిపోయింది. ధోనీ కెప్టెన్సీ చేసే ఈ మ్యాచ్ మామూలుగా ఉండదు.. అని ఎన్నో అంచనాలు పెట్టుకున్న ఫ్యాన్స్ ఆశలపై నీళ్లు చల్లారు చెన్నై ప్లేయర్లు. స్టార్టింగ్ నుంచే టపా టపా వికెట్లను సమర్పించుకున్నారు. హోమ్ గ్రౌండ్ లో చెన్నై మాయాజాలం చేస్తుందనుకున్న ఫ్యాన్స్ శుక్రవారం (ఏప్రిల్ 11) మ్యాచ్ లో నిరాశే ఎదురైంది. కోల్ కతా బౌలింగ్ ధాటికి ఈ ఐపీఎల్ సీజన్ లోనే అత్యల్ప స్కోర్ చేశారు. మొత్తం 20 ఓవర్లలో కేవలం 103 రన్స్ చేసి కోల్ కతా ముందు మోకరిల్లారు.**



ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ గత కీర్తిని మరుగున పారచుకుంటూ, స్వంత మైదానం అయిన చిదంబరం స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో భారీ ఓటమి చవిచూసింది. టాస్ గెలిచిన కోల్‌కతా కెప్టెన్ అజింక్య రహానే బౌలింగ్‌ను ఎంచుకుని, చెన్నై ను బ్యాటింగ్‌కు రప్పించాడు. అయినా, చెన్నై జట్టు కోల్‌కతా స్పిన్నర్ల జాడ్యంలో చిక్కుకుని, తక్కు వ స్కోరుకే పరిమితమైంది. మూడో ఓవర్‌లోనే మొయిన్ అలీ, ఓపెనర్ డాన్ కాన్వే (12)ను ఔట్ చేసి చెన్నైకు మొదటి షాక్ ఇచ్చాడు. ఆ తర్వాత ఆట దిశాహీనంగా సాగింది, వికెట్లు క్రమం తప్పకుండా కరిగిపోయాయి.

చెన్నై నుంచి శివమ్ దూబే (31), విజయ్ శంకర్ (29), రాహుల్ త్రిపాఠి (16) మాత్రమే రెండు అంకెల స్కోర్లు చేశారు. అయితే, రచిన్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, రిషభ్ పంత్, ఎంఎస్ ధోని, నూర్ అహ్మద్, కాంబోజ్ వంటి కీలక ఆటగాళ్లు సింగిల్ డిజిట్‌లకే పరిమితమయ్యారు. స్పిన్‌కు అనుకూలమైన పిచ్‌పై కోల్‌కతా స్పిన్నర్లుసునీల్ నరైన్ (3 వికెట్లు), వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా (రెండేసి వికెట్లు), మొయిన్ అలీ, వైభవ్ అరోరా (ఒక్కో వికెట్) ప్రదర్శన చెన్నై బ్యాట్స్‌మెన్‌ను పరుగులు చేయకుండా అడ్డుకుంది. ఫలితంగా, చెన్నై 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి కేవలం 103 పరుగులు మాత్రమే చేయగలిగింది. 104 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్‌కతా, ఓపెనర్లు సునీల్ నరైన్ (44) మరియు క్వింటన్ డి కాక్ (23) ద్వారా ఘనమైన మొదటి ప్రహారం సాధించింది. డి కాక్‌ను కాంబోజ్ ఔట్ చేసినా, అజింక్య రహానే (20 నాటౌట్) స్థిరంగా ఆడుతూ జట్టును 10.1 ఓవర్లలోనే విజయం దిశగా నడిపించాడు. ఈ ఘనవిజయంతో కోల్‌కతా, చెన్నై ను 8 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. దీంతో చెన్నై ఈ సీజన్‌లో వరుసగా ఐదో ఓటమిని అనుభవించింది, పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో కొనసాగుతోంది.

చెన్నై యొక్క ఈ పరాజయం ధోని నాయకత్వంపై కూడా ప్రశ్నలు లేవనెత్తింది. గతంలో హోమ్ గ్రౌండ్‌లో బలమైన ఆటగా పేరు పొందిన చెన్నై, ఈ సారి స్పిన్ బౌలింగ్‌కు చిక్కుకుని ఆటను పట్టుకోలేకపోయింది. కోల్‌కతా యొక్క సమన్వయ ఆట మరియు స్పిన్నర్ల ప్రభావం ఈ మ్యాచ్‌లో నిర్ణయాత్మకమైనవి. చెన్నై ఈ సీజన్‌లో రికవరీ కోసం కీలక మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నట్లు కనిపిస్తోంది.

టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న కోల్‌కతా బౌలింగ్‌లో పట్టుబిగించింది. మొదట్లో భారీషాట్లు ఆడాలనుకున్న చెన్నై బ్యాటర్లు.. బాల్ స్వింగ్ అవుతుంటే తడబడ్డారు. ఈ క్రమం లో 3వ ఓవర్లో ఓపెనర్ కాన్వే 12 రన్స్ కే మొయిన అలీ బౌలింగ్‌లో ఔటయ్యాడు. కాన్వే గేట్లు ఓపెన్ చేశాడా అన్న ట్లుగా ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు ఒక్కరు కూడా క్రీజులో నిలవలేకపోయారు. ఆ తర్వాత మరో ఓపెనర్ రచిన్ రవీం ద్ర (4) హర్షిత్ రాణా బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చి పెవిలియన్ కు చేరుకున్నాడు. ఓపెనర్లు ఔటయ్యాక.. కాస్త మెరుపులు మెరిపించినట్లు కనిపించిన విజయ్ శంకర్ బారీ షాట్లు కొట్టడానికి తడబడ్డాడు. మూడు లైఫ్‌లు వచ్చినప్పటికీ ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. 21 బాల్స్ లో 2 ఫోర్లు, 1 సిక్స్‌తో 29 రన్స్ చేసి వరుణ్ చక్రవర్తి బౌలింగ్ లో మొయిన్ అలీకి క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఆ తర్వాత రాహుల్ త్రిపాఠి (16), అశ్విన్ (1) వెంట వెంటనే క్యూ కట్టారు. ఇక రవీంద్ర జడేజా, దీపక్ హుడా ఇద్దరు సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో డకౌట్స్‌తో తీవ్ర నిరాశ పరిచారు.

# ముంబయి ఆల్‌రౌండర్ కార్బిన్‌పై ఏడాది నిషేధం



ముంబయి ఇండియన్స్ ప్లేయర్‌కు షాక్ తగిలింది. అతడిని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు బ్యాన్ చేసింది. దీంతో ఆ ఆటగాడు పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో పాల్గొన లేదు. అతడిపై ఏడాది కాలం పాటు నిషేధం ఉంటుందని పీసీబీ వెల్లడిం చింది. సౌతాఫ్రికా ఆల్‌రౌండర్ కార్బిన్ బాష్ ఇటీవల పీఎస్‌ఎల్ ఫ్రాంచైజీ పెషావర్ జల్మీకి ఎంపికయ్యాడు. మరోవైపు ముంబయి ఇండియన్స్ ప్లేయర్ లిజార్డ్ విలియమ్స్ గాయం కారణంగా దూరం కావడం వల్ల కార్బిన్ బాష్‌ను రిప్లేస్‌మెంట్‌గా తీసుకుంది. అయితే ఈ రెండు టోర్నీలు ఒకేసారి జరుగు తుండడం వల్ల కార్బిన్ ఐపీఎల్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాడు. పీఎస్‌ఎల్ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నాడు. దీంతో తమతో చేసుకున్న ఒప్పందం ఉల్లంఘించినందుకు పీసీబీ అతడికి లీగల్ నోటీసులు పంపింది. అలాగే కార్బిన్‌పై ఏడాది నిషేధం విధించింది. కాగా, ఈ సస్పెన్షన్‌పై బాష్ స్పందించాడు. పీఎస్‌ఎల్ నుంచి వైదొలగినందుకు అక్కడి అభిమానులకు క్షమాపణలు చెప్పాడు. 'పీఎస్‌ఎల్‌ను తక్కువ చేయడం నా ఉద్దేశం కాదు. ముంబయి ఇండియన్స్ బలమైన ఐపీఎల్ జట్టు మాత్రమే కాదు. ఇతర లీగ్‌ల్లో కూడా ముంబయి ఫ్రాంచైజీలు ఉన్నాయి. అందుకే నా భవిష్యత్ కోసం ఈ నిర్ణయం తీసుకున్నాను. పీఎస్‌ఎల్ నుంచి వైదొలగినందుకు పాక్ అభిమానులకు సారీ చెబుతున్నా. దీనికి బాధ్యత వహిస్తా. జరిమానాతోపాటు నిషేధాన్ని కూడా అంగీకరిస్తున్నా. భవిష్యత్‌లో మళ్లీ పీఎస్‌ఎల్‌లో ఆడతానని ఆశిస్తున్నా' అని బాష్ పేర్కొన్నాడు. సాధారణంగా పీఎస్‌ఎల్ ప్రతి సీజన్ ఫిబ్రవరి, మార్చి నెలలో జరగుతుంది. కానీ, పాకిస్థాన్ క్రికెట్ షెడ్యూల్ బిజీగా ఉండడం వల్ల ఏప్రిల్- మే విండోలోనే టోర్నీ నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 11న ఇది ప్రారంభం కానుంది. దీంతో ఐపీఎల్- పీఎస్‌ఎల్ టోర్నీల్లో క్లాష్ ఏర్పడింది. ఈ క్రమంలోనే బాష్ పీఎస్‌ఎల్ కంటే ఐపీఎల్‌లో ఆడేందుకే మొగ్గు చూపాడు. అంతేకాకుండా సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో బాష్ ముంబయి కేప్ టౌన్ ఫ్రాంచైజీకి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

# ప్రియాంష్ ఆర్యపై ప్రీతి ఎమోషనల్ ట్వీట్



పంజాబ్ కింగ్స్ యువ బ్యాట్స్‌మన్ ప్రియాంష్ ఆర్య తన అద్భుతమైన ఆటతీరుతో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారిన నేపథ్యంలో, బాలీవుడ్ నటి, సహ యజమాని ప్రీతి జింటా తనపై ప్రేమను, గర్వాన్ని హృదయ పూర్వకంగా వ్యక్తం చేశారు. ఏప్రిల్ 8, 2025న కొత్తగా నిర్మించబడిన ముల్లాన్‌పూర్ క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ప్రియాంష్ ఆర్య చెన్నై సూపర్ కింగ్స్‌పై అజేయ సెంచరీతో (42 బంతుల్లో 103 పరుగులు) చరిత్ర సృష్టించాడు. అతని పర్ఫార్మెన్స్ కేవలం అభిమానులను, జట్టును మాత్రమే కాదు, ప్రీతి జింటా వంటి యజమానులను కూడా ఆకర్షించింది. ఆ మ్యాచ్ అనంతరం, ప్రీతి జింటా (మాజీ ట్విట్టర్) ద్వారా ఒక భావోద్వేగ గమనికను పంచుకున్నారు. " రాత్రి చాలా ప్రత్యేకంగా మారింది. మేము ఒక లెజెండ్ గర్జనను చూశాం, ఒక ప్రకాశవంతమైన నక్షత్రం జన్మించడాన్ని చూశాం!" అంటూ ఆమె మొదలుపెట్టారు. కొన్ని రోజుల క్రితం ప్రియాంష్‌ను మొదటిసారి కలిసినప్పుడు అతను సిగ్గుపడేలా, నిశ్శబ్దంగా ఉన్నాడని, మాట్లాడేందుకు కూడా ముందుకురాలేదని ఆమె చెప్పారు. అయితే మైదానంలో అతని ఆటతీరు దాని పూర్తి విరుద్ధంగా ఉండటం అద్భుతం అని ఆమె పేర్కొన్నారు. "ముందుగా మైదానంలో ఎంతో ఆత్మవిశ్వాసంతో బ్యాటింగ్ చేసి, 42 బంతుల్లో 103 పరుగులు చేయడం చాలా గొప్ప విషయం. నిన్ను చూసి ఎంతో గర్వంగా ఉంది ప్రియాంష్," అని ప్రీతి పేర్కొన్నారు. "మాటల కంటే చర్యలు ఎలా బిగ్గరగా మాట్లాడతాయో నువ్వే ఉదాహరణ. నవ్వుతూ, ప్రకాశిస్తూ ఉండి మైదానంలోనూ బయటనూ అందరికీ స్ఫూర్తిగా ఉండి," అంటూ ఆమె ఎమోషనల్ మెసేజ్‌ను ముగించారు.

## వైట్-బాల్ కెప్టెన్‌గా హ్యారీ బ్రూక్



ఇంగ్లాండ్ క్రికెట్ జట్టు కొత్త శకాన్ని ప్రారంభించింది, 26 ఏళ్ల హ్యారీ బ్రూక్‌ను వైట్-బాల్ కెప్టెన్‌గా నియమించడం ఈ రోజు ప్రధాన ఆకర్షణ. జోస్ బట్లర్ ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఓటమి తర్వాత రాజీనామా చేయడంతో ఈ మార్పు వచ్చింది. బ్రూక్ టీ20 లీగ్‌ల నుంచి దూరమవుతూ జాతీయ బాధ్యతలపై దృష్టి సారిస్తున్నాడు. ఈ నిర్ణయం ఇంగ్లాండ్ జట్టును పునరుద్ధరణ దిశగా తీసుకెళ్తుందో లేదో చూడాలి. అభిమానుల్లో ఈ మార్పు వివాదాస్పద చర్చలకు దారితీసింది, ముఖ్యంగా బట్లర్ యొక్క విజయవంతమైన నాయకత్వం తర్వాత. ఈ మార్పు జట్టు భవిష్యత్‌పై ఎలా ప్రభావం చూపుతుందో రాబోయే మ్యాచ్‌ల్లో తెలిసే అవకాశం ఉంది

## టీ20 ప్రపంచ కప్ 2025



భారత జట్టు టీ20 ప్రపంచ కప్ 2025 కోసం సిద్ధమయ్యేందుకు కొత్త వ్యూహంతో ముందుకు వెళ్తోంది. ఆటగాళ్ల భార్యలు, భర్తలు పోటీల్లో పాల్గొనకూడదని నిర్ణయించడం ఈ సమయంలో చర్చనీయాంశంగా మారింది. ఈ నిర్ణయం ఆటగాళ్ల దృష్టిని పూర్తిగా క్రికెట్‌పై కేంద్రీకరించేందుకు ఉద్దేశించబడింది. భారత జట్టు ఈ ఏడాది ఆస్ట్రేలియాలో 3 ఒడిఐ మరియు 5 టీ20 పోటీలతో శిక్షణ తీసుకోనుంది. గత సీజన్‌లో గెలిచిన గెలుపులను పునరుద్ధరించేందుకు జట్టు ఆసక్తిగా ఉంది. అయినప్పటికీ, ఆటగాళ్ల ఎంపికలపై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయి, ఇది అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఈ మార్పులు జట్టు ప్రదర్శనను ఎలా ప్రభావితం చేస్తాయో రాబోయే రోజుల్లో తెలిసే అవకాశం ఉంది.







# జీహెచ్‌ఎంసి చరిత్రలోనే అత్యధికంగా పన్ను వసూళ్ల రికార్డు

- సమిష్టి కృషితో ఆస్తిపన్ను వసూళ్లలో జీహెచ్‌ఎంసీ కొత్త రికార్డు సాధ్యమైంది
- ఆస్తి పన్ను వసూళ్లకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు, మెమోంటోలు అందజేసి అభినందనలు తెలిపిన జీహెచ్‌ఎంసి కమిషనర్

**హైదరాబాద్ సిటీ ,ఏప్రిల్ 11(జనంసాక్షి):** ఆస్తిపన్ను వసూళ్లలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) రికార్డ్ స్థాయిలో అద్భుతమైన వసూళ్లను సాధించి చరిత్ర సృష్టించిందని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి అన్నారు. రూ.2 వేల కోట్లకు పైగా ఆస్తిపన్ను వసూలు చేయడంలో క్షేత్రస్థాయి అధికారులు బాగా పని చేశారని అన్నారు.జిహెచ్ఎంసికి 2024-25 ఆర్థిక సంవత్సరానికి రికార్డ్ స్థాయిలో ఆస్తి పన్ను వసూలు అయిన నేపథ్యంలో, అందుకు కృషి చేసిన రెవెన్యూ అధికారులు, బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, ఏఎంసిలు, డిప్యూటీ కమిషనర్లకు శుక్రవారం బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ... గతంలో ఎప్పుడూ వసూలు కానంతగా రికార్డు స్థాయిలో ఈ సంవత్సరం లక్ష్యాన్ని మించి పన్ను వసూలు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు.పన్ను వసూలు ఎంత ఎక్కువగా వస్తే ప్రజలకు అంత బాగా సేవలు అందించవీలుంటుందన్నారు.ఎన్నో అభివృద్ధి పనుల ద్వారా ప్రజలకు మౌలిక వసతులు కల్పన, సుస్థిర అభివృద్ధి జరగాలంటే పన్నుల వసూలు సవ్యంగా కావాలన్నారు. ఆస్తి పన్ను బకాయిలపై వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓటిఎస్) పథకం అమలుతో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. అధికారులు, ఆయా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పన్ను చెల్లింపు దారులను ప్రోత్సహించడంతో ఈ ఏడాది అత్యధికంగా పన్ను వసూలైందని తెలిపారు. పూర్తి బాధ్యత, శ్రద్ధతో పన్నుల వసూళ్లలో భాగస్వాములైన వివిధ కేటగిరీ ఉద్యోగులు, అధికారులను ప్రతి ఒక్కరిని ఈ సందర్భంగా కమిషనర్ అభినందించారు.గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది రూ. 121 కోట్లకు పైగా ఆస్తిపన్ను అదనంగా వసూలు అయిందని, గత ఆర్థిక సంవత్సరం 2023-2024 లో ఆస్తి పన్ను రూ. 1917 కోట్లు వసూలు కాగా, 2024-2025 ఆర్థిక సంవత్సరం రూ. 2038 కోట్ల రూపాయలకు పైగా పన్ను వసూలు అయిందని అన్నారు. ఎస్టేట్ విభాగం నుండి కూడా ఈ సంవత్సరం రెవెన్యూ పెరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అత్యధికంగా పన్ను వసూళ్లు చేసిన బిల్ కలెక్టర్లకు, ట్యాక్స్ కలెక్షన్ ఇన్స్పెక్టర్లకు, డిప్యూటీ కమిషనర్ లకు, ఏఎంసి లకు, జోనల్ కమిషనర్ లకు ప్రశంసా పత్రాలు, మెమోంటోలు అందజేసి కమీషనర్ అభినందనలు తెలిపారు.

ఈ ఆర్థిక సంవత్సరం 2025-26కు గాను రూ.3వేల కోట్లు ప్రాపర్టీ ట్యాక్స్ వసూళ్ల అంచనా లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కమిషనర్ లు అనురాగ్ జయంతి, వేణుగోపాల్ రెడ్డి, రఘు ప్రసాద్, వేణుగోపాల్, సామ్రాట్ అశోక్, సరోజ, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, ఉపేందర్ రెడ్డి, రవికిరణ్, వెంకన్న, సిసిపి శ్రీనివాస్, జాయింట్ కమిషనర్ మహేష్ కులకర్ణి, డిప్యూటీ కమిషనర్లు, ట్యాక్స్ ఇన్ స్పెక్టర్లు, ఏఎంసి లు, బిల్ కలెక్టర్లు, ఐటి విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# నేరాల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

- ఒక్క సీసీ కెమెరా 100 మందితో సమానం
- రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు


**కీసర, ఏప్రిల్ 11(జనం సాక్షి):** నేరాల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. శుక్రవారం నాగారం మున్సిపాలిటీ లోని ల్యాండ్ మార్క్ కన్వెన్షన్ హాల్ లో రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని 11 పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు చోట్ల ఏర్పాటు చేసిన 1460 సీసీ కెమెరా లను రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ కెమెరాలతో అనేక నేరాలు వేగవంతంగా ఛేదించబడుతున్నాయని అన్నారు. ఒక్క కెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వాటిని కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేసి ఆయా ప్రాంతాల్లోని పరిస్థితులను సమీక్షిస్తున్నామని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కాలనీలప్రజా ప్రతినిధులు, ప్రజలు సమక్షిగా ఏర్పడి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మల్కాజిగిరి జోన్ పరిధిలో ని పలు కాలనీలలో కాలనీ వాసులు 410 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నారని, కాలనీ వాసులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు. అనంతరం సొంత నిధులతో కాలనీలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్న వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ పద్మజ రెడ్డి, అడిషనల్ డిసిపి వెంకట రమణ, ఏసీపీ చక్రపాణి, ఏసీపీ మహేష్ గౌడ్, ఏసీపీ నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గావ్ చలో.. బస్తీ చలో కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

### కేంద్ర ప్రభుత్వ వీప్ చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

**మోమిన్ పేట ఏప్రిల్ 11 (జనం సాక్షి):** భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టిన గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు గ్రామ గ్రామాల్లో బిజెపి కార్యకర్తలు ముందుకు సాగాలని భారత ప్రభుత్వ విప్ చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం మోమిన్ పేట మండల కేంద్రంలోని గల సేవకుడు అమరేందర్ రెడ్డిని కలిసి పార్టీ కోసం పనిచేయాలని ఆయన కొరియర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ఇస్తున్న సున్నబియ్యానికి కాంగ్రెస్ పార్టీ ఇస్తున్నట్లు ప్రచారం చేయడం మానుకోవాలని ఆయన సూచించారు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఉచిత రేషన్ సరుకులు అందిస్తున్న నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలపాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కోఆర్డినేటర్ వడ్ల నందు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు అశిరెడ్డి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మహిపాల్ జిల్లా బీజేవైఎం ఆర్టిఏ సభ్యుడు ఎల్ రఘునాథ్ రెడ్డి పటేల్ చంద్రశేఖర్ మాణిక్ రెడ్డి చక్రం పల్లి వెంకటరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మహేష్ బాబు వివిధ గ్రామాల బిజెపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# మహాత్మా జ్యోతి రావు పులే గొప్ప సంఘ సంస్కర్త



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 11 (జనం సాక్షి) :** బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, సామాజిక ఉద్యమకారుడని, గొప్ప సంఘ సంస్కర్త అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు.శుక్రవారం మహాత్మా జ్యోతి రావు పులే 199వ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద మహాత్మా జ్యోతి రావు పులే విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజల్లో వెలుగు నింపిన సామాజిక తత్వవేత్త అని అన్నారు. విద్యతోనే సామజిక అభివృద్ధి సాధ్యమని, కుల మతాల వ్యతిరేకంగా సమానత్వం కోసం పోరాడిన మహాత్ముడని కృషి మరువలేనిదని ఆయన అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు వి. ఎచ్ హనుమంత్ రావు , మాజీ శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్ ,కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొని పూలే విగ్రహానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు , కమీటి సభ్యులు, నార్సింగి ఏఎంసి చైర్మన్ కోట వేణు గౌడ్,గుడిమల్కాపూర్ ఏఎంసీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మాజీ మహేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, సురేష్ గౌడ్, శ్రవణ్, ధనుంజయ్ ,రాఘవేంద్ర డైరెక్టర్లు ఏర్పుల కుమార్, బండారి శంకర్, లక్ష్మీ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## అపార్ట్మెంట్లో అగ్నిప్రమాదం

### పిల్లల్ని కాపాడేందుకు తల్లి సాహసం

**అహ్మదాబాద్:** గుజరాత్లోని అహ్మదాబాద్ లో ఓ అపార్ట్మెంట్లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అపార్ట్మెంట్ ఆరో అంతస్తులో దట్టమైన పొగతో కూడిన మంటలు చెలరేగాయి. దీంతో అపార్ట్మెంట్ వాసులు భయాందోళనకు గురయ్యారు. ఈ క్రమంలో తన ఇద్దరు పిల్లలను రక్షించేందుకు ఓ తల్లి సాహసం చేసింది. బాల్కనీ నుంచి ఇద్దరు పిల్లలను ఒకరి తర్వాత ఒకరిని స్థానికుల సాయంతో కాపాడింది. తొలుత చిన్న కుమార్తెను గాల్లో వేలాదిస్తూ రక్షించాలని కోరగా.. స్థానికులు ఆమెను కాపాడారు. పెద్ద కుమార్తెను అదే విధంగా జార విడిచింది. ఆపై తను కూడా బాల్కనీ నుంచి కిందకు ప్రమాదకరంగా వేలాడుతూ ఇద్దరు వ్యక్తుల సాయంతో ప్రాణాలు కాపాడుకోగలిగింది. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది.

# వరంగల్ సభకు దండుకట్టండి





- పాతికేళ్ల పార్టీ సభ దద్దరిల్లాలి
- గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలి
- రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**భద్రాచలం, ఏప్రిల్ 11 జనంసాక్షి :** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భద్రాచలం నియోజకవర్గం నుంచి గులాబీ శ్రేణులంతా దండుకట్టాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. పార్టీ పాతికేళ్ల సభ కనీవినీ ఎరుగని రీతిలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భద్రాచలం నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ ఇంచార్జ్ మానె రామకృష్ణ అధ్యక్షతన స్థానిక రెడ్డి సత్రంలో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రవిచంద్ర వరంగల్ సభ విజయవంతానికి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఏప్రిల్ 27 గులాబీ పార్టీ పండుగ రోజని, ఆ రోజు గ్రామ గ్రామాన గులాబీ జెండాలు రెపరెపలాడాలని అన్నారు. మీరంతా కష్టపడి గెలిపిస్తే.. ఇక్కడి ఎమ్మెల్యే మిమ్మల్ని, పార్టీని ద్రోహం చేసి వెళ్లిపోయారు. అయినా బాధ లేదు. రేపో మాపో మళ్లీ ఉప ఎన్నికలు రాబోతున్నాయి. ఈ ఎన్నికల్లో కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ మళ్లీ గెలవడం ఖాయం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అంశాల్లో విఫలమవుతోంది. హామీల అమలు దగ్గర నుంచి, పాలనా పరమైన నిర్ణయాల వరకు అభాసుపాలవుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని.. కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు మాట్లాడుతూ వరంగల్ సభ దిగ్విజయానికి అందరూ కలిసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ మానే రామకృష్ణ, నాయకులు రావులపల్లి రాంప్రసాద్, వివిధ మండలాల పార్టీ బాధ్యులు రాంబాబు, నర్సింహ మూర్తి, దొడ్డి తాతారావు, ఆకోజు సునీల్, కృష్ణారెడ్డి, కణితి రాముడు, బోదెబోయిన బుచ్చయ్య, రేసు లక్ష్మీ, సీతా మహాలక్ష్మి పాల్గొన్నారు.

# సాంఘిక సమానత్వ సాధనే ఫూలేకు నిజమైన నివాళి

- **సింగరేణి భవన్‌లో ఫూలే జయంతి సభలో సీఎండీ ఎన్.బలరామ్**



**(ప్రత్యేక ప్రతినిధి/ జనం సాక్షి) :** మహాత్మా జ్యోతిరావ్ ఫూలే మహిళా విద్య కోసం, బడుగు వర్గాల అభ్యున్నతి కోసం, సకలజనుల సామాజిక న్యాయం కోసం పోరాడారని, సమాజంలో సాంఘిక సమానత్వం సాధించి చూపటమే మహత్మ జ్యోతిరావ్ ఫూలేకి నిజమైన నివాళి అవుతుందని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో జరిగిన మహాత్మా జ్యోతిరావ్ ఫూలే జయంతి ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా మహత్మ జ్యోతిరావ్ ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రసంగిస్తూ 150 సంవత్సరాలకు పూర్వమే జ్యోతిరావ్ ఫూలే అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, మహిళల విద్య కోసం అవిశ్రాంతంగా శ్రమించారని, అణిచివేత చర్యలకు వ్యతిరేకంగా దళితుల తరఫున పోరాడారని వివరించారు. తన భార్య సావిత్రి ఫూలేకి స్వయంగా విద్య నేర్పి, మహిళ ఉద్యమానికి నాయకత్వం వహించేలా చేశారని, ఆయన గొప్ప నిస్వార్థ సంఘ సంస్కర్త, మానవతావాది అని ప్రశంసించారు. సనాతన మూఢాచారాలకు వ్యతిరేకంగా ఆయన ఉద్యమాలు నడిపారని, అన్ని జాతుల, కులాల వారికి సాంఘిక, ఆర్థిక సమానత్వం కోసం తన జీవితాన్ని ధారపోసారని, ఆయన మహోన్నత సిద్ధాంతాలు మనకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సభా కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం.సుభాని అధ్యక్షత వహించి మాట్లాడారు. బీసీ ఉద్యోగ సంఘాల ప్రతినిధిగా డీ.జీ.ఎం చౌటపల్లి ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు. సింగరేణి భవన్ ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

# యూనియన్ల పేరుతో టీజీఎస్‌ఆర్టీసీపై అసత్య ఆరోపణలు

- **దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన యాజమాన్యం**

**హైదరాబాద్, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** యూనియన్ల పేరుతో కొందరు అసత్య ఆరోపణలు చేస్తోన్న విషయం టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం దృష్టికి వచ్చింది. కొంతకాలంగా తమ మనుగడ కోసం వారు ఇష్టారీతిన మాట్లాడుతూ, ప్రకటనలు జారీ చేస్తూ ఆర్టీసీ ఉద్యోగులను గందరగోళానికి గురిచేస్తున్నారు. తాజాగా ఎస్‌ఆర్‌బీఎస్‌ను సంస్థ రద్దు చేస్తోందంటూ ఉద్యోగులను తప్పుదారి పట్టించి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. సంస్థ ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా ఉద్దేశపూర్వకంగా చేస్తోన్న ఈ దుష్ప్రచారాన్ని టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం తీవ్రంగా ఖండిస్తోంది. యూనియన్ లీడర్లమంటూ కొందరు చేస్తోన్న తప్పుడు ప్రచారాన్ని, పుకార్లని నమ్మి ఆందోళనకు గురికావొద్దని ఉద్యోగులకు యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగానే డిపోల ప్రైవేటీకరణ అంటూ లేనిపోని అపోహలను ఉద్యోగుల్లో సృష్టిస్తున్నారు. ఎలక్ట్రిక్ బస్సులతో ఒక్క ఉద్యోగిని కూడా తొలగించే పరిస్థితి ఉండదని యాజమాన్యం స్పష్టం చేసింది. ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో ఉద్యోగులకు ఎలాంటి అపోహ, ఆందోళన అవసరం లేదని పేర్కొంది.



కొత్త పాలకమండలి వచ్చాక ప్రతి నెల ఒకటో తేదినే ఉద్యోగులకు వేతనాలను సంస్థ చెల్లిస్తోందని, ఆర్థిక సంవత్సర ముగింపు కారణంగా బ్యాంక్ రుణాల సర్దుబాటు నేపథ్యంలో ఈ మార్చి నెల వేతనాల్లో కొంత జాప్యం జరిగిందని, ఈ మార్చి మినహా మూడేళ్లుగా ప్రతి నెల క్రమం తప్పకుండా ఒకటో తేదినే ఉద్యోగులకు వేతనాలను సంస్థ చెల్లిస్తూ వచ్చిందని తెలిపింది. భవిష్యత్ లో వేతనాల విషయంలో ఎలాంటి జాప్యం జరగకుండా సంస్థ చర్యలు తీసుకుంటామని తెలిపింది. సంస్థలో కీలకమైన ఉద్యోగుల సంక్షేమాన్ని యాజమాన్యం విస్మరిస్తోందని జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదు. గత మూడున్నరేళ్లుగా సంస్థలో సంక్షేమ పరంగా ఎలాంటి సంస్కరణలను యాజమాన్యం తీసుకువచ్చిందో ఉద్యోగులకు తెలుసు. యూనియన్ లీడర్లు అవేం పట్టించుకోకుండా రోజుకో ప్రకటనను జారీ చేస్తూ ఉద్యోగులను తప్పుదారి పట్టించే విధంగా వ్యవహారించడం అనేది మంచి పద్దతి కాదు. ఎంతో కాలం సంస్థపై ఆధారపడి జీవించి.. పదవీ విరమణ చేసిన తర్వాత బయటకు వెళ్లి టీజీఎస్‌ఆర్టీసీ ప్రతిష్ఠకు భంగం కలిగించే నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదు. ఇప్పటికైనా సంస్థపై దుష్ప్రచారాన్ని మానుకోవాలని యాజమాన్యం హితవు పలికింది. తమ మనుగడ కోసం కొందరు ఉద్దేశపూర్వకంగా చేస్తోన్న ఆరోపణలను నమ్మి ఆందోళనకు గురికావొద్దని ఉద్యోగులకు విజ్ఞప్తి చేస్తోంది. ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కట్టుబడి ఉందని, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పెండింగ్ అంశాలను త్వరలోనే పరిష్కారం అవుతాయని, ఎలాంటి గందరగోళానికి గురికావొద్దని స్పష్టం చేస్తోంది. అసలు ఎస్‌ఆర్బీఎస్ మూసివేత అంశ ప్రతిపాదనే యాజమాన్యం చేయలేదని, ఉద్యోగులను రెచ్చగొట్టేందుకే కొందరు ఈ అంశాన్ని ఇప్పుడు తెరపైకి తీసుకువస్తున్నారని, అలాంటి వాళ్ల మాటలు నమ్మొద్దని సూచిస్తోంది. ఉద్యోగులకు లబ్ది చేకూర్చే అన్ని అవకాశాలను సంస్థ పరిశీలిస్తున్నట్లు ప్రకటించింది.

# ములుగు జిల్లా ఎస్పీ డా.శబరీష్ ఎదుట లొంగిపోయిన 22 మంది మావోయిస్టు



**ములుగు బ్యూరో,ఏప్రిల్11(జనం సాక్షి):** ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ కి చెందిన 22మంది మావోయిస్టు సభ్యులు ములుగు జిల్లా ఎస్పీ డా.శబరీష్ పి ఎదుట లొంగిపోయారు. తెలంగాణ పోలీస్ శాఖ ఆద్వర్యంలో ములుగు జిల్లా పోలీసులు, సిఆర్పిఎఫ్ 39 బెటాలియన్ అదికారుల సమక్షంలో అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం కోసం నిర్వహిస్తున్నటువంటి "పోరుకన్నా ఊరు మిన్న, మన ఊరికి తిరిగి రండి" కార్యక్రమం ద్వారా ములుగు జిల్లాలో లొంగిపోయినటువంటి మావోయిస్టు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకొని హింసాత్మక నక్సలిజం మార్గాన్ని వదిలిపెట్టి కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకొని వివిధ హోదాలో పనిచేయుచున్న 22 మంది నిషేదిత సిపిఐ మావోయిస్టులు అనగా ఎసిఎం-03, పార్టీ సభ్యుడు - 01,మరియు ఆర్పిసి కమిటీకి చెందిన 18 మంది,మొత్తం 22 మంది శుక్రవారం రోజున ములుగు ఎస్పీ ముందు లొంగిపోయారు.

**లొంగిపోయిన వారి వివరాలు**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం యకన్నగూడెం గ్రామానికి చెందిన మడవి మాస, ఎసిఎం, (పిపిసిఎం) హోదాలో బెటాలియన్ నందు పనిచేస్తున్నాడు. ఇతను 2010 సంవత్సరంలో మావోయిస్టు పార్టీలో చేరి బెటాలియన్ కమాండర్ ఇడుమా ఆద్వర్యంలో పనిచేస్తూ పలు హింసాత్మక ఘటనలలో పాల్గొనడం జరిగింది. ఇతను 2013 సంవత్సరంలో పార్టీ సభ్యుడు హోదా నుండి ఎసిఎం గా ప్రమోషన్ పొందినాడు.ఇతను మార్చి 2017 లో బెజ్జి పోలీస్ స్టేషన్ పరిదిలో కొత్త చెరువు అంబుష్ ఘటనలో 12 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించన సంఘటనలో, అదే సంవత్సరం ఏప్రిల్ నెలలో బుర్కపాల్ గ్రామం వద్ద రోడ్డు పనుల రక్షణ కోసం వచ్చినటువంటి సీఆర్పీఎఫ్ పోలీసులపై దాడి చేసి 25 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించన ఘటనలో మరియు ఏప్రిల్ 2021 సంవత్సరంలో టేకులగుర్మా గ్రామం వద్ద పోలీసులపై చేసిన దాడిలో డిఆర్జి/సిఆర్పిఎఫ్ జవాన్లు 24 మంది మరణించిన ఘటనలలో పాల్గొనడం జరిగింది.చతిస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా మల్లంపేట గ్రామానికి చెందిన ముచ్చకి జోగా రామ్ అలియాస్ జోగా పామెడ్ ఏరియా కమిటీలో ఎసిఎం హోదాలో పని చేస్తున్నాడు. ఇతనికి పార్టీ సభ్యుడు నుండి 2016 సంవత్సరంలో ఏరియా కమిటీ సభ్యుడిగా హోదా పొంది కోమటిపల్లి ఆర్పిసి కి మిలిషియా చీఫ్ గా పనిచేస్తున్నాడు. ఇతను 2017 ఏప్రిల్ నెలలో బుర్కపాల్ గ్రామం వద్ద రోడ్డు పనుల రక్షణ కోసం వచ్చినటువంటి సీఆర్పీఎఫ్ పోలీస్ల పై దాడి చేసి 25 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించన ఘటనలో మరియు పామెడ్ పీఎస్ పరిధిలోని ధర్మారం క్యాంప్ పై దాడి చేసిన ఘటనలో పాల్గొన్నాడు. ఈ ఘటన లో మావోయిస్టు పార్టీ బెటాలియన్ కి చెందిన కట్టమ్ దేవా, ముచ్చకి వీక్రమ్, మడకం దేవా అనే ముగ్గురు మావోయిస్టులు చనిపోయినారు.

చతిస్గడ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లాలోని, తుమ్మిరిగూడ గ్రామానికి చెందిన తాటి జోగా పువ్వార్తి ఎల్ఓసి డిప్యూటీ కమాండర్ మరియు ఎసిఎం హోదాలో పని చేస్తున్నాడు. ఇతను 2016 సంవత్సరంలో పార్టీలో చేరి 2020 సంవత్సరంలో ఏరియా కమిటీ సభ్యుడిగా ప్రమోషన్ పొందినాడు.ఇతను 2017 లో జరిగిన బుర్కపాల్ దాడిలో 25 మంది సిఆర్పిఎఫ్ జవాన్లు మృతి చెందిన సంఘటనలో, అదేవిదంగా 2020 లో జరిగిన మిన్‌పా దాడిలో 17 మంది పోలీస్ సిబ్బంది మృతి చెందిన సంఘటనలో, 2021 టేకులగూడెం దాడి 22 మంది పోలీస్ సిబ్బంది మృతి చెందిన సంఘటనలో తొగ్గూడెం దాడి (2022) లో 2 డిఆర్జి జవాన్లు మృతి చెందిన సంఘటనలో,ఇతగూడెం దాడి (2022) లో 1 పోలీస్ సిబ్బంది మృతి చెందిన సంఘటనలో పాల్గొన్నాడు. పూణేం సుక్కు, ఇతను 2010లో మావోయిస్టు పార్టీలో చేరి పార్టీ సభ్యుడిగా పని చేయడం జరిగింది.అదే విదంగా మావోయిస్టు పార్టీ యొక్క కొత్తపల్లి రాంపూర్ సర్కార్ కమిటీ అధ్యక్షుడు అయిన కోరం పాపారావు, మరియు కొత్తపల్లి రాంపూర్ సర్కార్ కమిటీ సభ్యులైన రౌతు హనుమయ్య, హనుమ మడవి,వెట్టి వెంకన్న, మాససోడి, మడకం దేవా,మడవి జోగా,బిరబోయిన నారాయణ, సోడి మాసు,దూడి జయరాం,మజ్జి విజయ్, ఘూరిటీ రవన్న,కొత్తకొండ మజ్జి హైమావతి, కల్లూరి శాంత,కల్లూరి తిరుపతమ్మ,మజ్జి నాగరత్న,మజ్జి తిరుపతమ్మ, మజ్జి సుశీల సభ్యులు లొంగిపోవడం జరుగుతుంది.వీరు మావోయిస్టులకి పోలీసుల యొక్క సమాచారం,బియ్యం,కూరగాయలు మరియు ఇతర వస్తువులు చేరవేయడం జరిగేది.ఈ సందర్భంగా ములుగు ఎస్పీ అజ్ఞాతంలో పనిచేస్తున్నటువంటి సిపిఐ మావోయిస్టు నాయకులు మరియు సభ్యులు స్వచ్ఛందంగా లొంగిపోయి తమ కుటుంబంతో ప్రశాంతంగా జీవించాలని, లొంగిపోయిన మావోయిస్టులకు జీవన ఉపాధి మరియు పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల సదుపాయాలు అందించడానికి ములుగు పోలీస్ ఎల్లప్పుడు కృషి చేస్తుందని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సిఆర్పిఎఫ్ పిఎంజి పంచమీలాల్, ములుగు డిఎస్పి రవీందర్, వెంకటాపురం సిఐ కుమార్, పస్ర సీఐ రవీందర్, వెంకటాపురం ఎస్ఐ తిరుపతి, కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాభవన్‌లో 'ఫూలే'కు చిన్నారెడ్డి, దివ్య నివాళులు



**హైదరాబాద్, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** మహాత్మా జ్యోతిబా ఫూలే జయంతి సందర్భంగా శుక్రవారం ప్రజా భవన్ లో ఫూలే చిత్ర పటానికి పూలమాల వేసి రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, ప్రజావాణి ఇంచార్జి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ ఘనంగా నివాళులు అర్పించారు. ఫూలే చేసిన సేవలను, సమాజానికి అందించిన గొప్ప సందేశాన్ని వారు కొనియా డారు. ప్రజలు, యువకులు, మహిళలు ఫూలే సూచించిన బాటలో నడువాలని వారు పిలుపుని చ్చారు. ఫూలే గొప్ప సామాజికవేత్త అని వారన్నారు.

**ప్రజావాణిలో 294 దరఖాస్తులు**

మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 294 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధి శాఖకు సంబంధించి 50, విద్యుత్ శాఖకు సంబంధించి 31, రెవెన్యూ శాఖకు సంబంధించి 43, హోం శాఖకు 14, ప్రవాసి ప్రజావాణికి 01, ఇందిరమ్మ ఇండ్ల కోసం 91 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 65 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని ఎండార్స్మెంట్స్ చేసి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను వెంటనే పరిష్కరించారు.

# 2వేల కోట్ల ఆస్తిపన్ను వసూళ్లు

- **జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి**



**హైదరాబాద్, ఏప్రిల్11 (జనంసాక్షి) :** గడిచిన ఆర్థిక సంవత్సరంలో జిహెచ్ఎంసిలో 2వేలకోట్లు పన్ను వసూళ్లు జరిగాయని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 3వేల కోట్లు లక్ష్యంగా నిర్దేశిరచుకున్నామని కమిషనర్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రజలు చెల్లించే ఆస్తి పన్నులో ప్రతి రూపాయికి న్యాయం చేస్తామని తెలిపారు. అభివృద్ధి పనుల కోసమే ఆ ఆదాయాన్ని ఖర్చు చేస్తామని చెప్పారు. గడిచిన ఆర్థిక సంవత్సరానికి రికార్డు స్థాయిలో గ్రేటర్‌లో రూ. 2వేల కోట్లకుపైగా ఆస్తి పన్ను వసూలు కావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కమిషనర్.. ఆస్తి పన్ను విభాగంలోని అధికారులు, సిబ్బందిని సత్కరించారు. బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ రెవెన్యూ, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లను అభినందిస్తూ ప్రశంస పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆస్తి పన్ను చెల్లించిన నగర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఆస్తి పన్నుకు సంబంధించిన సమస్యలను ఆరు నెలల్లో ఆన్‌లైన్‌లోనే పరిష్కరించాలని నిర్ణయించాం. నగరంలో చేపట్టిన జీఐఎస్ సర్వే ద్వారా 9 లక్షల ఆస్తుల సర్వే పూర్తయింది. దాని వల్ల ఆస్తి పన్ను వసూళ్లు మరింత పెరగొచ్చన్నారు.

# బిఆర్‌ఎస్ సభకు అనుమతిపై 17లోగా తేల్చండి

- **ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు**




**హైదరాబాద్, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** హనుమకొండలో బీఆర్‌ఎస్ సిల్వర్ జూబ్లీ సభకు అనుమతులపై విచారణను తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది. హనుమకొండలో సభకు పోలీసులు అనుమతి ఇవ్వడం లేదంటూ బీఆర్‌ఎస్ హైకోర్టును ఆశ్రయించగా.. శుక్రవారం విచారణ జరిగింది. ఆ సభకు అనుమతిపై పరిశీలిస్తున్నామని కోర్టుకు జీపీ తెలిపారు. వారం రోజుల్లో వరంగల్ సభ అనుమతిపై నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. సభ కోసం బీఆర్‌ఎస్ పెట్టుకున్న పర్మిషన్‌ను అనుమతించకపోవడం, దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం వల్లే హైకోర్టులో పిటిషన్ వేసినట్లు బీఆర్‌ఎస్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. అయితే 17 లోపు సభ అనుమతిపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 21 కి వాయిదా వేసింది. అలాగే వరంగల్ పోలీసులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కాగా.. ఈనెల 27న హనుమకొండలోని ఎల్కతుర్తిలో బీఆర్‌ఎస్ సిల్వర్ జూబ్లీ సభ నిర్వహించాలని నిర్ణయించారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి పది వరకు సభ నిర్వహిస్తామని గులాబీ పార్టీ పేర్కొంది. అయితే అందుకు పోలీసుల అనుమతి నిరాకరించడంతో బీఆర్‌ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై ఈరోజు విచారణ జరుగగా.. 17లోపు సభ అనుమతిపై నిర్ణయం తీసుకోవాలంటూ విచారణను వాయిదా వేసింది.

# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

- **జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం నుండి ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, ఉపాధిహామీ పథకం పనులకు లేబర్ మొబలైజేషన్, అమ్మ ఆదర్శ పాఠశాలల బిల్లులు చెల్లింపు, వృద్ధాప్య పింఛన్లు, రాజీవ్ యువ వికాసం తదితర అంశాలపై గృహనిర్మాణ శాఖ, డీఆర్డీఓ, డీఈఓ, మున్సిపల్ కమిషనర్ ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంపిడిఓలను ఆదేశించారు. కాటారం డివిజన్ లో లబ్ధిదారుల విచారణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఎంపికైన లబ్ధిదారులకు అవగాహన కల్పించి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధిహామీ పథకం పనులకు పెద్దఎత్తున లేబర్ ను మొబలైజ్ చేయాలని తెలిపారు. మన జిల్లాలో ఉపాధిహామీ పథకం పనుల్లో ఆశించిన ప్రగతి రావడం లేదని అన్నారు. మన జిల్లాలో కూలిరేటు సరాసరి 211 రూపాయలు ఉన్నట్లు తెలిపారు. ప్రతి వారం ప్రగతి రావాలని సూచించారు. ఉపాధిహామీ పథకం పనులు వినియోగానికి ఈ రెండు నెలలు చాలా కీలకమని తెలిపారు. ఎక్కువ మందికి పనులు కల్పించడం ద్వారా నిధులు మంజూరుకు అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. రాజీవ్ యువ వికాసం గురించి మాట్లాడుతూ దరఖాస్తు చేయడానికి రెండు రోజులు సమయం మాత్రమే ఉన్నందున పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని తగు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఆఫ్ లైన్ లో వచ్చిన దరఖాస్తులు ఎప్పటికపుడు ఆయా కులాల వారిగా రిజిస్టర్ లో నమోదులు చేయడంతో పాటు ఆన్లైన్ చేయాలని, రశీదు ఇవ్వాలని ఆదేశించారు. మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయాల్లో దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులకు నిధులు చెల్లింపు చేసేందుకు సోమవారం వరకు బిల్లులు అందజేయాలని పీఆర్, గిరిజన, టీడబ్ల్యూ ఐడిసి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పేమెంట్ చేయడంలో జాప్యం జరుగుతోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో డిఆర్డీఓ నరేష్, డిపిఓ నారాయణ రావు, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, డీఈఓ రాజేందర్, బిసి, ఎస్సి సంక్షేమ అధికారులు శైలజ, సునీత, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## గంధమల్ల రిజర్వాయర్ సామర్థ్యం తగ్గింపు

**హైదరాబాద్, ఏప్రిల్11 (జనంసాక్షి) :** గంధమల్ల రిజర్వాయర్ సామర్థం తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటి వరకు 4.28 టీ-ఎంసీల సామర్థం ఉన్న గంధమల్ల రిజర్వాయర్ నీటి సామర్థ్యాన్ని 1.41 టీ-ఎంసీలకు తగ్గిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లాకు నీరు అందించే లక్షంతో గంధమల్ల రిజర్వాయర్ ను గత ప్రభుత్వం ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం గంధమల్ల రిజర్వాయర్ సామర్థం 1.41 టీ-ఎంసీలుగా నిర్ధారిస్తూ దాని నిర్మాణ పనులకు రూ. 575.55 కోట్ల అనుమతులను ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే భూసేకరణ విషయంలో రైతుల నుంచి వ్యతిరేకత రావడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## లైంగికదాడి కేసులో నిందితుడికి 25 ఏళ్ల జైలు

- **నాంపల్లి ఫోక్సో కోర్టు సంచలన తీర్పు**

**హైదరాబాద్, ఏప్రిల్11 (జనంసాక్షి) :** నాంపల్లి లోని పోక్సో కోర్టు శుక్రవారం సంచలన తీర్పుని వెలువరించింది. 2023లో రాజ్‌భవన్ మక్త ప్రాంతంలో మైనర్ బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన నిందితుడు శ్రీనివాస్‌కు కోర్టు 25 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. ఈ కేసు తీర్పు ప్రకటనతో బాధిత కుటుంబానికి న్యాయం లభించిందన్న భావన నెలకొంది. 2023లో శ్రీనివాస్ అనే వ్యక్తి మైనర్ బాలికను సెల్‌ఫోన్ ఇస్తానని మాయ మాటలతో మభ్యపెట్టి తన ఇంటికి తీసుకెళ్లాడు. అనంతరం బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. బాలిక ప్రాణాలతో బయటపడిన తర్వాత, తల్లిదండ్రులు వెంటనే నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు. కేసు విచారణ సమయంలో కోర్టుకు అందిన ఆధారాలు, బాలిక ధైర్యంగా ఇచ్చిన వాంగ్మూలం, వైద్య నివేదికలు అన్ని నిందితుడిపై అభియోగాలను నిరూపించాయి. పోక్సో చట్టం కింద ఈ కేసును విచారించిన నాంపల్లి ప్రత్యేక కోర్టు, నేరం నిరూపితమైందని తేల్చి, శ్రీనివాస్‌కు 25 ఏళ్ల జైలు శిక్ష విధించింది. అంతేకాకుండా, నిందితుడిపై జరిమానా కూడా విధించింది. ఈ తీర్పుతో మైనర్ బాలికలపై హింసను తట్టు-కోలేని స్థితిలో ఉన్న కుటుంబాలకు ఒక ధైర్యం లభించినట్లయిందని అనేకమంది న్యాయవాదులు అభిప్రాయపడ్డారు.

## జాతీయ పోలీస్ క్రీడల్లో వరంగల్ కమిషనరేట్ పోలీసులు

**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 11(జనంసాక్షి):** కేరళ రాష్ట్రం కొచ్చిలో ప్రారంభమైన ఆల్ ఇండియా పోలీస్ బ్యాట్మెంటన్,టెన్నిస్ పోటీల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ చెందిన ఏసీపీలు జితేందర్ రెడ్డి, మధుసూదన్, ఎస్. ఐ సురేష్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ గీత తో పాటు కానిస్టేబుల్ వేణు, తులసి తెలంగాణ పోలీస్ జట్టు తరుపున బ్యాడ్మింటన్ క్రీడలో పోటీ పడనున్నారు.




Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370